తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

RNI NO.APTEL / 2013 /50370

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 13.01.2024 | సంపుటి : 10 సంచిక : 184 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్









# బీఆర్ఎస్‌కు గ్రౌండ్ రియాలిటీ తెలియదు

## అసెంబ్లీ ఎన్నికల్లో గుడ్డిగా బరిలోకి దిగారు..!

## పార్టీని తప్పుదోవ పట్టించిన పలు సర్వే సంస్థలు

క్షేత్రస్థాయిలో ప్రజాభీష్టాన్ని ఒడిసి పట్టడంలో బీఆర్ఎస్ విఫలమైందనే చెప్పాలి. అతి విశ్వాసం, అన్ని అంశాల్లోనూ సర్వేలపైనే ఆధారపడటం ఆ పార్టీ కొంపముంచింది. ఎమ్మెల్యేల పనితీరు మొదలు టికెట్ కేటాయింపు, నియోజకవర్గాల్లో గెలుపోటముల వరకు సర్వేలపైనే పార్టీ ఫోకస్ పెట్టడం చివరకు తీవ్ర నష్టం చేకూర్చుంది. సెగ్మెంట్లవారీగా భౌతిక స్థితిగతులు తెలుసుకోలేక పోవడం బీఆర్ఎస్ ఓటమికి ఓ కారణంగా అర్థమవుతోంది. ముఖ్యంగా పలు సర్వే సంస్థలు అశాస్త్రీయంగా చేపట్టిన 'ప్రజాభిప్రాయాలు' క్యాడర్‌ను తప్పుదోవ పట్టించాయి. కేసీఆర్‌ను కామారెడ్డిలో పోటీలోకి దింపాలనే నిర్ణయమూ దెబ్బతీసిందని స్పష్టమైంది.

### కండ్లకు గంతలు కట్టి కామారెడ్డిలో పోటీకి దింపారు


### సర్వేలపైనే అతిగా ఆధారపడటంతో ఎన్నికల్లో తీవ్ర నష్టం

హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి) గడిచిన క్రికెట్ వరల్డ్ కప్‌లో అప్రతిహత విజయాలతో ఫైనల్‌కు దూసుకొచ్చిన టీమిండియా తుది పోరాటంలో బొక్కాబోర్లా పడ్డట్టుగానే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ భంగపడటాన్ని అధిష్టానం, పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. నెల రోజులు గడిచిపోతున్నా ఇప్పటికీ ఓటమి ప్రభావం వారిని వెంటాడుతున్నట్టు ఆ పార్టీ సమావేశాల్లో తాజాగా జరుగుతున్న పరిణామాలు వెల్లడిస్తున్నాయి. కిమ్మనని నేతలు కూడా స్వరం పెంచి మాట్లాడుతున్నారు. పేరు మార్పు, పక్క రాష్ట్రాలకు సమయం కేటాయించడం పార్టీని గెలుపును దూరం చేయడం ఒక అంశమైతే.. క్షేత్రస్థాయిలో ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకోలేకపోవడం బీఆర్ఎస్‌కు మైనస్‌గా మారింది.


**సర్వేలతో పక్కదారి పట్టిన పార్టీ..!**

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ అధినేత, ఆ పార్టీ ఎక్కువగా సర్వేలపైనే ఆధారపడినట్టు తెలిసింది. ఎమ్మెల్యేల పనితీరు నుంచి అభ్యర్థుల ఎంపిక, టికెట్ కేటాయింపుల వంటి అంశాల్లో సర్వేల ప్రాతిపదికన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో రెండు మూడు నెలల ముందునుంచే వెలువడిన పలు ప్రీ పోల్ సర్వేలు బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టబోతున్నట్టు ప్రకటించాయి. కొన్ని సంస్థలు 60కిపైగా, ఇంకొన్ని సంస్థలు 70కి అటుఇటుగా, మరికొన్ని సంస్థలు 80కిపైగా అసెంబ్లీ

మిగతా 2లో..


జనంసాక్షిగా సర్వేలు
జాతీయ సంస్థలదీ అదేబాట
తాజాగా ఇండియా టుడే పోల్ ఫలితాల్లోనూ సుస్పష్టం
• కాంగ్రెస్‌కు 42శాతం, బీఆర్ఎస్‌కు 36శాతం ఓటింగ్
• ప్రధాన సర్వేలన్నీ కాంగ్రెస్‌దే అధికారమని వెల్లడి
• తెలంగాణలో పోలింగ్‌కు ముందే తేల్చేసిన 'జనంసాక్షి'


ఫలితాలకు ముందు ప్రచురించిన 'జనంసాక్షి' సర్వే వివరాలు




ఇతర సంస్థల సర్వే వివరాలు

### సర్వేల్లో 'జనంసాక్షి' శాస్త్రీయత

బీఆర్ఎస్ సర్కారుకు వీస్తున్న ఎదురుగాలిని ఎప్పటికప్పుడు గమనించిన 'జనంసాక్షి' వాస్తవాలను తెలుసుకునేందుకు శాస్త్రీయ కోణంలో సర్వేలోకి దిగింది. నోటిఫికేషన్ కంటే కొన్ని నెలల ముందే రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో ప్రజాభిప్రాయాన్ని సేకరించింది. ఇతర సంస్థలకు సాధ్యంకాని రీతిలో లక్షలాది మంది వద్దకు లెగ్‌వర్క్ చేసింది. తెలంగాణవ్యాప్తంగా ముమ్మరంగా సర్వే చేపట్టి బీఆర్ఎస్‌కు ఎన్ని సీట్లు రాబోతున్నాయో ముందే విశ్లేషించింది. ఓటమి ఖాయమని స్పష్టం చేసింది.

# ఢిల్లీ నుంచి దావోస్‌కు సీఎం రేవంత్

## పదిరోజుల పాటు ముఖ్యమంత్రి టూర్

ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలో భేటి, ఆ తరువాత రాహుల్ యాత్ర ప్రారంభోత్సవానికి హాజరు.. అనంతరం స్విట్జర్లాండ్‌కు పయనం



హైదరాబాద్(జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదిరోజుల పాటు తెలంగాణ బయట ఉండనున్నారు. ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తదితరులతో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. ఆ తర్వాత ఆదివారం ఉదయం మణిపూర్ వెళ్ళి రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన ఢిల్లీకి చేరుకుని అక్కడి నుంచే నేరుగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమ్మిట్‌కు హాజరవుతారు. నాలుగైదు రోజుల పాటు అక్కడే ఉండి మరో మూడు రోజులు లండన్‌లో పర్యటిస్తారు. స్విటర్లాండ్‌లోని దావోస్‌లో ప్రతి సంవత్సరం ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుంది. వివిధ దేశాల నుంచి

మిగతా 2లో..

# టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల నియామకానికి నోటిఫికేషన్

**దరఖాస్తులకు 18 వరకు గడువు**

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఛైర్మన్, సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ బి.జనార్ధన్‌రెడ్డి, సభ్యులు ఆర్.సత్యనారాయణ, కారం రవీందర్‌రెడ్డి, బండి లింగారెడ్డిల రాజీనామాలను గవర్నర్ తమిళిసై ఆమోదించిన విషయం తెలిసిందే. వారి రాజీనామాలు ఆమోదం పొందిన నేపథ్యంలో




మిగతా 2లో..

# సైనిక వాహనాలపై మిలిటెంట్ల కాల్పులు

**తిప్పి కొట్టిన జవాన్లు**

**జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో ఘటన**

పూంఛ్(జనంసాక్షి): జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో మిలిటెంట్లు మరోసారి రెచ్చిపోయారు. ఖనేటర్ ప్రాంతంలో సైనికులు ప్రయాణిస్తున్న వాహనాలే లక్ష్యంగా శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో అప్రమత్తమైన జవాన్లు వారి దాడుల్ని తిప్పికొట్టారు. ఇరువర్గాల మధ్య జరిగిన పరస్పర కాల్పుల్లో ఎంతమందికి గాయాలయ్యాయనే విషయం మాత్రం ఇంకా తెలియలేదు. ప్రస్తుతం ఇరు వర్గాల మధ్య కాల్పులు కొనసాగుతున్నట్లు సమాచారం. ఇటీవల పూంఛ్ జిల్లాలో సైనిక వాహనాలపై ఉగ్రవాదులు జరిపిన

మిగతా 2లో..





# దేశంలో అత్యంత పొడవైన సముద్ర సేతు

## ముంబైలో అటల్ బ్రిడ్జిని ప్రారంభించిన ప్రధాని మోడీ

ముంబై,జనవరి12(జనంసాక్షి): దేశంలోనే అత్యంత పొడవైన సముద్రపు వంతెన అటల్ సేతుని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్‌గఢ్ జిల్లాలోని నవా శేవాను కలుపుతూ ఈ బ్రిడ్జిని నిర్మించారు. సాధారణంగా ముంబయి నుంచి నవీ ముంబయికి చేరుకోవాలంటే గంటన్నర ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఈ వంతెన అందుబాటులోకి రావడం వల్ల 20 నిముషాల్లోనే చేరుకోవచ్చు. మొత్తం 21.8 కిలోమీటర్ల పొడవున్న ఈ వంతెనలో దాదాపు 16 కిలోమీటర్ల మేర నిర్మాణం అరేబియా సముద్రంపైనే ఉంటుంది. భూకంపాలు వచ్చినా చెక్కు చెదరకుండా ఉండేలా పటిష్టంగా ఈ వంతెనను నిర్మించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.17,840 కోట్లు ఖర్చు చేసింది. ఆరు లేన్స్ ఉంటాయి. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు వాణిజ్య పరంగానూ ఇది ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు వెల్లడించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జ్ఞాపకార్థం ప్రభుత్వం ఈ వంతెనకు అటల్ బ్రిడ్జి అని పేరు పెట్టింది. ప్రత్యేకత ఏంటంటే...ఈ

మిగతా 2లో..

## ప్రొఫెసర్ కోదండరాంకు పదవి..

# తెలంగాణకు గౌరవం



### కాంగ్రెస్ సర్కారు కీలక నిర్ణయం..!

### హర్షిస్తున్న విద్యావంతులు, మేధావులు

హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి) : తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోయడంలో ప్రధాన భూమిక పోషించిన ప్రొఫెసర్ కోదండరాం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసేందుకు కసరత్తు చేస్తోంది. నిరుద్యోగులను, యువతను చైతన్యం చేయడంలో ఆయన పాత్రను గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం.. అత్యున్నత పదవి ఇచ్చేందుకు యోచిస్తోంది. త్వరలోనే ఆ నిర్ణయం వెలువడబోతుందనే సూచనలు కనిపిస్తుండగా విద్యావంతులు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేయడంలో విజయవంతమైన ఆయనకు ఏ పదవి ఇచ్చినా తెలంగాణకు గౌరవమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకదానిని నామినేట్ చేయాలని

మిగతా 2లో..

### నెలరోజుల పాలన బాగుంది

- స్వేచ్ఛావాయువులు పీల్చిన తెలంగాణ రాష్ట్రం
- నిరంకుశం నుంచి బటపడ్డ తెలంగాణ
- సీఎం రేవంత్ పనితీరు,పద్దతి బాగుంది
- ప్రభుత్వ పనితీరుపై కోదండరామ్ వ్యాఖ్య

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో ఆంక్షలు బద్దలయ్యాయని.. ప్రాణం పోతున్న సందర్భంలో ఊపిరి పీల్చుకున్నట్టు అనిపిస్తోందని నెల రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రొఫెసర్ కోదండరాం కామెంట్స్ చేశారు. ప్రజలు స్వేచ్ఛగా బతికే రోజులు వచ్చాయని అన్నారు. గత పదేళ్ల పాలన అంతా నిరంకుశంగా, నిర్బంధాలతో సాగిందని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరకుశం రాజ్యామేలిందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నెల రోజుల కాంగ్రెస్ పాలన బాగుందని కొనియాడారు. వాట్సాప్

మిగతా 2లో..

# కారు షెడ్డుకు పోలేదు సర్వీసింగ్‌లో ఉంది: కేటీఆర్

**ప్రజా వ్యతిరేకతను అంచనా వేయలేకపోయాం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్**



హైదరాబాద్(జనంసాక్షి): పాలన మీద దృష్టి పెట్టి పార్టీని పట్టించుకోలేదని.. అందుకు తనదే బాధ్యత అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కేంద్రంగా పార్టీని నడపడం సరికాదన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో పార్టీ నేతలు, శ్రేణులకు దిశానిర్దేశం చేశారు."ఎన్నికల్లో ప్రజలు తప్పుచేశారని అనడం సరైంది కాదు. భారాస నేతలు ఇకపై అలా మాట్లాడొద్దు. రెండు సార్లు మనల్ని గెలిపించింది కూడా ఈ ప్రజలేనని గుర్తు పెట్టుకోవాలి. పార్టీని పూర్తిగా తిరస్కరించలేదు. 14 చోట్ల అతి తక్కువ తేడాలో మన అభ్యర్థులు ఓడపోయారు. పదేళ్లలో పార్టీ కార్యకర్తల ఆర్థిక పరిస్థితిని పట్టించుకోలేదు. దళితబంధు కొందరికే రావడంతో మిగతావారు వ్యతిరేకమయ్యారు. ఈ పథకంపై ఇతర కులాల్లోనూ వ్యతిరేకత కనిపించింది. భూస్వాములకు రైతుబంధు ఇవ్వడాన్ని చిన్న రైతులు వ్యతిరేకించారు. ప్రజా వ్యతిరేకతను సరిగ్గా అంచనా వేయలేకపో యాం. రాష్ట్రంలో కాంగ్రెసకు ప్రత్యామ్నాయం భారాస మాత్రమే" అని కేటీఆర్ అన్నారు.

### ముంబయి ఉగ్రదాడి సూత్రధారి మృతి

హాఫీజ్ అబ్దుల్ సలాం భుట్టవి మరణించినట్లు ధ్రువీకరించిన యూఎన్ 2లో

### 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ప్రారంభ వేదిక మార్పు

ఇంఫాల్(జనంసాక్షి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జనవరి 14 నుంచి చేపట్టనున్న 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ప్రారంభ వేదికను మారుస్తున్నట్లు ఆ పార్టీ శుక్రవారం తెలిపింది. ముందుగా నిర్ణయించినట్లు మణిపుర్ రాజధాని ఇంఫాల్ నుంచి కాకుండా.. తౌబాల్ జిల్లాలోని ఓ

మిగతా 10లో..

# వృద్ధులు, జర్నలిస్టుల రాయితీపై రైల్వేమంత్రి ఆసక్తికరవ్యాఖ్యలు

**ప్రతీ ప్రయాణికుడిపై రూ.55శాతం రాయితీ : రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్**

అహ్మదాబాద్(జనంసాక్షి): ప్రతి ప్రయాణికుడికీ 55 శాతం రాయితీని రైల్వే శాఖ అందిస్తోందని ఆ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. వృద్ధులకు, జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన రాయితీ పునరుద్ధరణ గురించి మీడియా ప్రతినిధులు అడిగినప్పుడు ఆయన పైవిధంగా స్పందించారు. ప్రతి ప్రయాణికుడూ ఇది వరకే రాయితీని అనుభవిస్తుండగా.. ప్రత్యేకంగా రాయితీ అవసరం లేదన్నట్లు పరోక్షంగా ఆయన బదులిచ్చారు. బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ సహా వివిధ అంశాలపై అహ్మదాబాద్‌లో అశ్వినీ వైష్ణవ్ సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో



మిగతా 2లో..

# ఆకాశ్ ఎన్‌జీ పరీక్ష విజయవంతం



న్యూఢిల్లీ (జనంసాక్షి):భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన క్షిపణి ఆకాశ్-ఎన్‌జీని నేడు విజయవంతంగా పరీక్షించారు. ఒడిశాలోని చాందీపుర్‌లో ఉన్న సమీకృత పరీక్ష వేదిక (ఐటీఆర్) నుంచి దీనిని ప్రయోగించారు. తక్కువ ఎత్తులో అత్యంత వేగంగా ప్రయాణిస్తున్న మానవ

మిగతా 2లో..

**సీఈసీ, ఈసీ నియామకాల చట్టంపై**

# కేంద్రానికి సుప్రీం నోటీసులు

ఢిల్లీ(జనంసాక్షి): ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకం, వారి సర్వీసు నిబంధనలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ చట్టాన్ని కొట్టేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను విచారించేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం అంగీకరించింది.

మిగతా 10లో..



# బీఆర్‌ఎస్‌కు గ్రౌండ్ రియాలిటీ తెలియదు

స్థానాలను బీఆర్‌ఎస్ దక్కించుకోనున్నట్టు వెల్లడించాయి. సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నట్టుగా, కేసీఆర్ నాయకత్వాన్ని సమర్థిస్తున్నట్టుగా పేర్కొన్నాయి. నిర్దిష్టంగా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోకుండా అశాస్త్రీయంగా సర్వేలు ప్రకటించాయి. వీటినే పరిగణలోకి తీసుకున్న బీఆర్‌ఎస్ పెద్దలు.. అతి విశ్వాసానికి పోయి పలు సమావేశాల్లోనూ తమకే అనుకూలంగా ఉన్నట్టు పేర్కొన్నారు. ప్రతిపక్షం బలంగా లేదని, అదే ఊపులో మూడోసారి అధికారంలోకి రాబోతున్నట్టు భావించారు. హామీలు పక్కా నెరవేరుస్తామనే నమ్మకాన్ని కలిగించలేకపోయారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో ప్రజలను ఆకట్టుకుని ఉన్న సమయంలోనే ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లగలిగిందని పరిశీలకులు భావిస్తున్నారు.

## టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల నియామకానికి నోటిఫికేషన్

ఛైర్మన్, సభ్యుల నియామకానికి తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రశ్నపత్రాల లీకేజీ నేపథ్యంలో కమిషన్ తీరుపై అభ్యర్థుల నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. టీఎస్‌పీఎస్సీ కార్యాలయం నుంచే ప్రశ్నపత్రాలను పెన్‌డ్రైవ్ ద్వారా తస్కరించినా గుర్తించడంలో విఫలమైందని, పటిష్ఠమైన కంప్యూటర్ వ్యవస్థ లేదన్న ఆరోపణలు వచ్చాయి. కమిషన్ ఛైర్మన్‌ను తొలగించి, బోర్డును పూర్తిగా ప్రక్షాళన చేయాలని రాజకీయ పార్టీలు, నిరుద్యోగులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత డిసెంబరు 11న సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అనంతరం జనార్దన్‌రెడ్డి రాజీనామా చేశారు. ఆ తర్వాత మరో ముగ్గురు సభ్యులు రాజీనామాలు సమర్పించారు. జనవరి 10న వారి రాజీనామాలను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోదించారు.

## దేశవ్యాప్తంగా వెయ్యి దాటిన కొత్తవేరియంట్ కేసులు..

**దిల్లీ(జనంసాక్షి):**దేశంలో కొవిడ్‌-19 ఉపరకం 'జేఎన్.1' కేసుల వ్యాప్తి క్రమంగా పెరుగుతోంది. ఇప్పటివరకు దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో 1,013 కేసులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. తాజాగా ఉత్తర్‌ప్రదేశ్‌కూ ఈ వేరియంట్ వ్యాప్తి చెందినట్లు 'ఇండియన్ సార్స్‌-కోవ్‌-2 జీనోమిక్స్ కన్సార్టియం (ఎఔ౧ంఅఉ)' వెల్లడించింది. ఆ సంస్థ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఇప్పటివరకు కర్ణాటకలో అత్యధికంగా 214 కేసులు నమోదు కాగా.. మహారాష్ట్ర 70, కేరళ 154, ఆంధ్రప్రదేశ్ 189, గుజరాత్ 76, గోవా 66, తెలంగాణ, రాజస్థాన్ 32 చొప్పున, ఛత్తీస్‌గఢ్ 25, తమిళనాడు 22, దిల్లీ 16, ఉత్తర్‌ప్రదేశ్ 6, హరియాణా 5, ఒడిశా 3, పశ్చిమబంగాల్ 2, ఉత్తరాఖండ్‌లో ఒకటి చొప్పున కేసులు వెలుగు చూశాయి. మరోవైపు, ఇటీవల కాలంలో దేశంలో కొవిడ్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటం, అందులోను జేఎన్.1 ఉప రకాన్ని గుర్తించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ వేరియంట్‌పై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించింది. దీన్ని ఎదుర్కొనేందుకు కార్యాచరణను సమర్థంగా అమలు చేయాలని కోరింది. 'జేఎన్.1' ఉప రకాన్ని ప్రత్యేకమైన 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్‌'గా ప్రపంచ ఆరోగ్య సంస్థ (చిఊూ) ఇదివరకే వర్గీకరించిన విషయం తెలిసిందే. దీని వ్యాప్తి వేగంగా ఉన్నప్పటికీ.. ముప్పు తక్కువేనని స్పష్టం చేసింది. అయితే, దేశంలో ఈ ఉపరకం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య శాఖ పేర్కొంటోంది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాత్రం ప్రజలకు సూచిస్తోంది. మరోవైపు, దేశంలో గురువారం ఒక్క రోజే 609 కొత్త కొవిడ్ కేసులు నమోదు కాగా.. కేరళలో ఇద్దరు, కర్ణాటకలో ఒకరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. దేశంలో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 3,368గా ఉంది.

## ఉత్తర కొరియాపై నిఘా కోసం.. ఉపగ్రహాన్ని ప్రయోగించిన జపాన్



**టోక్యో(జనంసాక్షి):**కొన్ని నెలలుగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న ఉత్తర కొరియాపై నిఘా వేసేందుకు జపాన్ చర్యలు చేపట్టింది. శుక్రవారం దీనిలో భాగంగా ఒక నిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇది ఉత్తర కొరియా దళాల కదలికలను తెలుసుకోనుంది. వాతావరణంలో ముప్పులను ముందస్తుగా గ్రహించి అప్రమత్తం చేస్తుంది. ది హెచ్2ఏ రాకెట్ సాయంతో మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తనేగషిమా స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించింది. ఈ ఉపగ్రహం స్పష్టమైన చిత్రాలను తీయగలదు. 1988లో ఉత్తరకొరియా క్షిపణి జపాన్ గగనతలం పైనుంచి ప్రయాణించింది. నాటి నుంచి సొంతంగా నిఘా ఉపగ్రహ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసుకొంది. 10 ఉపగ్రహాల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకొంది. క్షిపణి ప్రయోగాలను ఈ నెట్‌వర్క్ సాయంతో వేగంగా గుర్తించే అవకాశం జపాన్‌కు లభిస్తుంది. మరోవైపు అంతరిక్ష ప్రయోగాలను మరింత వేగవంతం చేసేందుకు హెచ్3 రాకెట్‌ను కూడా అభివృద్ధి చేస్తోంది. 2022లో జపాన్‌లో ఫుమియో కిషిద ప్రభుత్వం సరికొత్త నేషనల్ సెక్యూరిటీ స్ట్రాటజీని సిద్ధం చేసింది. దీని ప్రకారం అమెరికా నుంచి కొనుగోలు చేసిన టొమహాక్ సహా ఇతర క్రూజ్ క్షిపణలను మోహరించనుంది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత నుంచి అనుసరిస్తున్న ఆత్మరక్షణ విధానంలో మార్పులు తెచ్చింది. చైనా, ఉత్తరకొరియా నుంచి ముప్పు పెరుగుతుండటంతో ఈ నిర్ణయం తీసుకొంది. గత డిసెంబర్‌లో ఓ ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించగా దీని శకలాలు దక్షిణ కొరియా, జపాన్ మధ్యలో పడ్డాయి. దీంతో అప్పట్లో ఇరు దేశాలు ఆందోళన వ్యక్తంచేశాయి.

## కాంగ్రెస్‌పై హిందుత్వ వ్యతిరేక ముద్ర

**బిజెపి తీరుపై మండిపడ్డ మల్లు రవి**

**హైదరాబాద్,జనవరి12(జనంసాక్షి):**కాంగ్రెస్ పార్టీపై హిందుత్వ వ్యతిరేక ముద్రవేయాలని చూస్తున్నారని పీసీసీ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి అన్నారు. అయోధ్య విషయంలో కాంగ్రెస్ నిర్ణయాన్ని ఆయన సమర్థించారు. కాంగ్రెస్ డీఎన్‌ఏ లోనే హిందుత్వం ఉందని పీసీసీ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి అన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీవ్ గాంధీ హయాంలోనే అయోధ్యలో రామాలయానికి ఫౌండేషన్ వేశారని తెలిపారు. కొందరు కోర్టులో కేసు వేయడంతో నిర్మాణం ఆగిందన్నారు. దేశంలో హిందువుల సంఖ్య ఎక్కువగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెబుతున్నారని, అయితే ఆనాడు హిందువుల కోసమే కాంగ్రెస్ నేతలు స్వాతంత్ర పోరాటం చేశారని ఆయన చెప్పారు. మతం పేరుతో కిషన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సెక్యులరిజం అంటే అన్ని మతాలను ప్రేమించాలని, ఒకే మతాన్ని కాదని ఆయన హితవు పలికారు. బీజేపీ వాళ్లే రామలయాన్ని రాసినట్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. తలంబ్రాల పంపిణీ పేరుతో రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ యాత్రపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా మాటలను ఆయన ఖండించారు. రాహుల్ చేపట్టే న్యాయ్ యాత్రపై కామెంట్స్ సహించబోమన్నారు.

# ఢిల్లీ నుంచి దావోస్‌కు సీఎం రేవంత్

పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు, మల్టీ నేషనల్ కంపెనీల కంపెనీల అధినేతలు, పెట్టుబడిదారులు హాజరవుతుంటారు. భారత్ నుంచి ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్ర, కుమారమంగళం బిర్లా, గౌతమ్ అదాని.. వంటి పారిశ్రామికవేత్తలు ఈ సదస్సుకు క్రమం తప్పకుండా హాజరవుతుంటారు. కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సదస్సులో పాల్గొంటుంటారు. తమ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకుని రావడానికి ప్రయత్నాలు సాగిస్తుంటారు. ఈ ఏడాది దావోస్ సదస్సుకు రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు ఆయన దావోస్‌లో పర్యటిస్తారు. తెలంగాణకు విదేశీ పెట్టుబడులను ఆకర్షించే ఉద్దేశంతో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సుతో పాటు లండన్ పర్యనటలో పాల్గొంటున్నారు. సీఎం రేవంత్ వెంట మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎంఓ సెక్రటరీలు, ఓఎస్డీ తతదితరులు దావోస్ వెళుతున్నారు. పది రోజుల తర్వాత తిరిగి ఈ నెల 23న సీఎం రేవంత్ నేతృత్వంలోని టీమ్ హైదరాబాద్‌కు తిరిగి వస్తుంది. ముఖ్యమంత్రిగా పాలన చేపట్టి నెల రోజులు దాటింది. తీరిక లేని షెడ్యూల్ తో బీజీగా ఉన్న రేవంత్ రెడ్డి తెలం గాణకు పెట్టుబడుల సాధన విషయంలో నిర్లక్ష్యం చూపించకూడదని అనుకున్నారు. దావోస్ అం తర్జాతీయ పెట్టుబడుల సదస్సులో ప్రతీ సారి తెలం గాణ ప్రతినిధి బృందం పాల్గొంటూ ఉంటుంది. ఈ సారి మిస్ కాకూడదన్న ఉద్దేశంతో వెళ్లాలనుకుం టు న్నారు. కీలకమైన ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నప్పటికీ.. ఆయన పది రోజుల పాటు విదేశీ పర్యటనకు వెళ్తున్నారు.

# అత్యంత పొడవైన సముద్రసేతు

వంతెనపై ఓపెన్ టోలింగ్ సిస్టమ్ ఉంటుంది. అంటే...వాహనం ఆగకుండానే ఆ టోల్ గేట్‌ని దాటుకుంటూ వెళ్లిపోవచ్చు. ఆటోమెటిక్‌గా టోల్ ఛార్జ్‌లు డెబిట్ అయిపోతాయి. టోల్ ధర రూ.250గా నిర్ణయించారు. 2016లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాజెక్ట్‌కి శంకుస్థాపన చేశారు. దాదాపు ఏడేళ్ల పాటు శ్రమించి దీన్ని పూర్తి చేశారు. ముంబయి ఎయిర్‌పోర్ట్‌కి, జవహర్‌లాల్ ఎయిర్‌పోర్ట్‌ని లింక్ చేయనుంది ఈ వంతెన. అయితే..బైక్‌లు, ఆటోలు, ట్రాక్టర్‌లకు మాత్రం ఈ బ్రిడ్జ్‌పై అనుమతి లేదు. ముంబై: దేశంలోనే అతిపెద్ద సముద్ర వంతెన 'అటల్ బిహారి వాజ్‌పేయి సెవ్రి- న్వశేవ అటల్ సేతు' ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ప్రారంభించారు. పట్టణ రవాణా మౌలిక సదుపాయాలు, అనుసంధానాన్ని పటిష్టం చేసి ప్రజలకు రాకపోకల సౌకర్యాన్ని సులభతరం చేయాలనే ప్రధాని విజన్‌లో భాగంగా ఈ వంతెన నిర్మాణం జరిగింది. 2016 డిసెంబర్‌లో ఈ బ్రిడ్జికి మోదీ శంకుస్థాపన చేశారు. రూ.17,840 కోట్ల వ్యయంతో నిర్మించిన 21.8 కిలోమీటర్ల సిక్స్ లేన్ బ్రిడ్జి ఇది. ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, నవీ ముంబై అంతర్జాతీయ విమానాల మధ్య వేగవంతమైన కనెక్టివిటీ ఉంటుంది. పుణెళి, గోవా, దక్షిమ భారతదేశానికి కూడా తక్కువ సమయంలో ప్రయాణించవచ్చు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింగ్ ద్వారా నాలుగు చక్రాల వాహనాలు గంటకు 100 కిలోమీటర్ల వేగంగా ప్రయాణించే వీలుంది. మోటార్ బైక్‌లు, ఆటో రిక్షాలు, ట్రాక్టర్లు ఈ బ్రిడ్జిపై అనుమతించరు. ప్రాజెక్టు కారణంగా ఆవాసం కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం పరిహారం అందిస్తోంది రాష్ట్రంలో రూ.30,500 కోట్లకు పైగా విలువైన పలు ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ప్రధాని మహారాష్ట్రలో పర్యటిస్తున్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నాసిక్‌లోని తపోవన్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రీయ యువ మహోత్సవ్‌ను ప్రధాని మోదీ ఈ సందర్భంగా ప్రారంభించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈరోజు నుంచి 16వ తేదీ వరకూ ఏటా జాతీయ యువజన ఉత్సవాలను దేశమంతటా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది మహారాష్ట్ర ఈ ఉత్సవాలకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఈరోజు భారతదేశంలోని యువశక్తిని చాటే రోజని, బానిసత్వం రోజుల్లో దేశానికి కొత్త శక్తిని నింపిన స్వామి వివేకానందకు అంకితమని అన్నారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. భారతదేశంలో నారీశక్తిని చాటిన రాజమాత జిజాబాయ్ జయంతి కూడా ఇదేరోజని చెప్పారు. ప్రధాని తన పర్యటనలో భాగంగా నాసిక్‌లో రోడ్‌షో నిర్వహించారు. నగంరోలని శ్రీ కాలారామ్ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ముంబయి ఉగ్రదాడి సూత్రధారి మృతి

**హఫీజ్ అబ్దుల్ సలాం భుట్టవి మరణించినట్లు ధ్రువీకరించిన యూఎన్**

**దిల్లీ(జనంసాక్షి):**ముంబయి ఉగ్రదాడి (26/11) సూత్రధారి, లష్కరే తోయిబా (ఎల్ఈటీ) డిప్యూటీ చీఫ్ హఫీజ్ అబ్దుల్ సలాం భుట్టవి మృతి చెందినట్లు ఐక్యరాజ్య సమితి ధ్రువీకరించింది. పాకిస్థాన్‌లోని మార్కడే జైలులో ప్రభుత్వ కస్టడీలో ఉన్న అతడు.. గతేడాది మే 29న గుండెపోటుతో మరణించినట్లు యూఎన్ భద్రతామండలి అల్‌ఖైదా ఆంక్షల కమిటీ తాజాగా వెల్లడించింది. ఉగ్ర సంస్థలో భుట్టవికి కీలక వ్యక్తిగా పేరుంది. అత్యవసర పరిస్థితుల్లో సొంతగా నిర్ణయాలు తీసుకొని ఉగ్రవాదులకు మార్గనిర్దేశం చేసేవాడు. ఆ సంస్థ చీఫ్ హఫీజ్ సయీద్‌ను (ఊజీటతిళి ాజీవవట) నిర్బంధించిన రెండుమూడు సందర్భాల్లో కార్యకలాపాలను ఇతడే ముందుండి నడిపించాడు. 2008లో ముంబయి దాడుల తర్వాత దాదాపు ఏడాది పాటు సయీద్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఆ సమయంలో లష్కరే తోయిబా చీఫ్‌గా సలాం భుట్టవి వ్యవహరించాడు. ముంబయి దాడికోసం ఉగ్రవాదులను సిద్ధం చేయడంలో భుట్టవి ప్రమేయం ఉందని, రెచ్చగొట్టే ఉపన్యాసాలతో వారిని సామాన్య ప్రజలపైకి ఉసిగొలిపాడంటూ భారత్ పలుమార్లు ఆరోపించింది. ఉగ్ర కార్యకలాపాల నిర్వహణతోపాటు సంస్థలోని మదర్సా నెట్‌వర్క్ బాధ్యతలు స్వయంగా పర్యవేక్షించేవాడు. 2002లో లాహోర్‌లో లష్కరే తోయిబా సంస్థాగత స్థావరాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ ప్రస్తుతం పాకిస్థాన్ ప్రభుత్వ కస్టడీలోనే ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొంది. మొత్తం 7 ఉగ్ర దాడులకు సంబంధించిన కేసుల్లో అతడు 78 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. 2020 ఫిబ్రవరి 12 నుంచి సయీద్ కారాగారంలో ఉన్నట్లు యూఎన్ తెలిపింది. అనేక ఉగ్రవాద కేసుల్లో దర్యాప్తు చేయాల్సి ఉన్నందున సయీద్‌ను అప్పగించాలని భారత ప్రభుత్వం డిసెంబర్‌లో పాకిస్థాన్‌ను కోరిన సంగతి తెలిసిందే.

# ఆకాశ్ ఎన్‌జీ పరీక్ష విజయవంతం

రహిత విమానాన్ని ఇది ధ్వంసం చేసింది. త్వరలోనే మన రక్షణ బలగాలు దీనిని పరీక్షించడానికి (యూజర్ ట్రయల్స్) మార్గం సుగమమైంది. ఆకాశ్ ఎన్‌జీ 80 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు. "నేటి పరీక్షల్లో లక్ష్యాన్ని విజయవంతంగా అడ్డుకొని పేల్చివేసింది. ఆకాశ్ పూర్తి ఆయుధ వ్యవస్థ పనితీరును అంచనా వేశాం. దీనిలో దేశీయంగా అభివృద్ధి చేసిన రేడియో ఫ్రీక్వెన్సీ సీకర్, లాంచర్, మల్టీఫంక్షన్ రాడార్, కమాండ్‌-కంట్రోల్‌-కమ్యూనికేషన్ వ్యవస్థలను అమర్చారు" అని రక్షణ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఈ పరీక్షను పలు రాడార్లు, టెలిమెట్రీ, ఎలక్ట్రో‌-ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్‌లు అత్యంత జాగ్రత్తగా పరిశీలించి డేటాను సేకరించాయి. దీంతోపాటు డీఆర్‌డీవో, వాయుసేన, బీడీఎల్, భారత్ ఎలక్ట్రానిక్స్ సీనియర్ అధికారులు పర్యవేక్షించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీవోతోపాటు ఇతర అధికారులను అభినందించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థ సామర్థ్యాన్ని ఇది పెంచిందన్నారు. గతంలో ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో దీనిని పరీక్షించగా అన్ని వ్యవస్థలూ చక్కగా పనిచేశాయి. దీనిలో డ్యూయల్ పల్స్ సాలిడ్ రాకెట్ మోటార్లను వినియోగించారు. భారత వాయుసేన, ఆర్మీ దీనిని వినియోగించనున్నాయి.

# మేడిగడ్డ అక్రమాలపై ప్రభుత్వం సీరియస్

## తనిఖీల్లో పలు రికార్డులు స్వాధీనం

**హైదరాబాద్(జనంసాక్షి):** మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఈ క్రమంలోనే హైదరాబాద్ జలసౌధ, మేడిగడ్డతో పాటు పలు చోట్ల ఏకకాలంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రైడ్స్ జరిగాయి. భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ నీటిపారుదల శాఖ కార్యాలయంలో నిర్వహించిన తనిఖీల్లో అధికారులు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మేడిగడ్డ బ్యారేజీతోపాటు కన్నెపల్లి పంప్‌హౌస్‌లో రెండు టీఎంసీలు, మూడో టీఎంసీకి చెందిన పనులు, పంప్‌హౌస్‌ల ఫైళ్లు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంప్ హౌస్‌లకు చెందిన ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 7 లింక్‌లలో లింక్1 లోని నాలుగు ప్యాకేజీలుగా చేపట్టిన పనులకు సంబంధించిన కీలక ఫైళ్లపై అధికారులు ఫోకస్ పెట్టారు. ప్రాజెక్టు అంచనా వ్యయాలు, సవరించిన అంచనాలు సహా సంబంధిత ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రాజెక్టు పనులు ప్రారంభమైన 2016 నుంచి పూర్తయ్యే నాటికి గల రికార్డులు, పత్రాలు, ఫైళ్లను, జీవో కాపీలను అధికారులు సీజ్ చేశారు. ఏఈ నుంచి సీఈ, ఈఎన్సీల స్థాయి వరకూ ఎంతమంది అధికారులు పని చేశారు? ఎవరైనా సస్పెన్షన్‌కు గురయ్యారా ఏసీబీకి పట్టుబడ్డారా? వారి ఆర్థిక వ్యవహార శైలికి సంబంధించిన డేటా కూడా సేకరిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ లోపాలపై జ్యుడీషియల్ విచారణ కోసం సిట్టింగ్ జడ్జిని నియమించాలని తెలంగాణ హైకోర్టును రాష్ట్ర ప్రభుత్వం కోరింది. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధేకు లేఖ రాశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

## సైనిక వాహనాలపై మిలిటెంట్ల కాల్పులు..

కాల్పుల్లో నలుగురు జవాన్లు మృతిచెందిన విషాదాన్ని మరిచిపోకముందే మరో ఘాతుకానికి ఒడిగట్టారు. మూడు వారాల వ్యవధిలోనే ఇది రెండో ఘటన కావడం గమనార్హం.

## ప్రొఫెసర్ కోదండరాంకు పదవి.. తెలంగాణకు గౌరవం

సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్టు సమాచారం. బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో గుర్తించకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో కోదండరాంకు సముచిత స్థానాన్ని కట్టబెట్టేందుకు నిర్ణయించడం విశేషం. ఎమ్మెల్సీ తర్వాత ప్రొఫెసర్‌ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకా శాలున్నట్టు తెలిసింది. దీంతో తెలంగాణ ప్రభుత్వానికి సబ్బండ వర్గాల నుంచి మద్దతు లభిస్తుందని పరిశీలకులు చెబుతున్నారు.

## వృద్ధులు, జర్నలిస్టుల రాయితీపై రైల్వేమంత్రి ఆసక్తికవ్యాఖ్యలు

మాట్లాడుతూ.. "ప్రతి ప్రయాణికుడికి రైల్వే శాఖ 55 శాతం రాయితీ అందిస్తోంది. ప్రయాణానికి రూ.100 ఖర్చవుతుంటే రూ.45 మాత్రమే ఛార్జి రూపంలో వసూలు చేస్తోంది. అంటే ప్రతి ప్రయాణికుడికి ఇది వరకే 55 శాతం రాయితీ ఇచ్చినట్లే కదా" అని సమాధానం ఇచ్చారు.

## ఆహ్వానం అందలేదు.. అవమానిస్తున్నారు..!

**అఖిలేశ్ యాదవ్**

**లఖ్‌నవూ(జనంసాక్షి):**అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికిముహూర్తం సమీపిస్తోంది. ఇప్పటికే ఆలయ వర్గాలు ప్రముఖులకు ఆహ్వానపత్రాలు అందజేస్తున్నాయి. ఈ వేడుకకు సంబంధించి ఇంకా తనకు ఆహ్వానం అందలేదని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ శుక్రవారం తెలిపారు. కొరియర్ రూపంలోనూ పత్రిక పంపలేదన్నారు. ఒకవేళ అదే నిజమైతే.. ఆధారాలు చూపెట్టాలని డిమాండ్ చేశారు."సంబంధిత వర్గాలు నన్ను అవమానిస్తున్నాయి. నాకు ఇంతవరకు ఎలాంటి ఆహ్వానం అందలేదు. మనమేదైనా కార్యక్రమం నిర్వహించినప్పుడు తెలిసిన వారిని మాత్రమే పిలుస్తాం. అపరిచితులను ఆహ్వానించం" అని పార్టీ కార్యాలయంలో అఖిలేశ్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. కొరియర్ ద్వారా ఆహ్వాన పత్రాన్ని పంపినట్లు తెలిసిందని ఓ విలేకరి పేర్కొనగా.. సరైన చిరునామాకు పంపారో? లేదో? తెలుసుకునేందుకు రశీదును తనకు చూపించాలన్నారు. ఈ వ్యవహారంపై విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సల్ స్పందించారు. "అఖిలేశ్ యాదవ్‌కు ఆహ్వానం అందిందో.. లేదో.. ధ్రువీకరించలేను. కానీ, ఆహ్వానితుల జాబితాలో ఆయన పేరూ ఉంది" అని తెలిపారు. అయోధ్యలో ఈనెల 22న జరిగే శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ వేడుకకు దూరంగా ఉండాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నేత అధీర్‌రంజన్ చౌధరిలు నిర్ణయించిన విషయం తెలిసిందే.

# నెలరోజుల పాలన బాగుంది

కాల్స్ ఆపేసి నార్మల్ కాల్స్ మాట్లాడుకునే స్థితి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్ధతి,పాలనీతీరు బాగుందని.. జీతాలు సమయానికి రావడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని, అన్ని అంశాలపై సమీక్షలు చేస్తూ మార్పు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఉద్యమ సమయంలో పెట్టిన కేసులు ప్రభుత్వం ఎత్తేస్తుందని, ఉద్యమ కేసులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం సేకరిస్తోందని ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలన్న తపతనో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, పాపప్రక్షాళనకు కూడా పూనుకోవడం ఆహ్వానించదగ్గ అంశమని అన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసేందుకు ఏ బాధ్యత ఇచ్చినా స్వీకరించనున్నట్లు స్పష్టం చేశారు. పదవులు బాధ్యత తప్ప తమకు అవేమి అధికారాన్ని అనుభవించే అవకాశం కాదని చెప్పారు. తమ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయబోమని ఆనాడే చెప్పామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదని తమ మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోదండరాం పార్టీ తెలంగాణ జన సమితి పోటీ చేయకుండా పూర్తిగా



కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించింది. ఈ క్రమంలో ఆయన ఆలోచనల్ని.. సేవల్ని తెలంగాణ అభ్యున్నతి కోసం వినియోగించుకోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో ముందు నుంచీ ఆయనకు సన్ని హిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంమలో ఆయ నకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు మంత్రిని చేయా లని అనుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఈ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది. ఆ రెండు కాంగ్రెస్ ఖాతాలో పడే అవకాశాలు ఉన్నాయి. ఈ రెండింటిలో ఒకటి కోదండరాంకు ఇచ్చేలా హైక మాండ్ కు రేవంత్ సిఫారసు చేశారని చెబుతున్నారు. వారి నుంచి అనుమతి రాగానే తన తదుపరి చర్యలు తీసుకుంటారు. రాజ్యసభ ఇస్తారని గతంలో ప్రచారం జరిగినా ఆయనను మంత్రిని చేయాలని కోదండరాం అనుకుంటున్నారని చెబుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కోదండరాం పాత్ర కీలకం. పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు. కానీ జరిగిన పోరాటాన్ని బీఆర్‌ఎస్ మాత్రమే క్యాష్ చేసుకుంది. తర్వాత కోదండారంను మొత్తంగానే దూరం పెట్టింది. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించారు. పదవుల కోసం అయితే కేసీఆర్ వెంటే ఉండేవారని.. ఆయన తెలంగాణ బాగు కోసమే పని చేస్తారన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. తెలంగాణ ప్రభుత్వ ఇమేజ్ పెంచుకోవడానికి ఆయన సేవలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. కోదండరాంను మంత్రిని చేస్తే.. బీఆర్‌ఎస్ పై నైతికంగా పైచేయి సాధించినట్లవుతుంది. కోదండరాం కూడా తెలంగాణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో భాగంగా పని చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

# నేడు 'ఇండియా' సమావేశం

**- నితీశ్‌ను కన్వీనర్‌గా నియమించే అవకాశం**

**న్యూఢిల్లీ,జనవరి12(జనంసాక్షి):** లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా, బీజేపీకి వ్యతిరేకంగా ఏకమైన విపక్ష కూటమి భారతదేశం శనివారం జనవరి 13న ఉదయం 11:30 గంటలకు సమావేశం కానుంది. భారత కూటమి అగ్రనేతల ఈ ఆన్‌లైన్ సమావేశానికి బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధ్యక్షుడు నితీష్ కుమార్‌ను కన్వీనర్‌గా నియమించవచ్చని పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేను భారత కూటమి అధ్యక్షుడిగా చేయవచ్చని తెలుస్తోంది. నితీష్ కుమార్‌ను కన్వీనర్‌గా చేసేందుకు విపక్ష కూటమిలో ఉన్న చాలా పార్టీలు అంగీకరించాయని, అయితే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ దాని గురించి ఏమీ చెప్పలేదని పార్టీ వర్గాలు తెలిపాయి. శనివారం జరగనున్న విపక్ష కూటమి భారత్ సమావేశం అత్యంత కీలకంగా మారింది. కూటమి సీట్ల పంపకం ఖరారు కావడమే ఇందుకు కారణం. కాంగ్రెస్ జాతీయ కూటమి కమిటీ ప్రతిరోజూ రాష్ట్రాల వారీగా సీట్ల పంపకంపై చర్చిస్తోంది. మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే శివసేన, శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ), ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ, ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీలతో సీట్ల పంపకానికి సంబంధించి కూటమి కమిటీ ఇప్పటి వరకు సమావేశాలు నిర్వహించింది. అయితే టీఎంసీతో ఇంకా ఎలాంటి చర్చలు జరగలేదు. 42 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్‌కు 2 సీట్లను టీఎంసీ ఆఫర్ చేసిందని పార్టీ వర్గాలు తెలిపాయి. టీఎంసీ ఆఫర్‌ను తిరస్కరించిన కాంగ్రెస్.. చాలా తక్కువ సీట్లు కాబట్టి అందుకు సిద్ధంగా లేమని తెలిపింది. అయితే బెంగాల్‌లో కాంగ్రెస్‌కు 3 సీట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అయితే ఇందుకోసం అస్సాంలో రెండు సీట్లు, మేఘాలయలో ఒక సీటు ఇవ్వాల్సి ఉంటుందని టీఎంసీకి సంబంధించిన వర్గాలు శుక్రవారం తెలిపాయి. ప్రతిపక్ష కూటమి భారతదేశం నాలుగు సమావేశాలు ఇప్పటివరకు జరిగాయి. ఇందులో మొదటి సమావేశం జూన్ 23న బీహార్‌లోని పాట్నాలో జరిగింది. రెండో సమావేశం జూలై 17, 18 తేదీల్లో బెంగళూరులో జరిగింది. మూడో సమావేశం ముంబైలో 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరిగింది. ఇది కాకుండా నాలుగో సమావేశం డిసెంబర్‌లో ఢిల్లీలో జరిగింది. విపక్ష కూటమి నాలుగోవ సమావేశంలో, ప్రధాని అభ్యర్థి, సీట్ల భాగస్వామ్యం, ఉమ్మడి ర్యాలీతో సహా అనేక అంశాలు చర్చించారు. కాంగ్రెస్, టీఎంసి, జెడియు, శరద్ పవార్ ఎన్‌సిపి, వామపక్షాలతో సహా అనేక పార్టీలు కూటమిలో భాగంగా ఉన్న సంగతి తెలిసిందే.

## మా రాష్ట్రం పేరు 'బంగ్లా'గా మార్చండి

**- మమతా బెనర్జీ డిమాండ్**

**కోల్‌కతా(జనంసాక్షి):**తమ రాష్ట్రం పేరును బంగ్లాగా మార్చాలని పశ్చిమ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ డిమాండ్ చేశారు. ఇంగ్లిష్ అక్షరమాల ప్రకారం జాబితాలో తమ రాష్ట్రం పేరు చివరగా ఉంటుందని, దాంతో సమావేశాలకు హాజరైన తమ ప్రతినిధులు ఆఖరివరకు వేచి ఉండాల్సి వస్తుందని అన్నారు.'ఈ పేరు మార్పుపై మా అసెంబ్లీ గతంలోనే బిల్లును ఆమోదించింది. దానికి సంబంధించి మేం అన్ని విషయాల్లో స్పష్టత ఇచ్చాం. కానీ ఇప్పటివరకు మా రాష్ట్రం పేరు 'బంగ్లా'గా మారలేదు. బాంబే పేరును ముంబయిగా మార్చారు. ఒరిస్సా.. ఒడిశా అయింది. మరి మా రాష్ట్రం పేరు ఎందుకు మారడం లేదు..? మా తప్పేముంది..? పేరు మారితే.. పలు పోటీల్లో పాల్గొని, చదువుకోవడానికి వెళ్లే పిల్లలకు ప్రాధాన్యం దక్కుతుంది. లేకపోతే ప్రతీ సమావేశంలో చివరివరకు వేచి ఉండాల్సి వస్తోంది. మా రాష్ట్రం పేరులో 'వెస్ట్' అని జత చేయాల్సిన అవసరం లేదు' అని మీడియా సమావేశంలో మమత అన్నారు. గతంలో తృణమూల్ కాంగ్రెస్ ఈ డిమాండ్ వినిపించింది. 2011లో అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రం పేరును 'పశ్చిమ బంగ'గా మార్చాలని కోరింది. అయితే ఆ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది.

**తెలంగాణ ప్రభుత్వము**
**పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ**

టెండరు ప్రకటన

రాజన్నసిరిసిల్ల జిల్లాలో(07)ఏడు పనులకి గాను (టెండరు నోటీసు నం. డీబీ6/06/2023-24 తేది:05.01.2024) టెండర్లు పిలువబడుచున్నవి. అంచనా విలువ రూ.55.00లక్షలు. తేది: 17.01.2024 మధ్యాహ్నం 5గం॥లకు వరకు దరఖాస్తులు స్వీరించబడును. మరియు తేది: 18.01.2024 రోజు సాయంత్రం 5 గం॥లకు వరకు షెడ్యూల్‌లు జారీ చేయబడును. తేది:19.01.2024 మధ్నాహ్నం 3గం॥ల వరకు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు 4.30 నిమిషాలకు తెరవబడును.(ఇతర సమాచారానికి ఈ కార్యాలయంలో సంప్రదించగలరు)

**సం/- జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీర్, ఐడీఓసీ , రాజన్నసిరిసిల్ల జిల్లా**

DIPR No.2462-DP/CL/ADVT/1/2023-24

## గర్భిణీకి ఆపరేషన్ చేసి
# తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే

- ప్రభుత్వ ఆసుపత్రులో అత్యాధునిక సేవలను అందిస్తాం
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ







**అచ్చంపేట, జనవరి 12 (జనంసాక్షి) :** తన వృత్తి ప్రజా ప్రతినిధి శాసనసభ్యులు అయ్యి వుండి ప్రవృత్తి వైద్యాన్ని మరిచిపోకుండా ప్రాణాలు కాపాడే ప్రాణధాత అనడానికి నిదర్శనం. ఆపరేషన్ చేసి తల్లీబిడ్డల ప్రాణాలను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కాపాడారు. దీంతో నియోజకవర్గ ప్రజల నుండి మన్ననలను అందుకున్నారు. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది.

లింగాల మండలం జీనుగుపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన ప్రసన్న నిండు గర్భిణీ అత్యవసర వైద్య సహాయం కొరకు ఇబ్బంది పడుతుందని విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ స్వయానా తాను వైద్య వృత్తిలో ప్రముఖ సర్జన్ కావడంతో హుటాహుటిన పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని తల్లి బిడ్డలను సురక్షితంగా క్షేమంగా ఆపరేషన్ విజయవంతంగా చేసి పండంటి ఆడబిడ్డను స్వయంగా తన చేతులతో కుటుంబ సభ్యులకు చూయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను 1998 నుండి 98 వైద్యవృత్తిలో కొనసాగుతూ వేల సంఖ్యలో ఆపరేషన్లు చేసి ప్రాణాలు కాపాడానని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ప్రజలకు అత్యవసర వైద్య సహాయం అవసరమైనప్పుడు వైద్యునిగా తన వృత్తి ధర్మం నెరవేరుస్తానని అన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఆసుపత్రిని మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన వెంటిలేటర్, అత్యధిక వైద్య పరికరాలు, వైద్య సేవలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సిబ్బంది తదితరమైనవి అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ వైద్యునిగా తన సేవలను ప్రజలకు వినియోగిస్తానని అన్నారు. ఆపరేషన్ లో తనతోపాటు సహకరించి పాల్గొన్న ఆస్పత్రి సూపర్డెంట్ ప్రభు, వైద్య సిబ్బందిని అభినందించారు.

## 21న ఇండీ పెంపుడు కుక్కల కోసం
# ప్రత్యేక 'డాగ్ షో'

- బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని



**ఖైరతాబాద్, జనవరి 12 (జనం సాక్షి) :** నగరంలోని మొట్టమొదటి, పురాతన జంతు సంక్షేమ సంస్థల్లో ఒక టైన బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ ఇండీ పెంపుడు కుక్కల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'లవ్ మై ఇండీ డాగ్ షో' రెండో ఎడిషన్ ను ఈ నెల 21 న మధ్యాహ్నం 2 గంటలకు దోమలగూడ రామకృష్ణ మిషన్ పక్కన చైతన్య విద్యాలయంలో నిర్వహించ నున్నట్లు బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు, చైర్ పర్సన్ అమల అక్కినేని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్బంగా అమల మాట్లాడుతూ నిబద్ధతకు, దృఢంగా ఉండే తత్వానికి, స్థితిస్థాపక స్వభావానికి పెట్టింది పేరైన ఈ కుక్కలు ఇంతకాలం మనుగడ సాగించ గలిగాయన్నారు. పట్టణ ప్రాంత భారతీయులు ఇటీవలే వాటి విలువను తెలుసుకున్నారని చెప్పారు. పెంపుడు కుక్కల జాతులతో పోలిస్తే, ఈ ఇండీ కుక్కలు(వీధికుక్కలు) చాలా బలమైనవి, ఎలాంటి ఒత్తిడి లేనివి, పెంపకంలో చాలా ఆర్థికపరమైన కుక్కలను పెంచుకునేవారికి అర్థమవుతుందన్నారు. వాటి విశ్వాసం, విధేయత కూడా చెప్పుకోదగినవి కావడంతో అవి మంచి తోడుగా ఉంటున్నాయని తెలిపారు. మార్స్ పెట్ కేర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ మూర్తి మాట్లాడుతూ మార్స్పెట్ కేర్ లో భారతదేశంలో గత రెండు దశాబ్దాలుగా పెంపుడు జంతువుల ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగు పరచడమే తమ నిబద్ధత అన్నారు. సరైన పోషకాహారం గురించి అవగాహన పెంచడం, శ్రేయస్సును నిర్ధారించడం, పెంపుడు జంతువుల ఆరోగ్యకరమైన జీవితాలను పెంపొందించడంపై తాము దృష్టి సారించామన్నారు. పెంపుడు జంతువులకు మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడం తమ ఉద్దేశమన్నారు.

## విమానాశ్రయంలో వజ్రాలు, విదేశీ కరెన్సీ పట్టివేత



**శంషాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** దుబాయ్ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి అక్రమంగా తరలిస్తున్న డైమండ్స్, నగదును డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం దుబాయ్ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంకి ఇద్దరు ప్రయాణికులక పక్క సమాచారం మేరకు డిఆర్ఐ అధికారులు ఎయిర్పోర్టులో అప్రమత్తమయ్యారు. పదో తేదీన బోర్డింగ్ ఏరియా దగ్గర ఇద్దరు ప్రయాణికులను అనుమానంతో ప్రయాణికుల సూట్ కేసులను తనిఖీలు చేశారు. వారి బ్యాగుల్లో చాక్లెట్ ప్యాకెట్లలో సీల్ చేసిన తెల్లటి కాగితాల్లో చుట్టి జిప్ చేసిన ప్లాస్టిక్ పౌచ్‌లలో విలువైన రాళ్లు/ల్యాబ్ గ్రోన్ డైమండ్స్/కెమికల్ వేపర్ డిపోజిషన్ (సీవీడీ) డైమండ్స్/నేచురల్ డైమండ్స్ గుర్తించారు. సుమారు రూ. 6.03 కోట్ల విలువైన 5569.64 సి టి ఎస్ విలువైన రాళ్లు/ల్యాబ్ గ్రోన్ డైమండ్స్/రసాయన ఆవిరి నిక్షేప/ సహజ వజ్రాలు, విదేశీ కరెన్సీ రూ. 9,83,509/- తో పాటు ఒక లక్ష రూపాయలు భారతీయ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ రవాణాకు పాల్పడిన ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు.

## రేగులకుంట చెరువు పరిరక్షణకు కట్టుబడి ఉన్నా

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, జనవరి 12(జనంసాక్షి) :** రేగులకుంట చెరువు పరిరక్షణకు తాను కట్టుబడి ఉన్నానని... ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వెనకడుగు వేయబోనని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు సేల్స్ ఫోర్స్ ఐటీ పరిశ్రమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ నిధుల క్రింద కోటి యాభై లక్షల రూపాయలను వెచ్చించి చేపడుతున్న రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను శుక్రవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేగులకుంట చెరువు సుందరీకరణ పనులు పూర్తయితే చెరువు దశ దిశ మారనుందని, చెరువు భూమి అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించే బాధ్యతను తాను స్వయంగా తీసుకోవడం జరిగిందన్నారు. రేగులకుంట చెరువులోకి పరిసర ప్రాంతాల నుండి మురుగునీరు వచ్చి చేరుతున్నందున నిరంతా కలుషితమైందని... రేగులకుంట చెరువు సుందరీకరణ పనులద్వారా తిరిగి పూర్వవైభవాన్ని సంతరింపజేసుకునేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. సేల్స్ ఫోర్స్ ఐటి పరిశ్రమ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సామాజిక బాధ్యతలో భాగంగా రేగులకుంట చెరువు సుందరీకరణ పనులను నిర్వహించడానికి కోటి యాభై లక్షలు విరాళంగా అందించడం ఆహ్వానించచప్పదగ్గ పరిణామం అని... ఇలాంటి సామాజిక సేవలో మరిన్ని కంపెనీలు ముందుకు వస్తే శేరిలింగంపల్లి ని అద్భుత ప్రగతి పథంవైపు మళ్ళిస్తానని అరికపూడి ధీమాను వ్యక్తం చేశారు. చెరువు సుందరీ కరణ క్రమంలో చెరువు కట్టలు మరింత దృఢంగా నిర్మించడానికి నేటిపారుదల శాఖ అధికారులు పకడ్బందీ వ్యూహంతో వ్యవహరించాలని, రేగులకుంట చెరువులోకి మురుగు నీటిని రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువు చుట్టూ భూగర్భ డ్రైనేజీ మురుగునీటి కాలువను నిర్మించాల్సిన అవసరం ఉందని, చెరువు అలుగు మరమ్మత్తులు, ఇతర పునరుద్ధరణ పనులు, ఉదయం సాయంత్రం ఆదాచారులకు వెసులుబాటుగా ఉండేలా మార్నింగ్ వాక్ ట్రాక్ ను సుందరీకరణ పనులలో భాగంగా నిర్మించనున్నామని ఎమ్మెల్యే వివరించారు. వీలైనంత త్వరలో రేగులకుంటను అభివృద్ధిపరిస్తే ఓవైపు మురుగునీరు, అనారోగ్య సమస్య సమసిపోయి ఆహ్లాదకరమైన చెరువుతోపాటు మార్నింగ్ వాక్ ట్రాక్ ఎమ్మెల్యే భరోసాను వ్యక్తం చేశారు.

## జిల్లా విద్యా వ్యవస్థలు రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలి

- టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ రూరల్ జనవరి 12 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లాను విద్యలో అగ్రగామిగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం సాకేత్ నగర్ లో టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా 2024 క్యాలెండర్ ని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనిజిల్లా విద్యా వ్యవస్థకు కావాల్సిన నిధులు తేవడానికి కృషి చేస్తానని ,జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ,ఏ దేశం అభివృద్ధి చెందిన అది విద్యతోనే సాధ్యమవుతుందని ,గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో పూర్తిగా వెనుకబడిపోయిందని ,కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం ఎన్నికలలో హామీల ప్రకారం బడ్జెట్లో పదిహేను శాతం నిధులు విద్యకు కేటాయించేలా కృషి చేస్తామని, ప్రభుత్వ పాఠశాలల్లో బడుగు, బలహీన వర్గాల పిల్లలు, ఆర్థికంగా కృంగిపోయిన వారి పిల్లలు మాత్రమే చదువుతున్నారని వారి అభివృద్ధికి, ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఆయన కోరారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం, మాట్లాడుతూ పరిరక్షణకు ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ దేయంగా పనిచేస్తుందని, అన్నారు ఈ కార్యక్రమంలో కోశాధికారి మోయి జ్ ఖాన్ జిల్లా శశిధర్ కార్యదర్శులు పవన్ కుమార్ కృష్ణవేణి నీలమ్మ నవపేట్ , దారూర్ కొడంగల్ దౌలతాబాద్ పూడూర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు రవీందర్ అజయ్ కుమార్ ప్రభాకర్ పరమేష్ అనిల్ ఎఫ్ నర్సింలు ప్రభాకర్ పరమేష్ శేఖర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## నిమ్స్‌లో వంద రోబోటిక్ సర్జరీలు విజయవంతం

- వైద్యులను అభినందించిన నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప



**ఖైరతాబాద్, జనవరి 12 (జనం సాక్షి) :** నిమ్స్ ఆస్పత్రిలో 100 రోబోటిక్ సర్జరీలను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ(35), యూరాలజీ(48), సర్జికల్ ఆంకాలజీ(17), విభాగాల వైద్యులు శుక్రవారం నాటికి 100 సర్జరీలను పూర్తి చేసినట్లు ఆస్పత్రి డైరెక్టర్ బీరప్పకు నివేదికను ఇచ్చారు. ఆస్పత్రిలో రోబెటిక్ శస్త్ర చికిత్సలు గతేడాది జూలైలో ప్రారంభం అయ్యాయి. అప్పటి నుంచి మూడు విభాగాల వైద్యులు అత్యంత సంక్లిష్టమైన చికిత్సలను పూర్తి చేశారు. అత్యంత క్లిష్టమైన సర్జరీ అయిన రోబోటిక్ సర్జరీలో కేవలం రంధ్రాలను వెసి చేస్తారు. ఈ ప్రక్రియ మొత్తం పరికరాలతో పాటు, కెమెరా సర్జరీ చేసే వైద్యుడి నియంత్రణలోనే ఉంటుంది. శరీరంలోని ఏ ప్రదేశాన్ని అయినా వైద్యుడు స్పష్టంగా చూసెందుకు వీలుంటుంది. ఈ ఆధునిక యంత్రాలతో అతి తక్కువ సమయంలోనే అద్భుతాలు సృష్టిస్తున్నారు. అతి తక్కువ సమయంలనే శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన యురాలజీ వైద్యులు ప్రొఫెసర్ రాహుల్ దేవ్ రాజ్, ప్రొఫెసర్ రాంరెడ్డి, డా.విద్యాసాగర్, సర్జికల్ ఆంకాలజీ విభాగాధిపతి రాజశేఖర్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు డా.వేణు మాధవ్, డా.వర్మ, అనస్థీషియా ప్రొఫెసర్ నిర్మల, నర్సింగ్ ఇతర సిబ్బంది, ఇతర వైద్యులను డైరెక్టర్ బీరప్ప ఈ సందర్బంగా అభినందించారు.

## దేవాలయాలలో వరుస దొంగతనాలు

- రంగంలోకి దిగిన క్లూస్ టీం
- దొంగలను పట్టుకుంటామని చెప్పిన ఏఎస్ఐ





**చిన్నంబావి జనవరి 12 (జనంసాక్షి) :** చిన్నంబావి మండలం వెంకటం పల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలో హుండీ బద్దలు కొట్టి సుమారు లక్ష యాభై వేల రూపాయలు ను దొంగలించినట్టు గ్రామస్తులు తెలిపారు. చిన్నంబావి మండలంలో గత నెల రోజుల నుండి గ్రామాలలో ఉన్నటువంటి గుడులను టార్గెట్ చేస్తూ వరుస దొంగతనాలు చేస్తున్నారు. గ్రామంలో రామలింగేశ్వర స్వామి గుడి నుండి లక్ష రూపాయలు విలువచేసే వెండి ముఖ కవచాన్ని దొంగిలించడం జరిగింది. అలాగే దగడపల్లి గ్రామంలో రామాలయం గుడి లో మూడు వెండి కిరీటాలు ఒక శతగోపరం పుస్తెలతాడు దొంగతనం చేశారు. అలాగే నిన్నటికి నిన్న గూడెం గ్రామంలో పట్టపగలు రాములవారి గుడిలో తులం బంగారు దొంగిలించారు. ఈరోజు వెంకటం పల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం లో హుండీని బద్దలు కొట్టి రెండు లక్షలు కొల్లగొట్టారు. ఇలా మండలంలో వరుస దొంగతనాలు జరగడం వల్ల గ్రామాలలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కాబట్టి అధికారులు త్వరగా స్పందించి దొంగలను పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఎ ఎస్ఐ జయన్న ను వివరణ కోరగా క్లూస్ టీం ను పిలిపించి విచారణ చేశామని త్వరలోనే దొంగలను గుర్తిస్తామని కేసు నమోదు చేశామని చెప్పారు.

## డ్రగ్స్ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా 2కే రన్

- భారతీయ సాంస్కృతిక రక్షా ఫౌండేషన్



**వనపర్తి బ్యూరో జనవరి12 (జనంసాక్షి) :** వనపర్తి పట్టణం లో స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా భారతీయ సాంస్కృతిక రక్షా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల కు వ్యతిరేకంగా 2 కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో ముఖ్య అతిథులుగా (ఎస్ జి ఎఫ్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ జిల్లెల్ల సురేందర్ రెడ్డి , వనపర్తి టౌన్ ఎస్సై యుగెందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి ఎస్సై మాట్లాడుతూ భారత దేశ ప్రాముఖ్యత పెంచడంలో స్వామి వివేకానంద కీలకపాత్ర పోషించారు అంతే కాకుండ దేశ సంస్కృతిని ధర్మాన్ని రక్షించడంలో యువతకు ఎన్నో రకాలుగా మార్గదర్శకం చేశారు ఈ దేశానికి ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పంతో కూడిన యువత దేశానికి వెన్నెముక అలాంటి దేశంలో కొంత మంది పరాయి దేశస్తులు మన భారత దేశ యువతను, సమాజాన్ని నాశనం చేయడానికి డ్రగ్స్ మరియు గంజాయి వంటి మత్తు పదార్థాలను అలవాటు చేపించి వాటికి బానిసత్వంగా మారే రకంగా తయారు చేయడం జరుగుతుంది ఆ చేయడం వల్ల కుటుంబాలు , సమాజం చెడిపోవడం ఖాయమని,డ్రగ్స్ మత్తు పదార్థాలు వంటివి సేకరించడం వలన అనారోగ్యం పాలై వెలుగునిచ్చే జీవితాలను మనమే తూట్లు పోడుచుకుంటున్నాం. అంతేకాకుండా ఇలాంటి వ్యసనాలకు అలవాటు వంటి వారు అతి భయంకరమైన వ్యాధులకు బాటలు వేసుకుంటున్నారు సంసారంలేమి సమస్యలను కోరుకుంటున్నారు. చివరికి వాళ్ల నమ్ముకున్న కుటుంబాలు రోడ్డున పడి అల్లాడి పోతున్నవి .కావున దేశం లో ఉన్న యువత ప్రతి ఒక్కరూ సమస్యలను ఎదుర్కోవాలంటే స్వామి వివేకానంద ఆశయాలు సాధించి వారి మార్గదర్శకాలను మనం నడవాలని దేశ ప్రాముఖ్యతను పెంచడంలో మనం కూడా మనమందరం కూడా తోడ్పడాలని వనపర్తి జిల్లాను డ్రగ్స్ రహిత ప్రాంతం చేయాలని మనమందరం కోరుకుందాం అని యువతను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ సాంస్కృతిక రక్షా ఫౌండేషన్ వనపర్తి జిల్లా ఇంఛార్జి అభిలాష్ హౌదేకార్ ,హిందూ వాహిని జిల్లా కన్వీనర్ అరుణ్ బి జె వై ఎమ్ పట్టణ అధ్యక్షుడు తిరుమలేశు , జిల్లా ఫుట్బాల్ సెక్రటరీ తిరుపతి,మురళి, క్రీడాకారులు ,హిందూ వాహిని కార్యకర్తలు ఎబివిపి కార్యకర్తలు మరియు యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు.




## రంగారెడ్డి జిల్లా జనంసాక్షి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన శాసనసభ స్పీకర్

**చేవెళ్ల, జనవరి 12 (జనంసాక్షి) :** చేవెళ్ల పట్టణ కేంద్రంలో స్వామి వివేకానంద 162 సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా జనంసాక్షి క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బండారు శైలజఆగి రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు మాలతి కృష్ణారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ పామేనా భీమ్ భరత్, పిసిసి కార్యవర్గ సభ్యుడు మల్గారి జనార్దన్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, మల్గారి రమణారెడ్డి, సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దేవర సమత, మాజీ ఎంపీపీ బాలరాజ్, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, అత్తెల్లి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
13 జనవరి 2024

# నిరుద్యోగ భారతం ఆగం ఆగం!

నిరుద్యోగులు భారీగా పెరిగి పోయి యువత ఆగం ఆగం అవుతున్నది. ఆ దిశన దేశంలోని ప్రధాన మీడియా మాట్లాడడమే మానేసింది!మందిర్,మస్జీద్ ల మీద ఎక్కువ చర్చ జరుగుతుంది. కులం, మతం మీద మాట్లాడుతారు. అసలు సమస్యను వదిలేసి బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ జ్వరం వస్తే మందిర్ కు పోతారా?దవాఖాన కు వెలుతారా? అని మాట్లాడడానికి, దాని మీద చిలువలు, పలవలు చేసి మీడియా లో డిబేట్ కు ప్రాధాన్యత నిస్తారు.కాంగ్రెస్ నేతలు రామ మందిరం ప్రారంభోత్సవ ఆహ్వానం ను తిరస్కరించడానికి, మైనారిటీ ల ఓట్లకు లింక్ పెట్టి బీజేపీ నేతలు మాట్లాడినట్లు మాట్లాడుతారు. ఒక వైపు శంకరాచార్య లు మందిరం పూర్తి కాకుండానే ప్రాణ ప్రతిష్ట సబబు కాదనే వాదనను తక్కువ, కాంగ్రెస్ పార్టీ ని బద్నామ్ చేసే, వారి మాటలను వక్రీకరించి ప్రచారం చేయడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు.






బీజేపీ, ఆర్ఎస్ ఎస్ రాజకీయ ప్రయోజనం కోసం రానున్న శ్రీరామ నవమి నాడు కాకుండా ఈ నెల 22 న ప్రతిస్టాపన ఎందుకు? అనే ప్రశ్నలకు జవాబు లేదు? మొత్తంగా ఇప్పుడు ఈ ఏడాది త్వరలో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయి కాబట్టి, ఈ లోపు ఇలా ప్రయోజనం పొందాలని బీజేపీ భావిస్తూ, ఇలా హడావిడి, అసంపూర్తి మందిరంలో ప్రాణ ప్రతిష్టను వ్యతిరేకస్తున్న వారిని, రాముడి వ్యతిరేకులుగా ప్రచారం చేస్తున్నారు.నిజానికి అసలు విషయం, దేశంలో ప్రస్తుతం అతి పెద్ద సమస్య ఉపాధి అయిపోయింది.భారతదేశం లో ఉపాధి కల్పన కీలకం అయ్యింది.నిరుద్యోగంను మించిన సమస్యే లేదు,అనే పరిస్థితి ఉంది.నిజానికి దేశంలో ఉపాధి హామీ పథకం లో ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న వారు 46 కోట్లమంది ఉండగా ఉపాధి కల్పన కేవలం 7.80 కోట్ల మందికే జరిగింది.అదికూడా వంద రోజుల కన్నా తక్కువే అని లెక్కలు చూపు తున్నాయి.దేశంలోని వివిధ రాష్ట్రాలలో 169 ఎంపీ ల పరిధిల్లో ఎక్కువ మంది నిరుద్యోగులు ఉన్నారు.ఉత్తరప్రదేశ్ లోని 18 సంవత్సరం ల వయస్సు ఉన్న 2.75 కోట్లమంది ఉపాధి కల్పించాలని దరఖాస్తు పెట్టుకోగా కేవలం అర కొర అవకాశం 50 లక్షల మందికి కల్పించారు.18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరం ల లోపు ఉన్న 2.80 కోట్ల మంది దరఖాస్తు చేసుకోగా 80 లక్షల మందికి ఉపాధి లభించింది.31 నుంచి 40 ఏండ్ల లోపు ఉన్న వారు 12.88కోట్ల మంది దరఖాస్తు చేసుకోగా అందులో 2 కోట్ల మందికి పని దొరికింది.41 నుంచి 50 ఏండ్ల లోపు వాళ్ళు 13.36 కోట్ల మంది పని కోసం ధరకాస్తు చేసుకోగా 2.2 కోట్ల మందికి అవకాశం దొరికింది.51 నుంచి 60 ఏండ్ల లోపు వాళ్ళు 9.36 కోట్ల మంది దరఖాస్తు చేసుకోగా 1.62 కోట్ల మందికి,61 నుంచి 70 లోపు వాళ్ళు 7 కోట్ల మంది దరఖాస్తు చేసుకోగా 99 లక్షల మందికి అవకాశం లభించింది,71 నుంచి 80 ఏండ్ల లోపు వాళ్ళు 84 లక్షల మంది దరఖాస్తు పెట్టుకుంటే అందులో 5 లక్షల మందికి అవకాశం లభించింది.దేశంలో నిరుద్యోగుల పరిస్థితి కడుదీనంగా మారింది. ఏడాదికి 2 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తామని పీఎం నరేంద్రమోడీ హామీ ఇచ్చినప్పటికి కి అమలు జరుగలేదు.పీఎం హామీ ప్రకారం ఈ 10 ఏండ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి.కనీసం 20 లక్షల ఉద్యోగాలు కల్పించలేక పోయారు.అన్నీ వైఫల్యాలే,అన్నీ అబద్దాలే! దేశం ఆర్థిక పరిస్థితిని భుజం మీద ఎత్తుకుని,మోసి చక్క దిద్దే కంట్రోల్ లో పెట్టే పరిస్థితి,దమ్ము పీఎం నరేంద్ర మోడీ కి లేదు అనేది స్పష్టం! ఇందులో మరో మాట,ముచ్చట లేదు.ప్రభుత్వ రంగంలో పెట్టుబడుల ఉపసంహరణ,మోనిటైజేషన్,ప్రైవేటికరణ,దేశాన్ని అధ్వన్నం అయిన స్టేజి కి తీసుకుని వచ్చిన పరిస్థితి ఉంది.చైనా లాంటి దేశంతో మన దేశానికి ప్రమాదం ఉంది.మరో వైపు వారితోనే వ్యాపారం,వ్యాపార ఒప్పందాలు,చైనా మీద ఆధార పడడం మరీ ప్రమాదం కాదా? మన అవసరాలు వ్యాపారం వారి తో చేసే పరిస్థితి అంటున్నారు.విదేశీ నీతి మరీ అధ్వన్నంగా ఉంది.ఆ కారణం చేత విదేశీ పెట్టుబడులు తగ్గాయి.కొందరు,కొన్ని కంపెనీలు దేశం నుంచి వెళ్లి పోయాయి.దేశంలో వినియోగదారులు తగ్గుతున్నారు.మధ్యతరగతి ప్రజలు మార్కెట్లో కొనుగోళ్లు తగ్గించి వేసారు.కోవిడ్ తర్వాత ఈ పరిస్థితి మరింత దయనీయంగా మారింది అంటే అతిశయోక్తి కాదు..కేంద్రం ఎగుమతి,దిగుమతి విధానం లో చాలా మార్పులు జరిగాయి.అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసం వల్ల పేద,పీడిత,తాడిత ప్రజలు భారీగా నష్టపోతున్నారు.సబ్సిడీలు తగ్గించేస్తున్నారు,జిఎస్టీ లు,టాక్స ల పెంపు,విస్తరణ ప్రభావం ఇంకా పెరిగే పరిస్థితి ఉంది.కార్పొరేట్ లకు వెసలు బాటు,మధ్యతరగతి ప్రజలకు పెంపుదల వేటు ఉంటోంది.ప్రతీది ఎన్నికలు,తద్వారా అధికారం సాధించడమే,అధికారంలో ఉంటే కొనసాగించే లక్ష్యం తప్ప మరోటి సుదూరంలోనూ ఎక్కడ కూడ కనిపించడం లేదు అంటే అతిషయోక్తి కాదు.హర్యానా,ఝార్ ఖండ్,రాజస్థాన్,మధ్య ప్రదేశ్ లలో నిరుద్యోగం తారెత్తు తున్నది,2023జనవరిలో పట్టణాల్లో 6.56 శాతం,గ్రామీణంలో 8.16 ఉంటే ఇప్పుడు ఈ జనవరిలో 8.4 శాతం,9.69 శాతం కు పెరుగుదల ఉంది.ఢిల్లీ నిరుద్యోగం దేశంలోనే మూడో స్థానంలో ఉంది.గ్లోబల్ ఇండెక్స్ ప్రాస్పెక్ట్స్ రిపోర్ట్ ప్రకారం నిరుద్యోగం భారత్ లో ఇంతగా ఎన్నడూ లేదు.అలాగే దేశం ఆర్థిక పరిస్థితి మీద ఐఎంఎఫ్,ప్రపంచ బ్యాంక్,చివరికి ఆర్బిఐ లు కూడ ఆందోళన వ్యక్తం చేసే పరిస్థితి ఉంది.రిజర్వు ఎకనామీ తగ్గుతున్నది.అధికారంలో ఉన్నవారి విచ్చలవిడి ఖర్చులు వారి రాజరికం జీవితాలను సంపూర్ణంగా ఎక్స్పోజ్ చేస్తున్నాయి.పిఎంఓ ఖర్చులకు అడ్డు,అదుపు లేదు.దేశం ఆర్థిక పరిస్థితి మీద శ్రద్ధ లేదు.పట్టింపు లేదు! కష్టపడి చెమటోడ్చి దాచుకున్న వాడికి న్యాయం లేదు,దోచుకున్నోడికి వెసలు బాట్లు,మాఫీలు,దాచుకున్నోడికి కనీస వడ్డీ అందే పరిస్థితి బ్యాంకులలో లేదు అని జనం లబో దిబో అంటున్నారు.నేల మీద నిజం ను తిమ్మిని బమ్మి చేసి చూపే ప్రయత్నం ఎక్కువగా జరుగుతున్నది.ప్రోటోకాల్ జీవులు పెరిగిపోయారు! బుద్ది జీవులు కదలాలి! కాలం ఎవ్వరి కోసం కూడ వేచి ఉండదు,వేచి చూడదు అని గుర్తిస్తే మంచిది!ఇక్కడ రాముడిని, రామ మందిరం ప్రారంభోత్సవాన్ని, ప్రాణ ప్రతిష్టను ఎవ్వరు వ్యతిరేకించడం లేదు! అయితే కనీసం శంకరాచార్యులు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఇవ్వాలి! కదా!.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

## ఊహలు ఊపిరిపోస్తాయి

నింగి అంతా నీళ్లతో కడిగేసినట్లు
రాత్రంతా నిశ్శబ్దం పరుచుకుంది!
నిర్మల ఆకాశ వీధుల్లో
గాలులు ఏవో ఊసులు
మోసుకెళుతున్నాయి
ప్రకృతి మాట్లాడుతుంది!
కిటికీలు తీసి చూసిన నాకు
మనసు తలుపులు తెరుచుకుంది
మదిలో ఊహల సినిమాలు
రీళ్లు రీళ్లు గా మెదిలాయి!
కాశ్మీరం లో ఆడుతున్నట్లు
కన్యాకుమారి లో పాడుతున్నట్లు
కవితలు రాస్తున్నట్లు
కలలకు రంగులద్దుతున్నట్లు!
భళ్ళున తెల్లారింది.....
కళ్ళల్లో కమనీయం నిలిచిపోయింది!
జీవం లేని ఊహలు
జీవితానికి ఊపిరిపోస్తాయి!!

జగ్గయ్య.జి
9849525802

## విజ్ఞానగని ! స్వామి వివేకానందుడు !!

వేదాల సారమెరిగిన
విదేశాల్లో మారుమ్రోగిన
విశ్వవాణి ! విజ్ఞానగని
ఆధ్యాత్మిక గురువు !
ఉద్రూతలూగించే ప్రసంగాలతో
శక్తివంతమైన సందేశాలతో
యువత తలరాతలను
మార్చిన విధాత !
భరతమాత ముద్దుబిడ్డ !
శ్రీ రామకృష్ణ పరమహంస
ప్రియశిష్యుడు !
కాళీమాత భక్తుడు !
చికాగోలో సర్వమత సభలో
మేధావుల మెప్పునుపొందిన
ఉపన్యాసకేసరి ! స్వామి వివేకానందుడు!

బలమే జీవమని...
బలహీనతే మరణమని...
పడిలేచే కెరటమే మనకు ఆదర్శమని...
ఇప్పుడు మనకు ఇనుప కండరాలు
ఉక్కునరాలున్న యువత కావాలని...
అందుకే ఓ యువకిషోరులారా !
లెండి! నిద్రమేల్కొనండి!
గమ్యంచేరే వరకు
మీ పరుగును ఆపకండని...
మీరు పులులు సింహాలే కాదు
మీరు అనంత శక్తిసంపన్నులని...
యువతను మేల్కొల్పిన మేధావి ప్రవక్త
స్ఫూర్తి ప్రధాత! స్వామి వివేకానందుడు!

నవభారత చైతన్యదీప్తియైన !
ఆధునిక యువతకు ఆశాదీపమైన !
భువిలో వెలసిన ఆధ్యాత్మిక దైవమైన !
మన స్వామి వివేకానందుని
సంపూర్ణ జీవితాన్ని
వారి సజీవసందేశాలను
ప్రతినిత్యం స్మరించుకుందాం !
వారి అడుగుజాడల్లో నడుద్దాం !
మన వ్యక్తిత్వ దీపాలతో
బ్రతుకుల్ని వెలిగించుకుందాం !
నిర్మల నిశ్చల నిర్భయ సురక్షిత
సుందర జీవితసౌధాలను
నిర్మించుకుందాం!



పోలయ్య

## మాట-మూట

భక్తి భయం
రెండు ఉండాలి
భయం లేక
భక్తి లేక
రెండులేకపోతే
మనిషి ఏ పాప
పనికైనజంకడు
భక్తి ఉండి
భయంలేక పోతే
మనిషి ధైర్యం గా
ఏ పనినైన చేయగలడు
పెద్దల మాట
చలిదిమూట

రేడియమ్
9291527757

## మీలో ఎందరో?

అనగనగా ఓ తల్లికోతి, దానికి
ఓ పిల్లకోతి
తల్లికోతి
ఏ తోటలోనో దూరి ఏ చెట్టు
మీదనో చేరి
పళ్ళు కాయలు తెచ్చి పిల్లకోతికి
ఆహారంగా ఇస్తుంది
ఆకలితో కన్పిస్తే తల్లడిల్లిపోయే
తల్లికోతి
ఇలా రోజులు గడుస్తున్నాయి
పిల్లకోతికి ఇంకా నెలలేబి
ఒక రోజు తనతో వస్తానని
మొండికేసింది
ఇద్దరూ కలిసి ఒక పార్కులో
దూరారు
కాపలావాడు కనిపెట్టి కర్ర
విసిరాడు
తప్పించుకొనే ప్రయత్నంలో
గాయపడ్డది
పిల్లకోతి, కోతులు జీవించే
హక్కును గౌరవించేవాళ్ళు
లేరా చిన్న పెద్ద చూడరా?
ప్రకృతి మాది,పెత్తనం మీది
మేం కోతులం
నీతులు వల్లించే కోతులు మీలో
ఎందరో!
(కొమ్ముల వెంకట్ కి ప్రేమతో)

కోటం చంద్రశేఖర్
9492043348

# గత పాలకుల అవినీతిపై విచారణకు ఆదేశించాలి

మాటలకు చేతలకు తేడా లేకుండా సమన్వయము పొంతన ఉన్నప్పుడు ఎదుటి వాళ్లకు విశ్వాసం పెరుగుతుంది భరోసా ఇస్తే ప్రయోజనం చేకూరుతుందని పరితపించే వాళ్లు కూడా ఉంటారు. ఈ పరిస్థితి అక్షరాల ప్రజాస్వామ్య పద్ధతిలో, ప్రజల ఆకాంక్షల పునాదిగా, సేవా దృక్పథంతో పనిచేయగలిగిన పాలకులకు వర్తిస్తుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఢిల్లీ హైకోర్టు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, చివరికి రాష్ట్రాల మంత్రులు కూడా ప్రజల సమక్షంలో ఒక నిర్ణయాన్ని ప్రకటిస్తే అది చట్టబద్ధమైనదని, తప్పనిసరిగా అమలు చేసి తీరాలని , ప్రజలకు కూడా డిమాండ్ చేసి సాధించుకునే హక్కు ఏర్పడుతుందని ఇచ్చిన తీర్పు నీతివంతమైన పాలకులకు మరింత వర్తిస్తుందని చెప్పడంలో సందేహం లేదు. టిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను ముఖ్యమంత్రి చేస్తానని నిండు జనసందోహంలో హామీ ఇచ్చి నెరవేర్చకపోవడం, ప్రజలు దానిని హక్కుగా డిమాండ్ చేసి సాధించుకోకపోవడం రెండూ కూడా బాధ్యతలను విస్మరించడమేనని గుర్తుకు తెచ్చుకోవాల్సి ఉంది.

న్యాయమూర్తి ఒక కేసుకు సంబంధించి పూర్వాపరాలను ఇ రు వర్గాల న్యాయవాదులు, వారి తరఫున సాక్షులు, ముద్దాయిలతో జరిగే చర్చను పరిశీలించి చట్టాలను అన్వయించి వీలైతే మానవతా కోణం జత చేసి తీర్పు ఇవ్వవలసి ఉంటుంది. అయితే ఆ తీర్పులు అమలు చేయవలసిన బాధ్యత అధికార యంత్రాంగానిది ,పాలకులది. కానీ బాధ్యతాయుటమైన ప్రజా ప్రతినిధి ప్రజల సమక్షంలో చేసే ప్రకటన లేదా ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండే విధంగా ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా భవిష్యత్తులో ప్రజలు పాలకులను డిమాండ్ చేయవలసిన అవసరం ఉన్నది. తమ హక్కులను బాధ్యతలను రెండింటిని విస్మరిస్తున్న పౌర సమాజం ఒకవైపు ఉంటే, అధికార యంత్రాంగం రాజకీయ ప్రతినిధులు నియంతృత్వం అణచివేత నిర్బంధం ఏక వ్యక్తి పాలనగా కొందరి ప్రయోజనం కోసమే పని చేస్తూ ఉంటే అనివార్యమైన పరిస్థితులలో ఉద్యమకారులు, మేధావులు, సామాజికవేత్తలు, బుద్ధి జీవులు, అభ్యుదయవాదులు, కవులు, రచయితలు, కళాకారులు, పోరాట వీరులు, విప్లవకారులు జోక్యం చేసుకోవలసి వస్తున్నది అనే విషయాన్ని పాలకులు అర్థం చేసుకోకపోతే తమ గోతి తామే తవ్వుకున్నట్లు అవుతుంది జాగ్రత్త!

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అవినీతి, అహంకారం , ఏక వ్యక్తి పాలన, ప్రజాభిప్రాయాన్ని గౌరవించని కారణంగా బారాస ప్రభుత్వాన్ని ఓడించి ప్రజలు ప్రత్యామ్నాయ శక్తిగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారు. సరిగ్గా ఎన్నికల సమయంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్ల కుంగు బాటు, ఇతర అవినీతి బట్టబయలు కావడం, అన్ని ప్రాజెక్టులు నిర్మాణాలలో ముఖ్యమంత్రి అన్ని తానై అన్ని రంగాల నిపుణుడుగా మారి ఏక వ్యక్తి పాలనతో ప్రజలకు చేసిన ద్రో హాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి అవకాశం వ చ్చింది . బుద్ధి జీవులు మేధావులు ఒకవైపు బారాసాను ఓడించాలని ప్రజలకు పిలిపిస్తే , విద్యార్థి ఉద్యమ మేధావి సంఘాలు ఏకంగా" కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి" "అవినీతి అహంకార మోసపూరిత బా రాసాను తరిమి కొట్టాలని" చేసిన ప్రచారం సరిగ్గా సందర్భంలో కలిసి వచ్చిన కారణంగా బారాస ప్రజల ద్రోహిగా ప్రజా కోర్టులో నిలబడవలసి వచ్చింది. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారానికి వచ్చిన సందర్భంలో అవినీతి రహిత పాలన అందిస్తానని ప్రకటించడం ఒక ఎత్తు అయితే, పిసిసి చీఫ్ గా ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి లక్ష కోట్ల అవినీతిని బట్టబయలు చేసి వసూలు చేసి ప్రజల ఖాతాలో జమ చేస్తానని ఇచ్చిన మాట కూడా చట్టబద్ధమైనది మాత్రమే కాదు కొట్లాడి సాధించుకున్న తెలంగాణకు జరిగిన ద్రోహాన్ని సరి చేసుకోవడానికి అత్యవసరం కూడా! ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించడం ఎంత ముఖ్యమో గత ప్రభుత్వ అవినీతిలో భాగంగా కొట్టుకుపోయిన ప్రజా సంపదను, కొల్లగొట్టిన అక్రమార్కులను చట్టం ముందు దోషిగా నిలబెట్టి కటకటాల్లోకి నెట్టి నిధులను రాబట్టి ప్రభుత్వ ఖాతాకు జమ చేయడం అంటే ప్రజాధనాన్ని కాపాడుకోవడం కూడా ప్రభుత్వానికి అంతే ముఖ్యం. "ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలు ప్రజాసంపదకు కాపలాదారులుగా ,పర్యవేక్షకులుగా, నిర్వాహకులుగా ఉండాలని తమ ఓటు ద్వారా శాసిస్తారు. ప్రజా ప్రయోజనాలను, రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామిక ఆకాంక్షలను ప్రభుత్వం నుండి ఆశిస్తారు . ప్రజా ఆకాంక్షలకు భిన్నంగా నడుచుకుంటే ప్రతిఘటించడానికి ఎప్పుడూ వెనకాడరు .అందులో తెలంగాణ ముందు వరుసలో ఉంటుందనేది చరిత్ర చెప్పిన సత్యం."

"నాటిది నేటిది రేపటి తరానికి దిక్సూచిగా మారినట్లు.... కొల్లగొట్టబడిన సంపదను, జరిగిన అవినీతిని, చేసిన ద్రోహాన్ని, అట్టహాసంగా జరిపిన అక్రమాలను వెలికి తీసి నే రస్తులకు తగిన శిక్ష విధించి సంపదని కాపాడడం కూడా ప్రభుత్వం ముందు సువర్తవంతమైన భవిత కోసం ప్రభుత్వ బాధ్యతగా, ప్రజల ఆకాంక్షగా, పాలకులకు ఒక హెచ్చరికగా మిగులుతుంది ." కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి నాణ్యత లోపంతో పాటు రాష్ట్రంలో జరిగిన అని నిర్మాణాలలోనూ ఇలాంటి వైఫల్యాలు ఉన్నాయి అని విజ్ఞులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సందర్భంలో అన్నింటిపై పూర్తి విచారణకు ఆదేశించాలి .కెసిఆర్ కుటుంబ సభ్యుల పేరున అధికార ముసుగులో జరిగిన అవినీతి దుర్వినియోగం లెక్కకు మించిన స్థాయిలో ఉన్నదని ప్రతిపక్షాలు విమర్శ అనాదిగా చేస్తూనే ఉన్నాయి. అధికారంలోకి వస్తే కెసిఆర్ కేటీఆర్ తో పాటు బాధ్యులందరినీ కటకటాల్లోకి తో స్తామని బిజెపి మాజీ చీఫ్ బండి సంజయ్ అనేక సందర్భాలలో నొక్కి చెప్పారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నాటి పిసిసి చీఫ్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డాడని అధికారంలోకి రాగానే దోషిగా నిలబెడతామని ప్రజా ఆస్తులను కాపాడుతామని చేసిన వాగ్దానం నిలబెట్టుకోవాల్సిన అవసరం సమయం కూడా ఆసన్నమైనది. టిఆర్ఎస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు అవినీతిలో కూ రుకుపోయినట్లు స్థానికంగా నివేదికలు ఉన్నా అభ్యర్థులను మార్చని కారణంగా పరాభవం తప్ప లేదని ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీ నిర్ణయానికి వచ్చిన వేల భూ కబ్జాలు, అక్రమాస్తుల అధికార దుర్వినియోగం, అవినీతిపైన ఉక్కు పాదం మోపాల్సిన అవసరం తక్షణమే ఉన్నది. పిసిసి చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి ఎన్నికల సభలో నాటి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు పోలీస్ సిబ్బందికి హెచ్చరిక చేస్తూ ప్రభుత్వానికి వంత పాడడాన్ని నిరసిస్తూ తగిన సందర్భంలో శిక్షిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. నీ టిపారుదల , విద్యుత్ శాఖ తో పాటు అనేక విభాగాలలో పనిచేసిన కొందరు అధికారుల తప్పుడు నిర్ణయాలు, ఫైళ్లను మాయం చేయడం , బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపైన వారు చేసిన గాయాలు మర్చిపోకముందే దృష్టి సారించి విచారణ జరిపించి భవిష్యత్తులో ఉద్యోగులు తప్పుదారి పట్టకుండా శిక్షించాలి.



**ప్రజల ఒత్తిడి మరీ అవసరం :** చర్యకు ప్రతిచర్య ఉన్నట్లుగా ప్రభుత్వం నుండి సరైన స్థాయిలో స్పందన రావాలంటే పౌర సమాజం బాధ్యత కూడా ఉంటుంది. అందుకే ప్రభుత్వం పైన గత పాలకుల తప్పిదాలపై విచారణ జరపాలని ఒత్తిడి చేయడం ద్వారా ప్రభుత్వంలో మరింత బాధ్యతను గుర్తింపచేయాలి . ఈ దేశంలో అవినీతి, స్కాములు , ప్రభుత్వాల అరాచకాల పైన అనేక సందర్భాలలో విచారణ జరిగినప్పటికీ ఫలితం మాత్రం ప్రజల దృష్టికి రాకుండా చర్య పేరుతో కాలయాపన చేయడమో, వాయిదా వేయడమో, తప్పించుకు తిరగడమో జరిగిన సందర్భాలే ఎక్కువ . అయినప్పటికీ నేరా నికి తగిన శిక్షలు అనుభవించిన వాళ్ళు కూడా ఎక్కువ సంఖ్యలోనే ఉన్నారు . "నిరాశతో చట్టాన్ని నమ్మకపోతే దోషులు తప్పించుకు తిరుగుతారు, పాలకులు కూడా అవినీతిపరుల పైన సానుభూతి చూపే ప్రమాదం ఉన్నది." ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిపై కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణకు డిమాండ్ చేసిన కాంగ్రెస్ చీఫ్ ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేంద్రాన్ని సిబిఐ విచారణకు ఎందుకు కోరడం లేదని, టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు కుమ్మక్కైనట్లు బిజెపి విమర్శిస్తున్నప్పుడు తగిన సమాధానం చెప్పి మరింత పదునైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటేనే ప్రజలు కూడా విశ్వసిస్తారు . భవిష్యత్తు పాలన ప్రజల కేంద్రంగా కొనసాగుతుందని ఆశిస్తారు. ఇక భవిష్యత్తులో అవినీతి జరగబోదని, ప్రస్తుత శాసనసభ్యులు అందరూ కూడా అవినీతికి పాల్పడితే ఇలాంటి శిక్షలు అనుభవించవలసిన వస్తుందని భయంతో నిజాయితీగా ఉంటారేమోనని ప్రజలు ప్రస్తుత ప్రభుత్వంపై నమ్మకం కలిగి ఉన్నారు. వారి నమ్మకాన్ని వ మ్ము చేయకుండ దారి తప్పిన పాలనను గాడిలో పెట్టడం ఎంత ముఖ్యమో, అప్పులు చేసి లోటు బడ్జెట్ తో రాష్ట్రాన్ని ఆగం చేసిన దుస్థితి నుండి గట్టి ఎక్కించడం ఎంత ముఖ్యమో, అవినీతి పైన విచారణ జరిపి శిక్షించడం నిధులను రాబట్టడం కూడా నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి అంతే ముఖ్యం. ప్రభుత్వం దీన్ని సవాలుగా తీసుకోవాలి., ప్రజల డిమాండ్ ను సాదరంగా ఆహ్వానించాలి, ఆ వైపుగా అడుగులు పడతాయని ఆశిద్దాం.



వడ్డేపల్లి మల్లేశం,
హుస్నాబాద్.
9014206412

## కత్తిమొన

ఒక్కోసారి
ఉసురు తీసేది
ఉరికొయ్యే కానఖ?ర్లేదు.
ఉడికించే మాట చాలు
సంగమించే నదీ ప్రవాహాల్ని
పాయలుగా చీల్చేందుకు
ఇటుకల్నే మోయనఖ?ర్లేదు.
సరిహద్దులు గీసే భాష్యం చాలు
కమ్మని గేయాల్లో విషం వొంపి
నాగుల్ని నర్తింపజేసే చోట
గీతాలు సైతం గునపాలై
గుండెల్ని గురిచూసి తాకగలవు .
సుగంధం చేసి నలుదిక్కులా
వెదజల్లాల్సిన పాటను
కత్తిమొనను చేసి
నా కంఠనాళంపై పెడ్తావా?
వటవృక్షం వంటి విశ్వాసాన్ని
పూమొగ్గలా తుంచాలని చూస్తావా?
వందేమాతరం పాడనోళ్ళంతా
దేశద్రోహులైతే!
నెహ్రూ, నేతాజీలెవరు?
అపనమ్మకాల కలుగులో దూరి
అంతరాల పద్మవ్యూహాన్ని పన్నిన
నీ ముందు అభద్రతల అభాగ్యుడ్నై
నేనెన్నిసార్లు చావను?
ఈ నేలను తల్లిలా ప్రేమించిన వాడ్ని
తల్లిపాదాల క్రింద స్వర్గముందన్న
ప్రవక్త మాటను నమ్మినవాడ్ని
నా దేశభక్తినే శంకిస్తావా?
రేయ్ బడాచోర్!
సవాలక్ష రంగులు మార్చే
ఉన్మాదాల ఊసరవెల్లివి నువ్వు
ఒకే దైవాన్ని, ఒకే విశ్వాసాన్ని
ఒకే మట్టిని కలగనేటోడ్ని నేను
బందీగా మారిన మాతరం
బందేమాతరం అంటూ విలపిస్తుంటే
బాంఛన్ నీ కాల్మొక్తా అంటాననుకోకు
నేనెలా శ్వాసించాలో
నాకెవరూ నేర్పనఖ?ర్లేదు
నేనే పాటై పోటెత్తాలో
నాకెవరూ చెప్పనఖ?ర్లేదు
నేను భారతీయుడ్ని
ఈ దేశ మూలవాసిని
నువ్వు వందేమాతరమై వస్తే
నే జనగణమన గీతమై జ్వలిస్తా
నీ పల్లవిని నే
గౌరవిస్తా
నా శ్రుతిని నువ్వు
ఆస్వాదించు
అప్పుడే మనం
ఒక పాటగా,
ఒక దేశంగా
మనగలం.



- కరీముల్లా

# ప్రణాళికాబద్ధంగా జిల్లాలోని 4 మున్సిపాలిటీల బడ్జెట్ రూపకల్పన చేయాలి



జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం బ్యూరో, జనవరి12:(జనంసాక్షి)**

ప్రణాళికాబద్ధంగా జిల్లాలోని 4 మున్సిపాలిటీల బడ్జెట్ రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీలకు సంబంధించి బడ్జెట్ రూపకల్పనపై మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేతనాలు, కరెంట్ చార్జీలు, సిసి చార్జీలు, రుణాల చెల్లింపులకు ప్రాధాన్యం కల్పించాలని అన్నారు. మున్సిపాలిటీల్లో విలీన గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డు నిర్మాణం చేయాలన్నారు. మున్సిపాలిటీలు ప్రభుత్వం అందించే గ్రాంట్‌తో పాటు, తమ రెవెన్యూ పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలలో ప్రాపర్టీ టాక్స్ వంద శాతం వసూలుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వేసవిలో త్రాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని, త్రాగునీటి సంబంధ పనులు ఉంటే, వెంటనే పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ మీద దృష్టి పెట్టాలన్నారు. పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, సత్తుపల్లి, మధిర, వైరా మునిసిపల్ కమిషనర్లు సుజాత, రమాదేవి, కరుణాకర్ రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, జెఏవో లు శివలింగం, ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రుపట్ల గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు జనవరి 12(జనం సాక్షి)**

కల్లూరు మండలం, చంద్రుపట్ల గ్రామానికి చెందిన కాటంనేని వెంకటనర్సయ్య ఇటీవల మృతి చెందగా, సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య శుక్రవారంవారి నివాస గృహానికి వెళ్లి చిత్ర పటానికి నివాళులు అర్పించి తీవ్ర సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుమారుడు కాటంనేని రమణయ్య మరియు కుటుంబ సభ్యులను ఓదార్చారు. చంద్రుపట్ల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న.. దొడ్డపనేని కోటయ్య (రామారావు), వెంకటేశ్వరరావు, దొడ్డపనేని భద్రయ్యలను, కాటంనేని రమణయ్య లను వారి వారి నివాస గృహాలకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరమైన విషయాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. కార్యక్రమంలో లక్కినేని రఘు, కాటంనేని వెంకటేరరావు, వల్లభనేని భాస్కరరావు, సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, జక్కంపూడి కిషోర్, మేకల కృష్ణ, కొరకొప్పు ప్రసాద్, వైస్ సర్పంచ్ కొమ్మిని రామారావు, పైళ్ళ రాధాకృష్ణ, బొక్కా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కేఎల్ కుమార్ చేసిన సోషల్ సర్వీస్‌కు ఉత్తమ అంబేద్కర్ శాంతి అవార్డు

**ఖమ్మం టౌన్, జనవరి12 (జనం సాక్షి)**

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ అజి షేక్ ఆధ్వర్యంలో నేషనల్ అవార్డు ను తెలంగాణ స్టేట్ హెచ్ఆర్సి చైర్మన్ కేఎల్ కుమార్, చేసిన సోషల్ సర్వీస్ ఉత్తమ అంబేద్కర్ శాంతి అవార్డు 2024 గాను అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా కనుక నేస్తం చైర్మన్ మాట్లాడుతూ అనేక సోషల్ సేవల ద్వారా పేదలకు స్త్రీలకు సహాయపడుతూ ఆర్థికంగా బలదెలా చేయడం తమ లక్ష్యం అని త్వరలో వివిధ ప్రాజెక్టులు చేపడతామని ముఖ్యంగా మణిపూర్లో నిస్సహాయ స్థితిలో ఉన్నవారందరికీ హ్యూమన్ రెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా సేవలు అందించాలని, మనకు ఇచ్చినటువంటి సాధించాలని ద్వారా కార్యక్రమాలు చేపట్టాలని వివిధ రాష్ట్రాలలో హెచ్ఆర్సీ కార్యక్రమాలు చేపడతామని కేఎల్ కుమార్ అన్నారు. మీటింగ్లో వీరేందర్ సింగ్ పాలీ జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ హెచ్ఆర్సి సభ్యులందరూ ఐక్యంగా పనిచేయరని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేఎల్ కుమార్ పాటు వివిధ శాఖల ప్రెసిడెంట్లు, తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమెన్స్ ప్రొటెక్షన్ ప్రెసిడెంట్ స్రవంతి, ప్రెసిడెంట్ సురేష్ తదితరులు ఈ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా యువజన దినోత్సవ, సంక్రాంతి పండుగ వేడుకలు

**రఘునాథపాలెం, జనవరి12 (జనంసాక్షి)**




ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం, సంక్రాంతి పండుగల సందర్భంగా శుక్రవారం నాడు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి, రంగవల్లులను పరిశీలించి విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పే పండుగా సంక్రాంతి పండుగ అని తెలిపారు. సంక్రాంతి పండుగ నుండే గ్రామాలలో మొదటి పంట చేతికి వస్తుందని వ్యవసాయదారులు, వివిధ వర్గాల ప్రజలు దీనిని ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. సంక్రాంతి పండుగ వేడుకలు నిర్వహించి పల్లె వాతావరణాన్ని సృష్టించిన విద్యార్థులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువతీ యువకులకు "దేశ నిర్మాణంలో యువత పాత్ర" అనే అంశంపై వకృత్వ, "యువ నాయకత్వం ప్రాముఖ్యత" అనే అంశం పై వ్యాసరచన, "యువ పారిశ్రామిక వేత్త విజయ గాథ వేనుక రహస్యం" అనే అంశంపై పి.పి.టి. వాలీబాల్, తదితర పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం ఖ్యాతికి ప్రపంచ నలుములలా చాటిన స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సావాన్ని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహిస్తునట్లు తెలిపారు. దీనిలో భాగంగానే యువతలో దాగి ఉన్న నిగూడ శక్తిని వెలికి తీయటం, వివేకానందుని ఆలోచనలు, రచనలు, దృక్పదం, విలువలను అందరికి తెలియచేయటమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. యువత వివేకానందుని జీవితం గురించి తెలుసుకొనిఆయన స్ఫూర్తిగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా జె. రవీంద్రబాబు, డా యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందుని స్ఫూర్తి

# నవ సమాజ నిర్మాణానికి నాంది

**- ఆయన ఆశయాల్లోనే నడుద్దాం**

**- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**అశ్వారావుపేట, జనవరి 12( జనం సాక్షి )**

స్వామి వివేకానందుని స్ఫూర్తి ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే చారి ఆదినారాయణ కొనియాడారు. శుక్రవారం నాడు కెమిలేయిడ్స్ ఆధ్వర్యంలో అశ్వరావుపేటలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి 161 జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఎమ్మెల్యే ముందుగా హిందూ సమాజా నిర్మాణం కోసం జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానంద అందించిన ఉపన్యాసాలు యువకులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నవ సమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన దిశ దశ నిర్దేశం నేటికీ కూడా నాంది పలుకుతున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా స్వామి వివేకానంద 161 జయంతి వేడుకలు జరుపుకోవడం ఆయన స్ఫూర్తి సహనం ఆయనకున్న నిదర్శనం అన్నారు. ఆయన ఆశయాలు ఆశించే



విధంగా ప్రతి వారికి తెలిసే విధంగా మనమందరం ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో కెమిలైడ్స్ సిబ్బంది శ్రీనివాసరాజు, వి కే డివి ఎస్ ప్రిన్సిపల్ శేషుబాబు, సర్పంచ్ అట్టం రమ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, జూపల్లి రమేష్, వేముల ప్రతాప్ గౌడ్, ఆర్యవైశ్య సంఘ మండల అధ్యక్షుడు ఎస్ శ్రీనివాసరావు, సంకా ప్రసాద్, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ చొరవతో మంచినీటి బోర్లు

**ఎంపీపీ గోపాల్, జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్**

**పాలకవీడు (జనం సాక్షి) :**

జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం మంత్రి ఉత్తమ్ చొరవతో దర్గా పరిసర ప్రాంతాలలో పలుచోట్ల మంచినీటి బోర్ల నిర్మాణం చేపడుతున్నట్లు పాలకవీడు ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్ లు తెలిపారు. శుక్రవారం జాన్ పహాడ్ దర్గా సమీపంలో మంచినీటి బోరు పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మాట్లాడారు. ప్రతి ఏడాది ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగిపోతుండడంతో అందుకు తగినట్లుగా మంచినీటి సౌకర్యం కొరకు మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకు వెళ్లగా తక్షణమే డిఎంఎఫ్టి నిధుల నుండి రూ 13 లక్షలు మంజూరు చేయించారని తెలిపారు. అలాగే మంత్రి ఉత్తమ్ ఎంపీ హోదాలో కల్మెట తండా కు మంజూరీ చేసిన రూ 4 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను కూడా ప్రారంభించినట్లు, పాలకవీడు మండల అభివృద్ధికి ఎప్పుడు కోరినా వెంటనే నిధులు మంజూరు చేస్తున్న అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుబ్బారావు , జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ రావు, జాన్ పహాడ్ దర్గా గ్రామపంచాయతీ సర్పంచ్ గోరి ,ఎంపీటీసీ విజయ వెంకటి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శోభన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో అటవీ శాఖ అధికారులు ఫాన్సీ షాపుల్లో తనిఖీలు

**మణుగూరు, జనవరి 12(జనం సాక్షి):**

సంక్రాంతి పండుగ నేపథ్యంలో గాలిపటాలు ఎగరేసే వారు మాంజ ధారాన్ని వాడొద్దని మణుగూరు రేంజర్ ద్వాలియ పేర్కొన్నారు. శుక్రవారం మణుగూరు కిరాణా, ఫ్యాన్సీ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గాలి పటాలకు వాడే దారం మాంజ లాంటివి పక్షుల కాళ్లకు, రెక్కలకు చిక్కుకొని ఇబ్బందులు పడడం కొన్ని సందర్భాల్లో వాటి ప్రాణాలు పోవడం జరుగుతుందని అన్నారు. గాలిపటాలు ఎగరేసే వారు మాంజ ధారాన్ని వాడొద్దని రేంజర్ ద్వాలియ సూచించారు. షాపు యజమానులు మాంజ దారాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో మణుగూరు అటవీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతమైన శక్తి మీలో దాగి ఉంది..

# యువత మేలుకో

**హుజూర్ నగర్, జనవరి 12 (జనం సాక్షి):**



అనంతమైన శక్తి మీలో దాగి ఉంది యువత మేలుకో అని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు శ్రీ స్వామి వివేకానంద అని వివేకానంద విగ్రహ కమిటీ అధ్యక్షులు పశ్య శ్రీనివాస్ రెడ్డి, హుజూర్ నగర్ సిఐ రామలింగారెడ్డి, విగ్రహ కమిటీ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు అన్నారు. శుక్రవారం వివేకానందుని జయంతిని పురస్కరించుకొని ప్రధాన రహదారిపై గల వివేకానందుడి కాంస్య విగ్రహానికి విగ్రహ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుండా రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ యువతకు అనంతమైన శక్తి దివ్యత్వాలు ఆధారంగా ఉన్నాయని ఆత్మవిశ్వాసం నింపిన మహనీయుడు వివేకానందుడు అన్నారు. ఆత్మవిశ్వాసం ఉన్న కొందరి వ్యక్తుల చరిత్ర ప్రపంచ చరిత్ర అని తెలిపిన స్వామి వివేకానంద చిన్న వయసులోనే మరణించినప్పటికీ భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారన్నారు. నమ్మకంతో చేసిన ప్రతి పని విజయం సాధించవచ్చు అని అపనమ్మకం మరణంతో సమానమని ప్రపంచ యువతకు ధైర్యం నూరిపోసిన మహనీయుడు వివేకానందుడు అన్నారు. యువశక్తి నీ గుర్తించి ప్రపంచానికి పరిచయం చేసిన ఆయన బోధనలు నేటి యువత తెలుసుకొని ఆచరణలో పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు, మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, సాముల శివారెడ్డి యరగాని నాగన్న గౌడ్, దొంగరి వెంకటేశ్వర్లు, యల్లావుల రాములు, అంకతి అప్పయ్య, కోటా సూర్యప్రకాష్ రావు, పొట్టుముత్తు దయానంద్, కుక్కడపు రామ్మోహన్రావు, పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు, మా శెట్టి అనంత రాములు, గుండు వెంకటేశ్వర్లు, గెల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధ సెంచరీతో అదరకొట్టిన లక్ష్మీ ధరన్

**ఉత్కంఠ భరితంగా సాగిన లక్ష్మీపురం క్రికెట్ టోర్నమెంట్**

**బూర్గంపహాడ్ జనవరి 12 (జనం సాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో జరుగుతున్న సతీష్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ కప్ -2024 టోర్నమెంట్లో మండల కేంద్రం బూర్గంపహాడ్‌కు చెందిన అంబేద్కర్ గ్రీన్ లెవెన్ క్రికెట్ జట్టు సభ్యుడు తోకల లక్ష్మీధరన్ అర్ధ సెంచరీతో అదరగొట్టాడు. శుక్రవారం ముత్యాలమ్మ 11(రెడ్డిపాలెం), అంబేద్కర్ గ్రీన్ 11(బూర్గంపహాడ్) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన రెడ్డిపాలెం జట్టు బౌలింగ్ ఎంచుకుంది, మొదట బ్యాటింగ్ చేసిన అంబేద్కర్ గ్రీన్ 11(బూర్గంపహాడ్) జట్టు తన నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 105 పరుగులు సాధించింది. కాగా ఈ జట్టులో తోకల లక్ష్మీధరన్ 28 బంతుల్లో 53 పరుగులు చేసి తన సత్తాను మరోసారి చాటాడు. 28 బంతుల్లో నాలుగు సిక్సులు, మూడు పోర్లు సాయంతో లక్ష్మీ ధరన్ 53 పరుగులు సాధించాడు. జట్టులో రేవంత్ 19, వినయ్ 15, జట్టు కెప్టెన్ రాజేష్ 6 పరుగులు సాధించారు. అనంతరం 106 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన ముత్యాలమ్మ 11 (రెడ్డిపాలెం) 8 ఓవర్లులో మొత్తం వికెట్ల నష్టానికి 57 పరుగులు చేసి ఓటమిని చవిచూసింది. బౌలింగ్ విభాగంలో ఒకే ఓవర్ లో టి సతీష్ కుమార్ మూడు వికెట్లు సాధించి జట్టును గెలుపు దిశగా నడిపించాడు. జుట్టులో కే రాజేష్ 3, టీ దుర్గాప్రసాద్ మూడు, కే రేవంత్ రెండు, కే సాయి కిరణ్ రెండు వికెట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. దీంతో అంబేద్కర్ గ్రీన్ లెవన్ (బూర్గంపహాడ్) జట్టు 48 పరుగులతో విజయం సాధించింది. జట్టులో అర్ధ సెంచరీ తో తన సత్తా చాటిన తోకల లక్ష్మీ ధరన్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ట్రోఫీని నిర్వాహకులు అందజేశారు.

**లక్ష్మీ ధరన్ అదుర్స్**

బూర్గంపహాడ్ అంబేద్కర్ కాలనీకి చెందిన తోకల రవి ప్రసాద్ కుమారుడు తోకల లక్ష్మీధరన్ క్రికెట్‌పై తనకున్న మక్కువతో చిన్నప్పటి నుంచి క్రికెట్‌లో కోచింగ్ తీసుకుంటూ అంచలంచెలుగా రాణిస్తున్నాడు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న లక్ష్మీ ధరన్ ను తన తండ్రి తోకల రవి ప్రసాద్ తనకు క్రికెట్ పై ఉన్న మక్కువతో క్రికెట్ కోచింగ్ ఇప్పిస్తున్నాడు. ఈక్రమంలో భద్రాచలంలో జరిగిన నెహ్రూ కప్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో భద్రాచలం మెయిన్ జట్టులో లక్ష్మీ ధరన్ చోటు దక్కించుకొని తన సత్తా చాటాడు. శుక్రవారం లక్ష్మీపురంలో జరిగిన టోర్నమెంట్‌లో 53 పరుగులు చేసి జట్టు విజయ పదములో నడిపించిన లక్ష్మీ ధరన్‌ను గ్రామ ప్రముఖులు, క్రికెట్ క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు అభినందించారు. క్రికెట్ క్రీడల్లో లక్ష్మీ ధరన్ మరింతగా రాణించాలని పలువురు ఆకాంక్షించారు.





# ప్రజాపంథా- ఐఎఫ్టియులో బొగ్గు టిప్పర్ డ్రైవర్లు చేరిక

**టేకులపల్లి, జనవరి 12 (జనం సాక్షి):**

సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా- ఐఎఫ్టియు లో 60 మంది బొగ్గు టిప్పర్ డ్రైవర్లు చేరినట్లుగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, జిల్లా నాయకులు జరుపల సుందర్ తెలిపారు. కోయగూడెం ఓసి నుండి ఇల్లందు, కొత్తగూడెం బొగ్గు రవాణా చేసే డంపింగ్, బిపిఎల్ ట్విట్టర్లడ్రైవర్లు 60 మంది ప్రజాపంద ఐఎఫ్టియులో చేరడం జరిగిందన్నారు. కేఓసి నుండి బొగ్గు రవాణా చేస్తున్న డ్రైవర్ల వేతనాలు పెరగక ఐదు సంవత్సరాలు గడుస్తున్నదని, దీనివల్ల డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రవాణా రంగాన్ని మొత్తం అంబానీ ఆదానులకు అప్పజెప్పాలని కుట్రలో భాగంగా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన డ్రైవర్ వ్యతిరేక చట్టం (భారతీయాన్యాయ సంహిత106/2 హిట్ అండ్ డ్రైవ్ చట్టాన్ని) రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా డ్రైవర్లు సమ్మెలో పాల్గొంటున్నారని అత్యంత దుర్మార్గమైన ఈ చట్టాన్ని రద్దుకు డ్రైవర్ల అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు మధార్, నరేష్, కోటేశ్వరరావు, వీరభద్రం, సుధీర్, రఘు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం

**నల్గొండ, జనవరి 12(జనం సాక్షి)**

తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి లోకసభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ శ్రీ బండ నరేందర్ రెడ్డి మరియు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, దేవాదాయ భూములను కాపాడుకోవాల్సిందే

- నష్టపోయేవారికి పరిహారం అందిద్దాం
- సొంత భూమి భూ పరిష్కారం కోసం మున్సిపల్ కౌన్సిల్లో ప్రత్యేకంగా తీర్మానించండి
- పెబ్బేరు మున్సిపల్ సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో జనవరి12 (జనం సాక్షి)**

నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, దేవాదాయ, భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని... వాటిని ప్రభుత్వ పరం చేసుకునే సమయంలో ఎవరికైనా నష్టం కలిగి ఉంటే నష్టపరిహారం చెల్లించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూఈ సందర్భంగా కౌన్సిలర్లు పట్టణంలోని అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. గత ఐదేళ్ల కాలంలో మేము కౌన్సిలర్లుగా కొనసాగే మే తప్ప ఏ వార్డులోను అభివృద్ధి పనులు జరగలేదని విద్యుత్ సమస్యలు వార్డు వార్డున ఉన్నాయని మురికి కాలువ నిర్మాణం రోడ్డు వెడల్పు లాంటి అనేక సమస్యలు అలాగే పెండింగ్లోనే ఉన్నాయని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ ప్రతి సమస్యపై దృష్టి సారించి అందుకు సంబంధించి పరిష్కారానికి కావాల్సిన చర్యలను చేపట్టాలని సూచించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు వెడల్పులో ఆవాసాలను చిరు వ్యాపారాలను కోల్పోయిన బాధితులందరితో ప్రత్యేక సమావేశం నిర్వహించి మున్సిపల్ సమావేశంలో ఒక నిర్ణయం తీసుకుందామని సూచించారు. సంత భూమి విషయంలో పూజారికి, ఆలయ భూములకు, మున్సిపల్ కు మధ్యన దళారులు ప్రవేశించడం ద్వారానే మధ్యవర్తుల మోసపూరిత మాటల వల్లనే సమన్వయం లోపించి సమస్య తీవ్రమైందని త్వరలోనే అందుకు సంబంధించిన వారందరితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేద్దామని ఆయన పేర్కొన్నారు.సంత భూమి విషయంలో మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు అందరూ ప్రత్యేక తీర్మానం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ గాంగ్ వార్ మున్సిపల్ చైర్మన్ కరుణ మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు వైస్ చైర్మన్ కర్రెస్వామి తాసిల్దార్ లక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పథకాలకు పాతర వేసి ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడం విడ్డూరం
## కృష్ణాజలాలపై చౌరస్తాలో చర్చకు రెడీనా
## కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

మొన్నటిదాకా ప్రభుత్వ పాలనలో ఉన్న ప్రజాప్రతినిధులు పాత పథకాలకు పాతర వేసి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ప్రభుత్వ పథకాలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన పెబ్బేరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 141 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు షాది ముబారక్ చెక్కులు పొందాలంటే నెలలు నెలలు ఎదురుచూడాల్సి వచ్చేదని, తీరా చెక్కుల పంపిణీ చేసే సందర్భంలో రాత్రి ఫోన్ చేస్తే పొద్దున్నే వనపర్తి జిల్లా కేంద్రంలో క్యాంపు కార్యాలయం ముందు పడిగాపులు కాసే దుస్థితి ఉండేదని నేడు అలాంటి దుస్థితికి చరమ గీతం పాడి ఏ మండల కేంద్రంలో ఎక్కడికక్కడ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తారని సంక్రాంతి పండగ ముందు మీకు చెక్కులను అందజేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిన్న మాజీ మంత్రి నిర్వహించిన ఓ ప్రెస్ మీట్ లో కృష్ణా నదిలోని నీళ్లను రైతులకు వదలవచ్చు కదా అని. రైతుబంధు రైతు బీమాలను అందించాలని డిమాండ్ చేశారు. సంతోషం కాని కనీస అవగాహనతో మాట్లాడి ఉంటే బాగుండేదని ప్రస్తుతం కృష్ణా నదిలో నీళ్లు లేవన్న విషయం తెలిసి విషయం గుర్తించకుండా ప్రతిపక్షంలో ఉన్నాం కదా ఏదైనా మాట్లాడొచ్చు అనుకుంటే పొరపాటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విషయంపై పెబ్బేరు చౌరస్తాలో రైతుల మధ్యన చర్చకు సిద్ధమని ఆయన సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శైలజ, జెడ్పిటిసి పద్మ,మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి తాసిల్దార్ లక్ష్మీ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ కాంత్,నాయకులు రంగాపురం రాంచంద్రారెడ్డి, అక్కి శ్రీనివాస్ గౌడ్, విజయ వర్ధన్ రెడ్డి,కారుపాకుల వెంకట్రాములు,సర్పంచులు మేకల రవికుమార్ గోవిందు నాయుడు,రాజవర్ధన్ రెడ్డి, పాతపల్లి రవీందర్ ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మా పంటలకు పొలాలకు చెరువు నీరు అందించండి

## తహిబందుకు విరుద్ధంగా నీటిని వాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**వెల్దుర్తి డిసెంబర్ 12 జనం సాక్షి:**

ఉమ్మడి వెల్దుర్తి మండలంలో దేవతల చెరువు ఒక పెద్ద చెరువు దీని ఆయకట్టు సుమారు 600 ఎకరాలు కాగా గత రెండు సంవత్సరాల నుండి చెరువులోని తూము పాడవడంతో చెరువులో ఉన్న నీరంతా వృధాగా పోయింది. ఈసారి వర్షాలు బాగా పడటంతో చెరువులన్నీ మత్తల్లు దుంకాయ్ దేవతల చెరువు కింద యాసంగి పంటకు గాను సుమారు 250 ఎకరాల ఆయకట్టును గ్రామస్తులందరూ అనుకొని తైబందు పెట్టుకున్నారు. కానీ కాలువల ద్వారా వచ్చే నీరును కొంతమంది రైతులు ఆ నీరు రానివ్వకుండా వాళ్ల పొలాలకు మళ్ళించడంతో చివరి ఆయకట్టు రైతులంతా గగ్గోలు పెట్టుకున్నారు. ఈరోజు కొంతమంది రైతులు స్థానిక తహసిల్దార్ తులసీరామ్‌ను కలిసి తమ గూడును వినిపించుకొని మాకు న్యాయం చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. అలాగే ఇరిగేషన్ ఏ ఈ కవితకు వినతి పత్రాన్ని సమర్పించారు వెల్దుర్తి ఆర్ ఐ భరత సింహారెడ్డి తో పాటు ఏఈ కవిత పంట కాలువలను పర్యవేక్షించారు అక్రమంగా నీటిని వాడుతున్న వారిపై కేసులు పెడతామని కాలువల్లో మోటర్లు వేసి అక్రమంగా నీరును తరలిస్తున్న వారి మోటార్లను తీసుకురావాలని కిందిస్థాయి సిబ్బందికి చెప్పారు.



# ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యులను అభినందించిన జిల్లా కలెక్టర్

**వనపర్తి బ్యూరో జనవరి12 (జనం సాక్షి)**

వనపర్తి జిల్లా యం సి హెచ్ మాత శిశు సంరక్షణ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి స్వయంగా బాలింతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులకు అందిస్తున్న భోజనంపై ఆరా తీశారు అదేవిధంగా ఆస్పత్రి ఆవరణలో క్రిటికల్ కేర్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యతవంతంగా పనులు జరపాలని నాణ్యతవంతమైన సిమెంట్ సీకులు ఉపయోగించాలని కలెక్టర్ కాంట్రాక్టర్ సూచించారు. టీ హబ్లో జరుగుతున్న టెస్టుల గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నరేంద్ర కుమార్, సిఎస్ ఆర్ఎమ్ఓ డాక్టర్ రవిశంకర్, ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య, హెచ్ ఓ డి కిరణ్మై, అరుణ కుమారి, పిడిఆర్టిహెచ్ఓడి చంద్రమోహన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

# భారతీయులందరికి ఆదర్శంగా నిలిచిన స్వామి వివేకానంద

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి బ్యూరో జనవరి12 (జనం సాక్షి)**

స్వామి వివేకానంద భారతీయులందరికి ఆదర్శంగా నిలిచాడని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జిల్లా హిందూ వాహిని ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహనికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ (లోకల్ బాడీస్) తో కలసి ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని స్వామి వివేకానంద చౌరస్తా ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహనికి వారు పూలమాలలేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో సాహెూసపేతంగా ఉండాలని తెలిపారు. నా సొంతం అనే భావన కాకుండా మనం అనే కలిగి ఉండాలని తెలిపారు. ప్రజల కోసం మంచి చేయాలనే లక్ష్యము చేసుకొని మార్గదర్శకులుగా ముందుకు సాగాలని చెప్పారు. నేటి యువతే భావి భారత సంపదగా ఉండాలనే నేడు నేషనల్ యూత్ డేగా వేడుకలు జరుపుకోవడం అభినందనీమని అందరికి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులకు దిశ, దశ నిర్దేశం చేసిన స్వామి వివేకానంద చిరస్మరణీయునిగా గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారతదేశ అభివృద్ధికి యువతీ, యువకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా పరిషత్తు చైర్మన్ ఆర్ లోక్ నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ కార్యక్రమంలో హిందూ వాహిని ఆర్గనైజేషన్ వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, గద్వాల జిల్లాల విభాగ్ కన్వీనర్ అభిలాష్, వనపర్తి జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్, మహిళ విభాగం కన్వీనర్ మమత కార్యకర్తలు నంద, హర్ష, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక,శారీరక వికాసానికి దోహదం చేస్తాయి

## ఎస్ ఎస్ కే సమాజ్ జాతీయ ఉపాధ్యక్షులు నామాజీ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

క్రీడలు మానసిక వికాసం,శారీరక దారుఢ్యం కోసం ఉపయోగ పడతాయని సహస్త్రార్జున క్షత్రియ సమాజ్ జాతీయ ఉపాధ్యక్షులు నాగు రావు నామాజీ అన్నారు. శుక్రవారం వివేకానంద జయంతి ని పురస్కరించుకుని ఎస్ ఎస్ కే సమాజ్ నారాయణపేట ఆధ్వర్యంలో ధూల్ పేట్ పెరిమిర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆయనతో పాటు మడి సమాజ్ అధ్యక్షులు నాగురావు కమలపూర్, సమాజ్ ధూల్ పెట్ అధ్యక్షులు నారాయణ్ రావు నగరి ప్రారంభించారు,ఈ సందర్బంగా నాగురావు నామాజీ మాట్లాడుతు యువత అన్నిరంగాల్లో రాణించి దేశ హితం కోసం పాటు పడాలని అన్నారు.అందుకు వివేకానందుడే ఆదర్శం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయ్ యూనియన్ అధ్యక్షులు లక్ష్మణ్ శ్రవణ్, శంకర్,సమాజ్ విద్యార్థి సంఘ్ అధ్యక్షులు నారాయణ్ రావు కాంజీ, సమాజ్ విద్యార్థి సంఘ్ అధ్యక్షులు మహేష్ కమలపూర్, శ్రీనివాస్ కమలపూర్, సమాజ్ ప్రాంతీయ సమాజ్ సలహాదారుడు నందు నమాజి పాల్గొన్నారు.



ఓడిన ప్రజల మధ్యనే ఉంటాం..

# ప్రజల కోసం పనిచేస్తాం

## మాజీ మంత్రి హరీష్ రావు



**తూప్రాన్ జనవరి 12( జనం సాక్షి) :**

ఓడిన ప్రభుత్వంలో లేకున్నా జనం మధ్యనే ఉంటాం ప్రజల కోసం పనిచేస్తాం ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం అని రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై జడ్పీ చైర్మన్ హేమలత గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రతాప్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి లతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ పదేళ్లు తెలంగాణ ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆదరించారు మార్పు కోసం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతించారు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చే హామీలను నెరవేర్చాలని కోరుతున్నాము అందుకు వారికి కొంత సమయం ఇద్దామని అన్నారు ఇచ్చిన హామీలు చేయనిచో ప్రజలే మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కడతారని అన్నారు ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని ఏ రాత్రి ఆపద వచ్చిన వారికి అండగా ఉండి కష్టాల్లో పాలుపంచుకుంటామని అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు గజ్వేల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కేసీఆర్ను గెలిపించాలని మంజూరైన నిర్మాణంలో ఉన్న పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని నిధులు మంజూరు కాకుండా చేస్తుందని విమర్శించారు కాంగ్రెస్లో అధికారం తక్కువ రాజకీయం ఎక్కువ అని అన్నారు కెసిఆర్ చేసిన అభివృద్ధి వల్లే రాష్ట్రంకు దేశంలో గుర్తింపు వచ్చిందని అన్నారు. సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ప్రజా సంక్షేమ పథకాలు అందించడం కాంగ్రెస్‌తో కాదని మళ్లి రాష్ట్రానికి మన కెసిఆర్ సారథ్యం ఎంతో దూరం లో లేదని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం రాకమందు 200 పెన్షన్ నుండి 2000 పెన్షన్ ఇచ్చామని ప్రతి ఇంటికి తాగునీరు సాగునీరు మన నిధులు మనకే అభివృద్ధి జరిగిందని అన్నారు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు అధికార వికేంద్రీకరణలో భాగంగా మండలాలను జిల్లాలను ఏర్పాటు చేశామని వారు జిల్లాలను తగ్గిస్తారని విమర్శించారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,పాక్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, శివంపేట ఎంపీపీ కల్లూరు హరికృష్ణ తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేష్, జీడిపల్లి సర్పంచ్ రేఖ మల్లేష్, ఎంపీటీసీ స్వర్ణలత, ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు రేణుకుమార్, దర్మేందర్, కరాటే సాయిబాబా బాలకృష్ణ శ్రీహరి రవి జావేద్ నాగభూషణం మహేష్ పాల్గొన్నారు.



# వివేకానంద ఆశయాలను యువత ఆచరించాలి

## ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

వివేకానందుని ఆశయాలతో యువత జాతి నిర్మాణం కోసం ముందుకు సాగాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.శుక్రవారం స్వామి వివేకానంద జయంతి దినోత్సవం పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టు కే రన్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డీఈవో అబ్దుల్ గని, సీనియర్ కౌన్సిలర్ సుధాకర్, కౌన్సిలర్ సలీం, హనుమంతు, శరణప్ప రమేష్ , జిల్లా స్కూల్ గేమ్ సెక్రెటరీ గొడుగు నర్సింలు డివైస్ ఓ అసిస్టెంట్ సాయినాథ్, సీనియర్ రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు బి నర్సింలు అన్నగారు. వ్యాయామ ఉపాధ్యాయులు రత్నయ్య, బాలరాజు వెంకటప్ప,అనంతసేన రాజశేఖర్ ,వేణు కృష్ణవేణి, రాధిక, శ్రీలత పిఈటిలు మరియు యువకులు విద్యార్థిని విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ సహకరించాలి

## ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి

**ఇటిక్యాల జనవరి 12 (జనం సాక్షి)**

నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ పార్టీలకతీతంగా సహకరించాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జింకల పల్లె, శనగపల్లి, ఉదండాపురం గ్రామాలలో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిలు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహ, ఇటిక్యాల జడ్పిటిసి హనుమంత్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ రంగారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాందేవ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుల రహిత సమాజాన్ని నిర్మించడమే కేవీపీఎస్ లక్ష్యం

## కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డి. మురళి

**వీపనగండ్ల, జనవరి 13 (జనం సాక్షి):**

వీపనగండ్ల మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల దగ్గర శుక్రవారం కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో మహనీయుల మల్టీ కలర్ 2024 క్యాలెండర్‌ను కెవిపిఎస్, కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఎం, అంబెద్కర్ యూత్ నాయకుల చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మురళీ మాట్లాడుతూ..ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూల లక్ష్యాలతో ఏర్పడిన కెవిపిఎస్ సంఘం కుల వివక్ష, అసమానతలపై పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దాని స్థానంలో మనుస్మృతి అమలు చేసే విధంగా ప్రయత్నం చేస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు రక్షించుకొంటూ, రాజ్యాంగ ఫలాల ద్వారా అభివృద్ధి సాధించాలని అన్నారు. దళిత, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేసే విధంగా ఐక్య ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు. భారతదేశం చంద్రునిపై కాళ్ళు మోపే విధంగా ప్రయోగాలు చేస్తున్న ఈ రోజులలో కులం మతం అని విడదీసి ప్రజల మధ్యలో చిచ్చు పెట్టడానికి బిజెపి ప్రభుత్వం చూస్తుందని కానీ కెవిపిఎస్ లక్ష్యం భారతదేశంలో కుల రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యమని, అంటరానితనాన్ని రూపుమాపడమే ధ్యేయంగా కే.వీ.పీ.ఎస్ పోరాటం చేస్తుందని వారన్నారు. దళిత బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా వెనుకబడిన వారిని రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ఆదుకుంటుందని ఆశిస్తున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోదల బీరయ్య యాదవ్, మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎత్తం కృష్ణయ్య, వై.ఎస్.వెంకటయ్య,డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బస్వరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు పాము రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నక్క విష్ణు, నాయకులు గోపి, మద్దిలేటి బిఆర్ఎస్ నాయకులు ముంత శివ యాదవ్,చిన్న రాము, శేఖర్, కురుమయ్య, మద్దిలేటి,అంబెద్కర్ యూత్ సభ్యులు సహాదేవ్, ఒంకార్ కెవిపిఎస్ నాయకులు దయ్యపు వెంకటేష్, రఘు, సిపిఎం పార్టీ ఈశ్వర్, రామన్ గౌడ్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు కుట్రతోనే డిగ్రీ కళాశాల తరలింపు



## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్
## కళాశాల తరలింపును నిరసిస్తూ సీపీఐ కన్నెర్ర

**చేర్యాల జనవరి 12 (జనం సాక్షి):**

చేర్యాలలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను సిద్దిపేటకు తరలించడంలో మాజీ మంత్రి హరీష్ రావు కుట్ర ఉందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ఆరోపించారు. సంక్రాంతి పండుగ సెలవులకు విద్యార్థులు ఇండ్లకు వెళ్లడంతో చేర్యాల మహిళా డిగ్రీ కళాశాలలోని సామాగ్రిని సిద్దిపేటకు తరలిస్తుండడంతో శుక్రవారం హుటాహుటిన సీపీఐ నాయకులు అక్కడికి చేరుకొని కళాశాల స్టాఫ్ ను నిలదీశారు. అనంతరం కళాశాల గేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా సీపీఐ నేత అందె అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల మండల కేంద్రంలో గత 8సంవత్సరాలుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను నిర్వహించి స్వంత భవన నిర్మాణం పేరిట సిద్దిపేటకు తరలించడం సరైనది కాదని అన్నారు. కరీంనగర్, హైదరాబాద్ నుండి వచ్చే అధ్యాపకుల ప్రయాణ సౌకర్యం కోసమే కళాశాలను చేర్యాల నుండి సిద్దిపేటకు తరలిస్తున్నారని ఆరోపించారు. మహిళా డిగ్రీ కళాశాలను చేర్యాల నుండి సిద్దిపేటకు తరలించడంలో మాజీ మంత్రి హరీష్ రావు హస్తం ఉందని, చేర్యాల ప్రాంత అస్తిత్వాన్ని దిగజార్చేందుకు హరీష్ రావు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి కళాశాలను చేర్యాలలోనే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ డివిజన్ నాయకులు వలబోజు నర్సింహా చారి, కొమ్మరాజుల తిరుపతి, కర్రె యాదగిరి, దుబ్బాక సంజీవ్ ఆరేపల్లి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించాలి

- రాజకీయ పార్టీల నేతలు సహకారం అందించాలి
- వనపర్తి జిల్లా అదనపు(రెవేన్యూ) కలెక్టర్ తిరుపతి రావ్

**వనపర్తి బ్యూరో జనవరి 12 (జనంసాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పారదర్శకమైన ఓటరు జాబితా ను రూపొందించడం జరుగుతుందని, రాజకీయ పార్టీల నేతలు సహకారం అందించాలని వనపర్తి జిల్లా అదనపు(రెవేన్యూ) కలెక్టర్ తిరుపతి రావ్ అన్నారు. 18 సంవత్సరములు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేరుకునేందుకు అవగాహన చేస్తున్నామని తెలిపారు. పూర్తి సమాచారం తో కూడిన ఓటరు జాబితా ను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. నకిలి ఓట్లను గుర్తించి ఓటరు జాబితా లో నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు ముందు ఓటర్ పోల్ చిట్టిలను పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, అన్ని జాగ్రత్తలు తీసుకొని నామినేషన్ పత్రాలను సమర్పించాలని, అలాగే ఆయా రాజకీయ పార్టీలు సైతం వారి అభ్యర్థుల నామినేషన్ల సమర్పణ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఒకటికి రెండుసార్లు ముందే తనిఖీ చేసుకొని నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. శుక్రవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలోని సమావేశ మందిరంలో నామినేషన్ల ప్రక్రియ, వ్యయ నిర్వహణ, ఆక్సీలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నామినేషన్ల దాఖలు సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ప్రొఫార్మాలు ఇతర పత్రాల సమర్పనపై జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సవివరంగా తెలియజేశారు. అభ్యర్థులు, అలాగే రాజకీయ పార్టీలు సమర్పించే డిక్లరేషన్లు, ఇతర వివరాలను పార్టీలు వారి అభ్యర్థులకు సంబంధించిన క్రిమినల్ అంటిసిడెంట్స్ ప్రచురణ ఫారాల వివరాలు,సమర్పించాల్సిన సమయాలపై వివరంగా తెలియజేశారు. అంతేకాక మహబూబ్నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం పరిధిలో ఏర్పాటు చేయనున్న ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల వివరాలను తెలియజేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తాం
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి
- మద్ది మేడారం జాతరలో సమీక్ష సమావేశం





**నల్లబెల్లి జనవరి 12 (జనం సాక్షి):**

మద్ది మేడారం జాతరలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం మండలంలోని నాగరాజు పల్లె గ్రామ శివారు మద్ది మేడారంలో సర్పంచ్ గోనె శ్రీదేవి, మద్ది మేడారం ట్రస్ట్ చైర్మన్ చిట్యాల సీతారాంరెడ్డి అధ్యక్షతన జాతర అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జాతరకు వచ్చే భక్తుల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. ఎలక్ట్రిసిటీ, లైట్స్, నీటి వసతులను ముందుగానే సరి చూసుకోవాలన్నారు. డైరెక్షన్ బోర్డ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ జాతర చుట్టుపక్కల ఉన్న భూముల రైతులకు ప్రత్యేక గ్రాంట్ కింద పంట నష్టపరిహారాన్ని అందేలా చూస్తామన్నారు. మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సక్రమంగా జరగడానికి తగిన ఏర్పాట్లను పూర్తి చేస్తామన్నారు. అందుకు జాతర చుట్టుపక్కల రైతులు సహకరించాలని ఆయన కోరారు. ముందుగా మద్ది మేడారం ఆలయ పూజారి దురిశెట్టి సమ్మయ్య కలెక్టర్, ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, డిసిపి రవీందర్, ఏసిపి తిరుమల్, సీఐ కిషన్, ఎస్సై నగేష్, ఎంపీ ఓ ప్రకాష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## భారతదేశ ఆదర్శ మహిళ సావిత్రిబాయి పూలే

**వరంగల్ ఈస్ట్, జనవరి 12 (జనం సాక్షి)**



భారతదేశంలో ఆధునిక భావాల పెంపుదలకు కృషి చేసిన మొదటి మహిళా అధ్యాపకురాలు సావిత్రిబాయి పూలే అని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని స్వారో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో ఏర్పాటుచేసిన మహిళా అధ్యాపకుల సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 19వ శతాబ్దంలో భారత దేశంలో నెలకొన్న సాంప్రదాయక వ్యవస్థపై ఆధునిక భావాలతో కూడిన సామాజిక వ్యవస్థను నెలకొల్పాలని భావించిన సావిత్రిబాయి పూలే గొప్ప ఆదర్శ రాలని ఆయన అన్నారు. అవమానాలు తట్టుకొని నిలబడగలిగిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాలలోని మహిళ అధ్యాపకులు అందరినీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్టర్ సరళ దేవి, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం గ్రామస్థాయిలో అభివృద్ధి పనులు నిర్వహించాలి



**జిల్లా కలెక్టర్ హెచ్.శివలింగయ్య**

**జనగామ బ్యూరో (జనం సాక్షి):**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాలు, ఇంటింటికీ మంచి నీరు 75%, 50%, 50% కంటే తక్కువ వారీగా పూర్తిస్థాయిలో వాటర్ సప్లై నివేదికను గ్రామాల వారీగా ఈ నెల 17న ఎంపీడీవోలు సమర్పించాలని ఆదేశించారు. ఈజిఎస్ లో వర్కర్లకి 100 రోజులు పని కల్పించాలన్నారు. ప్రతీ గ్రామంలో ఒక రోజుకి మినిమం 50 మందిని పనిలోకి తీసుకోవాలన్నారు. వాటికి సంబంధించిన వివరాలన్నింటిని వీక్లీ రిపోర్ట్ ఇవ్వాలన్నారు. పనులన్నింటిని సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 17న మొదటి గ్రామ సభ, 20న రెండో గ్రామ సభ నిర్వహించాలన్నారు. జనవరి 31 వరకు టాక్స్ 100 శాతం చెల్లింపులు జరగాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా 100 శాతం సేకరించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్, మాట్లాడుతూ, ఇంటింటి మరుగుదొడ్ల నిర్మాణం 100 శాతం పూర్తవ్వాలని, సక్రమంగా సర్వే నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ లెవెల్‌లో అన్ని విభాగాల్లో 70% పనులలో పురోగతి సాధించాలన్నారు. ఈ నెల 25లోగా పంచాయతీలు వారి ప్లాన్‌లను అప్లోడ్ చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్లో భాగంగా గ్రామస్థాయిలో ఇంటింటి మరుగుదొడ్ల నిర్మాణం 7 రోజుల్లో పూర్తవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి, సీపీఓ ఇస్మాయిల్, డీఆర్డీవో మొగులప్ప, జిల్లా, మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు, ఎంపీడీవోలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవి

**– హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**వరంగల్ బ్యూరో, జనవరి 12 (జనం సాక్షి)**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా మహిళా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీల విజేతల కు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉంటారని, అయితే ఇలాంటి కార్యక్రమాలు మహిళా ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తాయన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. మహిళా ఉద్యోగులు వేసిన ప్రతి ముగ్గును పరిశీలించి మన సంస్కృతి సాంప్రదాయాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ , అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా ప్రశంసించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, 108, సిపిఓ ఉద్యోగులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐడీవోసి మహిళా ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ నీరజ, వైస్ ప్రెసిడెంట్ మాధవిలత, అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో జీవవైవిధ్య పార్క్ ఏర్పాటుకు సహాకారం

**జాతీయ జీవవైవిధ్య చైర్మన్ అచలేందేర్ రెడ్డి**

**జనగామ బ్యూరో (జనం సాక్షి):**



జనగామ పురపాలక సంఘంలోని ఛైర్పర్సన్ ఛాంబర్లో జనగామ పురపాలక జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ కార్యదర్శి పెర్నే స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భారత ప్రభుత్వం, జీవవైవిధ్య ప్రాధికార సంస్థ చైర్మన్ అచలేందేర్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ సంధ్భంగా జనగామ జీవవైవిధ్య యాజమాన్య కమిటీ నిర్వహించిన అవగాహన కార్యక్రమాలను, జీవవైవిధ్య అవగాహన ర్యాలీ మరియు వైజ్ఞానిక ప్రదర్శన గురించి, అంతరించి పోతున్న వృక్ష జాతుల సంరక్షణ గురించి చేసిన కార్యక్రమాలను సభ్యులు వివరించి చెప్పారు, అలాగే జనగామలో నిర్వహించబోయే జీవవైవిధ్య పార్క్ గురించి, పట్టణంలోని ఒక పార్క్ లో ఔషధ మొక్కల పెంపకం గురించి మరియు హెర్బల్ పార్క్ ల అభివృద్ధి కోసం నిధుల గురించి చైర్మన్ గారికి వివరించి మెమొరాండంను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భగా జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ నుండి మరియు తెలంగాణ జీవవైవిధ్య మండలి నుండి నిధుల కేటాయింపు చేస్తామని, అందుకు తగిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ పురపాలక సంఘం ఇంఛార్జి కమిషనర్ చంద్రమౌళి, తెలంగాణ జీవవైవిధ్య మండలి సైంటిఫిక్ ఆఫీసర్ శిల్పి శర్మ, జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యులు వంకుడోతు అనిత, జీ. కృష్ణ, పానుగంటి ప్రవీణ్ కుమార్, గోపి, మరియు రవి తదితరులు పాల్గొన్నారు.

# పండుగకు పస్తులే..?

**మూడు నెలలుగా వేతనాలు లేవు**

**వివో ఎలా ఉద్యోగుల ఆందోళన**

**దంతాలపల్లి జనవరి 12(జనం సాక్షి)**

డిఆర్డిఏ సెర్పులో ఉద్యోగులుగా పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు గత మూడు నెలలుగా సెప్టెంబర్ ,అక్టోబర్, నవంబర్, డిసెంబర్ గౌరవేతనాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం సంక్రాంతి పండుగ సమీపిస్తుండడంతో పండుగ చేసేది ఎలా అంటూ ఉద్యోగులు మదన పడుతున్నారు. చాలీచాలని వేతనాలతో 20 ఏళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్న ఎప్పటికైనా తమ ఉద్యోగాలను ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేస్తుందన్న ఆశతో విధులు నిర్వహిస్తున్నారు. గత తెలంగాణ ప్రభుత్వం వివోఏ ఉద్యోగులకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన.. మాట నిలబెట్టుకోక తీరని అన్యాయం చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిధులు లేక వేతనాలు మంజూరు చేయడంలో ఇబ్బందులు తలెత్తినట్లు ప్రచారం జరుగుతుంది. ప్రభుత్వ కార్యాలయల్లో పలు కార్యక్రమాల అమలులో, మహిళల అభ్యున్నతికి బ్యాంకు, లింకేజీ శ్రీనిధి సిఐఎఫ్, తదితర రుణాలు ఇప్పిస్తూ మహిళల అభివృద్ధికి తోడ్పడుతూ వివో ఏలు గ్రామస్థాయిలో ప్రధాన భూమిక పోషిస్తున్నారు. వీరికి వారి గ్రామ సంఘాలను బట్టి 3 వేలు గ్రామ సంఘం నుంచి, ప్రభుత్వం నుంచి 5 వేలు గౌరవేతనంగా 8 వేలు ఇస్తున్నారు. కానీ ఈ చిన్నపాటి జీతాలు కూడా నాలుగు నెలలుగా రాకపోవడంతో సంక్రాంతి పండుగను కుటుంబంతో ఎలా జరుపుకోవాలని మదన పడుతున్నారు. 2023 ఏప్రిల్ మే నెలలో నెల రోజులకు పైగా సమ్మె చేపట్టిన... ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించలేదని, కనీసం కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైన తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని , నాలుగు నెలల బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలని వారు కోరుతున్నారు.

వేతనాలు విడుదల చేయాలి. గత మూడు నెలల నుంచి వేతనాలు సకాలంలో రాక డిఆర్డిఏ గ్రామీణ అభివృద్ధి శాఖలో పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ల ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి మూడు నెలల బకాయి వేతనాలు విడుదల చేయాలి.

**చిల్ల నిరంజన్ ముదిరాజ్ వివో ఏల సంఘం జిల్లా కార్యదర్శి.**



## కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన

**వరంగల్ ఈస్ట్, జనవరి 12 (జనం సాక్షి)**

కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం ఖిల వరంగల్ మండలంలోని మామూనూరు గ్రామంలో వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమంలో బాగంగా శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు మరియు మామునూరూ గ్రామ రైతులు పాల్గొని వ్యవసాయ ఉత్పత్తులను సందర్శించారు. ఈ ప్రదర్శనలో డ్రమ్ సీడర్ విత్తన పరికరాన్ని, వివిధ రకాల అదిక దిగుబడిని ఈచు వరి విత్తనాలను మరియు సమీకృత వ్యవసాయ విధానాన్ని రైతులకు ప్రదర్శించారు. డ్రమ్ సీడర్ పద్దతిలో నార్లు పెంచి, నాటు వేసే అవసరం లేదు. కాబట్టి నాటుకు అవసరమైన కూలీల ఖర్చును ఆదా చేయవచ్చు. విత్తన మోతాదును సగానికి సగం తగ్గించవచ్చు. డ్రమ్ సీడర్ పద్ధతిలో విత్తినప్పుడు ఒక చదరపు మీటరుకు ఉండవలసిన మొక్కల సంఖ్య ఖచ్చితంగా ఉండడం వల్ల వరి దిగుబడులు నాటు వేసిన వరికన్నా అధికంగా ఉంటాయి. వర్షాలు ఆలస్యమై, నీరు సకాలంలో అందనపుడు, కాలువల ద్వారా నీటి విడుదల ఆలస్యమైనప్పుడు, ముదురు నార్లతో నాట్లు వేయడం జరుగినప్పుడు, డ్రమ్ సీడర్ పద్ధతి అనువుగా ఉంటుందని, సాళ్ల మధ్యలో యంత్రాలతో అంతరకృషికి వీలుంటుందని, నాటువేసిన వరి కన్న 5–7 రోజులు ముందుగా డ్రమ్ సీడర్‌తో వేసిన వరి కోతకు వస్తుందాని డా. రాజన్న ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రైతులను తెలిపారు. అలాగే వ్యవసాయ విద్యార్థులు తయారు చేసిన వివిధ మోడల్స్ నీ రైతులకు ప్రదర్శించి వాటి ఉపయోగాలను రైతులకు ప్రదర్శించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన్ కేంద్ర శాస్త్రవేత్తలు డా. రాజు, డాక్టర్ సాయికిరణ్, మల్ల రెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, రేగురి లక్ష్మారెడ్డి గారు మమునూరు గ్రామ రైతు కన్వీనర్, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి మాజీ పీసీసీ డైరెక్టర్ గారు, బండి సాంబయ్య కిసాన్ మోర్చా అధ్యక్షుడు, రఘు కుమార్, నరసింహారెడ్డి మరియు రాజు రెడ్డి, ఇతర గ్రామ రైతులు పాల్గొన్నారు.



## అభివృద్ధి చేయడమే నా సంకల్పం

**ఎమ్మెల్యే హరీష్ బాబు**

**కొమురం భీం జనం సాక్షి:**

బెజ్జూర్ మండలం కుంటల మానేపల్లి గ్రామంలో కొమరం భీమ్ స్మారక గ్రామీణ పోటీలను శుక్రవారం ఎమ్మెల్యే హరీష్ బాబు ప్రారంభించారు. భారీ ఎత్తున ప్రజలు బాజా భజంత్రీలతో టపాసులు పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ విజయ్ ఉపసర్పంచ్ అబిమానులు శాలువాతో సత్కరించారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీష్ బాబుమాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా ధ్యేయమని అన్నారు. గతంలో పాల్వాయి పురుషోత్తం రావు పాలన మళ్లీ ప్రజలకు అందిస్తామని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యల గురించి వివరించి మాట్లాడుతూ వాటిని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అందరం కలిసికట్టుగా ఐక్యతతో అభివృద్ధి సాధిద్దామని అన్నారు.ప్రజలని సమస్యల గురించి అడిగి తేలుసుకున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని అన్నారు. తుమ్మల గూడు లో ఏర్పాటు చేసిన వికాసిత్ భారత సంకల్పయాత్రవిడేయే మేబైల్ ప్రారంభించారు ప్రజలతో కలిసి వీక్షించి అనంతరం మాట్లాడుతూ కేద్ర ప్రభుత్వం పథకాల గురించి చేసిన అభివృద్ధి గురించి తెలిపారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కేంద్ర ప్రభుత్వ కాల సూచిక ను అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకులు బిజెపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులతో సిఐ బండారి కుమార్ సమావేశం..

**రైతులు పంటల రక్షణ కొరకు కరెంటుతో కూడిన ఫెన్సింగ్ వేయొద్దు**

**నూగూర్ వెంకటాపురం జనవరి 12(జనం సాక్షి ):-**



ములుగు జిల్లా వెంకటాపురం మండలం శుక్రవారం సిఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీలకు సంబంధించిన సర్పంచుల తో వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ముఖ్యంగా అడవి జంతువుల నుంచి రక్షణ కోసం కొంత మంది రైతులు పంట పొలాలకు కరెంటుతో కూడిన ఫెన్సింగ్ వేయడం జరుగుతుందని ఎవరైనా రైతులు రాత్రి వేళలో వారి పంట పొలాల దగ్గరికి వెళ్లే క్రమంలో అట్టి కరెంటు షాక్ గురై మరణించే అవకాశం ఉందని అన్నారు. ఇటీవల కాలంలో ములుగు మండలంలోని ఒక రైతు రాత్రి వేళలో పంటపొలాలకు వెళుతున్న క్రమంలో కరెంటు ఫెన్సింగ్ షాక్కు గురై మరణించడం జరిగిందని రైతులు ఎవరు కూడా అడవి జంతువుల నుంచి రక్షణ కోసం పంట పొలాలకు కరెంటుతో కూడిన ఫెన్సింగ్ వేయకూడదని అన్నారు.అలా ఎవరైనా చేసినట్లయితే వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకొనబడుతాయని, ఇట్టి విషయాన్ని గ్రామాలలో రైతులందరికీ తెలియజేయ వలసిందిగా గ్రామ సర్పంచులందరినీ సిఐ కోరారు. అదేవిధంగా గ్రామాలలో జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రతి గ్రామ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సహకరించాలని,సిసి కెమెరాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా ఊర్లకు వెళ్ళినట్లయితే వారందరూ కూడా విలువైన వస్తువులను సక్రమంగా భద్రపరుచుకోవాలని మండల ప్రజలను కోరడమైనది. గ్రామాలలో జరిగే కోడి పందాల గురించి పేకాటల గురించి గుడుంబా తయారీ అమ్మకదారుల గురించి గంజాయి వినియోగం అమ్మకం దారుల గురించి వెంకటాపురం పోలీసు వారికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని వెంకటాపురం మండల పరిధిలోని సర్పంచులందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అశోక్ వెంకటాపురం సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంటిపన్నులు సకాలంలో వసూళ్ళు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలి

**నిర్ధేశించి టార్గెట్‌ను అదిగమించాలి**

**అదనపు కలెక్టర్ పర్మార్ పింకేష్ కుమార్**

**జనగామ బ్యూరో (జనం సాక్షి):**

మున్సిపల్ పరిధిలోని 17.18.19.26.28 వార్డులలో నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున, ఇంచార్జి కమీషనర్ చంద్రమౌళిలతో కలిసి అదనపు కలెక్టర్ పర్మార్ పింకేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ వార్డులలో కలియతిరిగి, కాలనీ వాసులను పారిశుధ్య పనులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధులకు సమయానికి హాజరు కావాలని, చెత్త సేకరణంలో తడి, పొడి చెత్తను వేరు వేరుగా చేయాలని సూచించారు. పారిశుధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలన్నారు. విధులు నిర్వహించు సిబ్బందితో చర్చించి దిశనిర్ధేశము చేశారు. వార్డులలో శానిటేషన్ పనులకు సంబందించి ఫిర్యాదుల రిజిష్టరును తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఇంటి పన్ను వసూళ్ళలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు తగిన ప్రణాళికలను సిద్దం చేసుకోవాలన్నారు. వార్డులలో శానిటేషన్ పనులలో ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆయన తెలిపారు. వార్డులలో పారిశుధ్య పనులు నిర్వహణను మరోమారు ఆకస్మికంగా తనిఖీ చేస్తానని తెలిపారు.

# యువకులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం

- డోర్నకల్ ఎస్సై ఝాన్సీ
- హున్యతండా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టి-10 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**డోర్నకల్, జనవరి 11 జనం సాక్షి:**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ (డీజే) ఆధ్వర్యంలో టి–10 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ ఎస్సై ఝాన్సీ హాజరై క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువకులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం అన్నారు. క్రీడలో యువకులు జిల్లా, రాష్ట్ర స్థాయితో పాటు దేశ స్థాయికి క్రీడలు రాణించాలని తెలిపారు. అదేవిధంగా డోర్నకల్ మండల ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ మండల ఉపాధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రథమ బహుమతి 5,116 ద్వితీయ బహుమతి 3,116 మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 1116 రూపాయలతో పాటు ప్రతి బహుమతికి షీల్డ్ ఇవ్వడం జరుగుతుందని, జనవరి 11,12,13 తేదీలలో క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతాయని అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని 15 తారీఖున బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పగిడిపాల వెంకటేశ్వర్లు, హున్యతండా గ్రామం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భూక్యా శ్రీను నాయక్, జాటోత్ లాలు నాయక్ , బానోత్ దేవుసింగ్ నాయక్, భూక్యా రమేష్ నాయక్, ధర్మావత్ రాము, బర్మావత్ రవి, గుగులోత్ విజయ్, గుగులోత్ సుమన్, గుగులోత్ సుధాకర్



క్రీడాకారులు భూక్యా శ్రీకాంత్, బోడ రమేష్, బానోత్ కుమార్ ,భూక్యా సేవాలాల్, భూక్యా రాజా,మూడ్ శ్రీను, ప్రసాద్, పలు జట్ల సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం

**చంద్రుగొండ, జనవరి 12(జనం సాక్షి):**
సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని తిప్పనపల్లి లో జే కేజీ మెమోరియల్, రామి శెట్టి భద్రరావు ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించిన పంచాయతీ స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. పోటీల్లో ప్రథమ బహుమతి మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన డేర్ డెవిల్స్ టీం గెలుచుకోగా ద్వితీయ బహుమతి తిప్పనపల్లికి చెందిన కెప్టెన్ వంశీ అందుకున్నారు. బహుమతులను మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య చేతుల మీదుగా అందజేశారు.



## పట్టభద్రులంతా తప్పకుండా ఎమ్మెల్సీ ఓటు కోసం నమోదు చేసుకోవాలి

**సుజాతనగర్ జనవరి 12 (జనం సాక్షి)**
పట్టబద్రులంతా గతంలో ఓటు హక్కు ఉన్న తప్పకుండా మళ్లీ ఎమ్మెల్సీ ఓటు కోసం ఆన్లైన్ ఆఫ్ లైన్ పోస్టల్ ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని సుజాతనగర్ తహసిల్దార్ గుడి చుట్టూ శిరీష తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం వచ్చే నెల ఆరో తేదీ వరకు ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఆఫ్లైన్ ద్వారా ఎంపీడీవో కార్యాలయంలో అందజేసే వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు చూపించాలన్నారు. డిగ్రీ మేము లేదా ప్రొవిజినల్ సర్టిఫికెట్ ఓటర్ ఐడి పాన్ కార్డ్ పాస్ ఫోటో ఆధార్ కార్డ్ ఫోన్ నెంబర్ ఇమెయిల్ ఐడీలను ద్వారా తమ ఓటు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటు నమోదు కోసం డిగ్రీ 2020 నవంబర్లోపు పూర్తి చేసి ఉండాలన్నారు.



## దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

### ఎమ్మార్పీఎస్ టీఎస్ రాజశేఖర్ ముదిగొండ ఎల్లేష్

**చందంపేట జనవరి 12 జనం సాక్షి:**
తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేయాలని శుక్రవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందనకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్ మాదిగ పాల్గొన్నారు.




## డాక్టర్ ఏఎస్ రావు పరీక్షల్లో జయ విద్యార్థుల ప్రతిభ

**సూర్యాపేట ప్రతినిధి(జనం సాక్షి):**
ఐఐటీ ఫౌండేషన్ కి కొలమానంగా పరిగణించబడుతున్న డాక్టర్ ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ వారు నిర్వహించిన 33వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ మొదటి లెవెల్‌లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు రెండు తెలుగు రాష్ట్రాలలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా 32 ర్యాంకులు సాధించినట్లు జిల్లా కేంద్రంలోని జయ ఒలంపియాడ్ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. శుక్రవారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. 9వ తరగతి నుండి వి.హాసిని, బి.హెూమన, ఎండీ సుఫియాన్, ఆర్ సుహాన్, ఐ.సూర్య తేజస్విని, ఎం.సాత్విక్, వై.విక్రాంత్, సిహెచ్ అక్షయ్, వి.హర్షవర్ధిని, ఎన్.కె. ఇఫ్రాతస్నీమ్, ఎ.వేద అర్హత సాధించినట్లు తెలిపారు. 10వ తరగతి నుండి కె.లక్ష్మీ ప్రసన్న, ఎం.శివ రక్షిత, పి.అనిరుధ్ ఎన్.అషువర్ధన్ రెడ్డి, ఆర్.లలిత్ సాయి, జె.లెనిన్ సాత్విక్, జి.పవన్, ఎం.రితిన్ శెట్టి, సిహెచ్.శివకుమార్, బి.విక్రమ్ రాథోడ్, బి.హర్షవర్ధన్, బి.గిరిష్ రాథోడ్, జి.రామ్ చరణ్, కె.సాయినరేష్, ఆర్.సుజిత్, జి.అభినవ్ రెడ్డి, ఆర్.జితేందర సాయిప్రసాద్, ఎన్.కె.నేహ సాయి, జి.శ్రీనిక, వి.శ్రీవర్ష, పి.అక్షరమైత్రేయి అర్హత సాధించినట్లు చెప్పారు. అర్హత సాధించిన విద్యార్థులను, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే వేసవిలో మంచినీటి సమస్య

# తలెత్తకుండా చూడాలి..!

- మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలి
- ఈ సంక్రాంతి రైతులకు అనుకూలంగా లేదు
- వచ్చే లోక్ సభ ఎన్నికల్లో నా తనయుడు అమిత్ రెడ్డి పోటీలో ఉంటాడు
- నల్గొండ లేదా భువనగిరి నుంచి పోటీ.
- చిట్ చాట్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ బ్యూరో, జనవరి 12(జనం సాక్షి )**
వచ్చే వేసవిలో మంచినీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆ విషయంలో చొరవ చూపాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయం



కార్యాలయంలో నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథకు సంబంధించిన విషయంలో ప్రభుత్వం చొర తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ లో కాంట్రాక్టర్లు చేసిన పనులకు పేమెంట్లు కూడా త్వరగా చెల్లించాలన్నారు. ఈ సంక్రాంతి రైతులకు అనుకూలంగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు లేదని ఏఎంఆర్పికి నీరు రావడంలేదని అన్నారు . ఈ సంవత్సరం ప్రతి పంట కూడా బాగా దెబ్బతిన్నదని అన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో తన కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి నల్గొండ లేక భువనగిరి ఏదో ఒక నియోజకవర్గ నుండి ఎంపీగా పోటీ చేస్తారని అన్నారు. తాను ఎంపీగా పనిచేసినప్పుడు ఉమ్మడి జిల్లాలోని దాదాపుగా అన్ని అసెంబ్లీ తమ పరిధిలోకి వచ్చాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో 14 లోక్ సభ స్థానాలు గెలుస్తామని అనడం సహజము అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థను అయినా చులకనగా చూడరాదని, సీఎం రేవంత్ రెడ్డి శాసనమండలిపై చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి అన్నారు. ఆంధ్రప్రదేశ్ తమిళనాడు లాంటి రాజకీయాలు తెలంగాణలోకి రావద్దని తాను కోరుకుంటున్నానని అన్నారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు చర్యలు సరికావన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక నెల పరిపాలనపై ఇప్పుడే ఏం మాట్లాడలేమని అన్నారు. ఏ ప్రభుత్వమైనా మంచి చేస్తే స్వాగతిస్తామని ఆయన అన్నారు.

## బడి బెల్ట్ అయ్యింది

- మందు బాబులకు అడ్డాగా మారిన బాచ్చువారిగూడెం పాఠశాల
- పాఠశాలకు ఆనుకొని బెల్ట్ షాప్ నిర్వహణ

**అశ్వారావుపేట, జనవరి 12(జనం సాక్షి)**
మండలంలోని బొచ్చువారిగూడెం ప్రభుత్వ పాఠశాలకు అనుకుని బెల్ట్ షాప్ నిర్వహించటంతో పాఠశాలలోని చదువుకునే విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. తరగతి గదుల బయట వరండాలో అసాంఘిక కార్యకలాపాలతో పాటు ముందు బాబులు పిచ్చలవిడిగా వ్యవహరించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. చదువుకుని బడిలు దేవాలయాలు అనుకొని మనం కొందరు మందుబాబులు మాత్రం బెల్ట్ షాపులో మత్తు పానీయాలతో మందు విక్రయించి బడికి బెల్ట్ కి తేడా లేకుండా వ్యవహరిస్తున్నారని అక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి బెల్ట్ షాప్‌ల నిర్వహణపై చర్యలు తీసుకోవాలని అక్కడ ప్రజలు కోరుకుంటున్నారు.

## రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం



### ఎమ్మెల్యే మందుల సామెల్

**మోత్కూరు జనవరి 12 జనంసాక్షి :**
జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మోత్కూర్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలవేసి ,జ్యోతినీ వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం, వివేకానంద స్వామి జయంతి సందర్భంగా అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ప్రకృతి విపత్తు సమయాలలో రెడ్ క్రాస్ చేస్తున్న సేవలు అభినందనీయమని, యువత రెడ్ క్రాస్ సంస్థలో భాగస్వాములై యువసమాజానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా పనిచేస్తున్న రెడ్ క్రాస్ సంస్థకు తన వంతు సహాయం చేస్తానని మాట ఇచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 70 మంది రక్తదాతల నుండి రక్తాన్ని సేకరించి నలగొండ రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రానికి పంపించారు. యాదాద్రి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ రక్తాన్ని ఎక్కడో ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేసేటువంటిది కాదని, ప్రతి మనిషి సంవత్సరంలో మూడుసార్లు రక్తదానం చేయవచ్చని, ఒక యూనిట్ రక్తము మూడు ప్రాణాలు కాపాడవచ్చు అని, అంతేకాకుండా రక్తదానం చేసినటువంటి వాళ్లకి గుండెపోటు లాంటి రుగ్మతలకు దూరంగా ఉంటారని అన్నారు. రెడ్ క్రాస్ సంస్థకు తమ పూర్తి సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యేలు కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ చైర్మన్ సద్ది వెంకటరెడ్డి ,జిల్లా డైరెక్టర్లు పి శ్రీనివాసరెడ్డి, ఎస్ ఎన్ చారి, మోత్కూరు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఓ సత్యనాద్ ,మెట్టు మంగేష్, యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు బీసు మచ్చగిరి, అనిల్ చేపూరి ,ప్రసాద్, అహ్మద్, ఎస్ భాస్కరాచారి, జి ఎల్ ఎన్ రెడ్డి యువసేన ప్రతినిధులు శివ నవీన్, లోడే మహేష్, నవీన్ ,సురేష్, నట్టు,దొండ నవీన్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పి .సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. రామచంద్ర గౌడ్ ,కరుణాకర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని బోధనలు నేటి యువతకు అవసరం

### తాత్కాలిక సుఖాల కోసం తమ శక్తిని కోల్పోవద్దు..ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్

**మణుగూరు,జనవరి 12 (జనం సాక్షి):**
నేటి యువత తాత్కాలిక సుఖాల కోసం తమ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసుకోవద్దని ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవ సెమినార్ లో ఆయన పాల్గొని మాట్లాడారు...ప్రపంచంలో అత్యంత యువశక్తి ఉన్న భారత దేశ అభివృద్ధికి యువత కట్టుబడి ఉండాలని, దాని కోసం వివేకానందుని బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భారతదేశంలో జన్మించి ప్రపంచానికి ఆధ్యాత్మిక మార్గాన్ని చూపించిన మహనీయుడు స్వామి వివేకానందుడు అని కొనియాడారు. యువశక్తిని మేల్కొల్పి లక్ష్యాన్ని చేరేవరకు ఉక్కు సంకల్పంతో ప్రయత్నిస్తే సాధించలేని అంశమే లేదని తన బోధనల ద్వారా తెలుస్తుందని అన్నారు. భారతీయ యువత ఎట్టి పరిస్థితుల్లో కూడా వ్యక్తిత్వాన్ని సంకల్పాన్ని కోల్పోకుండా ఉంటే అనేక విషయాల్లో విజయం సాధించవచ్చని తెలిపారు. భారతదేశంలో వివేకానందుని జన్మ దినోత్సవాన్ని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం స్ఫూర్తి దాయకమన్నారు. వివేకానందుడు చేసిన ఆధ్యాత్మికత ఔన్నత్యం యువతకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ప్రముఖ



వైద్యులు డాక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ... ముఖ్యంగా యువత తమ భవిష్యత్తును నిర్మించే క్రమంలో శ్రమిస్తేనే ఫలితాలను పొందగలరని లేనిపక్షంలో విజయాలు నమోదు చేసుకోలేరని అన్నారు. ప్రతి వ్యక్తి తమ లక్ష్యం నెరవేరేవరకు ఓర్పు, సహనం కనపరచడమే భారతీయ జీవన విధానం అని అన్నారు. నేటి ప్రపంచం ఆధునీకీకరణ తో అనేక చెడు వ్యసనాలకు లోనవుతూ యువత జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. వివేకానందుని బోధనలను ఒక్కసారి ప్రతి విద్యార్థి చదివి తెలుసుకోవాలని తద్వారా తమ జీవితాలను సక్రమంగా మలుచుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అనంతరం రంగోలి, వ్యక్తిత్వ పోటీలు, ఎస్సే రైటింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మణుగూరు అధ్యక్షులు గాజుల పూర్ణ, లయన్ మీరా హుస్సేన్, లియో అడ్వైజర్ గాజుల రమేష్, హైకోర్టు అడ్వకేట్ డి నరసింహారావు, కళాశాల సిబ్బంది , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

- బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేయాలి
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి

**సూర్యాపేట ప్రతినిధి (జనం సాక్షి):**
రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులను వెంటనే రద్దు చేయాలని ఆ దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఐద్వా జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములను తక్షణమే అమలు చేయాలని కోరారు. అభయహస్తం పథకానికి సంబంధించిన డబ్బులు రూ.600 కోట్లు ఎల్ఐసి సంస్థలో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేసి సమ భావన సంఘాలలో ఉన్న సభ్యులకు పంచి పెట్టాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం అభయహస్తం లబ్ధిదారుల బ్యాంకు




వివరాలు తీసుకొని డబ్బులు వారి అకౌంట్‌లలో వేస్తామని చెప్పిందని కానీ డబ్బులు వేయలేదని నూతన ప్రభుత్వం వెంటనే లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేయాలనికోరారు. గత 9 సంవత్సరాల కాలం నుండి అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, పింఛన్లు గత ప్రభుత్వం ఇవ్వలేదని నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలన్నారు. కేరళ తరహాలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యావసర వస్తువులను పేదలందరికీ పంపిణి చేయాలని కోరారు.దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై హత్యలు, అత్యాచారాలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 సంవత్సరంలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు.ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి, మొగిలిచర్ల రుద్రమ్మ, కుంకు ఆదిలక్ష్మి, అండం నారాయణమ్మ, బచ్చలకూరి మంగమ్మ, పిండిగ నాగమణి, షేక్ ఖాజాబీ, దాసరి మంజుల, రమ, ఎలుగూరి లక్ష్మి, మమత, భాగ్యమ్మ, కొప్పుల రజిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సింహాలతో భయందోళన

- జనసంచార ప్రాంతంలో గుంపులు గుంపులుగా శునకాలు
- మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యకి ఫిర్యాదు చేసిన కాలనీవాసులు

**దేవరకొండ జనవరి 12 జనం సాక్షి:**
దేవరకొండ పట్టణంలో వీధి కుక్కలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కాలనీలో వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ దారిన వెళ్తున్న వారిపై దాడులు చేస్తున్నాయి. ఇటీవల జరిగిన కుక్కల దాడులలో పలువురు ఆసుపత్రికి పాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. శుక్రవారం పట్టణంలోని సంతోష్మాత కాలనీలోని షేక్ ఇలియాస్ కూతురు ఆఫీఫా తోయిబా కుక్కల దాడిలో గాయపడింది. ముఖ్యంగా దేవరకొండ పట్టణంలోని మూడు, నాలుగు, పదిహేను వార్డులలోని శాలిబండ, సంతోషిమాత కాలనీ, గాంధీ బజార్ లో కుక్కలు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి. మార్కెట్ నుంచి నిత్యవసర వస్తువులు, తినే వస్తువులు,తీసుకు వెళ్లేటప్పుడు కుక్కలు దాడికి పాల్పడుతున్నాయని, ఒంటరిగా వెళ్లే చిన్నపిల్లల తల్లిదండ్రులు కుక్కల గురించి తీవ్ర భయాందోళనకు







గురవుతున్నారు.దేవరకొండ మున్సిపాలిటీగా మారిన తర్వాత కూడా శునకాలను పట్టుకోని, ఇంజక్షన్లు లేదా శాస్త్ర చికిత్సలు చేయవలసిన నిబంధనలు ఉన్నప్పటికీ మున్సిపల్ శాఖ నుండి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని దేవరకొండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకురి శివ దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యకి ఫిర్యాదు చేశారు. వీధి కుక్కల దాడులు తీవ్రం ముందే కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. వెంటనే కుక్కల నివారణకు చర్యలు తీసుకోని రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు. ఫిర్యాదు చేసిన వారిలో అహ్మద్, ఫయాజ్, జమాల్, రషీద్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.




# బైజూస్ విలువ 1 బిలియన్ డాలర్లే..

## బ్లాక్‌రాక్ అంచనా!

**బెంగళూరు జనం సాక్షి:**

దేశీయ ఎడ్‌టెక్ కంపెనీ బైజూస్ విలువను ఆస్తుల నిర్వహణలో అంతర్జాతీయ అగ్రగామి సంస్థ బ్లాక్‌రాక్ గణనీయంగా తగ్గించి 1 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బైజూస్‌లో తమకున్న వాటాలను లెక్కగడుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు 'టెక్‌క్రంచ్' అనే వెబ్‌సైట్ పేర్కొంది. బైజూస్ అంచనా విలువను బ్లాక్‌రాక్ కుదించడం ఇది తొలిసారేమీ కాదు. గత ఏడాది మార్చి త్రైమాసికంలో సంస్థ విలువను 8.4 బిలియన్ డాలర్లకు కుదిస్తున్నట్లు అమెరికా ఎస్ఈసీకి ఇచ్చిన ఫైలింగ్‌లో పేర్కొంది. అంతకుముందు 2022 డిసెంబర్‌లో 11.5 బిలియన్ డాలర్లకు తగ్గించింది. బైజూస్ ఒక్కో షేరు విలువను బ్లాక్‌రాక్ 2022 ఏప్రిల్‌లో 4,660 డాలర్లుగా అంచనా వేసింది. అదే ఏడాది డిసెంబర్ నాటికి దాన్ని 2,400 డాలర్లకు.. తాజాగా 210 డాలర్లకు కుదించింది. ఈ విషయంపై ఇప్పటి వరకు బ్లాక్‌రాక్‌గానీ, బైజూస్‌గానీ స్పందించలేదు. బైజూస్ అంచనా విలువను బ్లాక్‌రాక్‌తో పాటు ఇతర ప్రముఖ సంస్థలు సైతం తగ్గిస్తూ వస్తున్నాయి. 2023 నవంబర్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన 'ప్రోసస్ ఎన్‌వీ' ఈ ఎడ్‌టెక్ సంస్థ విలువను మూడు బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బైజూస్‌లో ఈ కంపెనీకి 9.7 శాతం వాటాలున్నాయి. అంతకుముందు అమెరికాకు చెందిన బారన్ క్యాపిటల్ సైతం కంపెనీ విలువను 2023 జూన్ నాటికి 11.7 బిలియన్ డాలర్లుగా పేర్కొంది. బైజూస్ 2022 మార్చిలో 800 మిలియన్ డాలర్లు సమీకరించింది. ఆ సమయంలో కంపెనీ విలువను 22 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. దీంతో ఇది దేశంలోనే అత్యంత విలువైన స్టార్టప్‌గా నిలిచింది. క్రమంగా ఆన్‌లైన్ పాఠాలకు ఆదరణ తగ్గడంతో కంపెనీకి ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. లాభాలు వచ్చే పరిస్థితి కనిపించకపోవటంతో ఆయా సంస్థలు కంపెనీ విలువను క్రమంగా తగ్గిస్తూ వస్తున్నాయి.

# ఆరోగ్య బీమా..సులువుగా అర్థమయ్యేలా

పెరుగుతున్న వైద్య పరిస్థితుల నేపథ్యంలో ఆరోగ్య బీమా అవసరం ఎంతో ఉంది. ఎంతోమంది ఈ పాలసీని తీసుకుంటున్నప్పటికీ.. పూర్తిగా అర్థం చేసుకునే వారు కొందరే. తీరా క్లెయిం చేసుకునే సందర్భంలో పాలసీలో ఉండే మినహాయింపులు, ఇతర నిబంధనలు పరిహారం రాకుండా అడ్డుకుంటాయి. ఇలాంటి చిక్కులు ఇక నుంచీ ఉండవు. ఆరోగ్య బీమా పాలసీ తేలిగ్గా అర్థమయ్యేలా స్పష్టమైన సమాచారాన్ని అందించాలని భారతీయ బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) బీమా సంస్థలకు సూచించింది. ఇందులో భాగంగా పాలసీలకు సంబంధించి వినియోగదారుల సమాచార నివేదిక (కస్టమర్ ఇన్ఫర్మేషన్ షీట్- సీఐఎస్)ను జారీ చేయాలని పేర్కొంది. మరి ఏమిటీ సీఐఎస్.. అందులో ఏముంటాయి తెలుసుకుందాం. ఆరోగ్య బీమా పాలసీలో ఉండే మొత్తం సమాచారాన్ని విశ్లేషించడం చాలా కష్టంతో కూడుకున్న పనే. కొన్నిసార్లు సలహాదారులు వివరాలూ చెప్పినా, పాలసీదారులకు అవి అంత గుర్తుండకపోవచ్చు. ఇలాంటి సమస్య రాకుండా సీఐఎస్ తోడ్పడుతుంది. పాలసీ రకం, వేచి ఉండే వ్యవధి, ఉప పరిమితులు, మినహాయింపులు, వేరే సంస్థకు మారేందుకు పోర్టబిలిటీ సూచనలు, క్లెయిం సమర్పణ, క్లెయిం కోసం ఎంత సమయం పడుతుంది, ఫిర్యాదులు చేయడానికి ఎవరిని సంప్రదించాలి ఇలా అన్ని వివరాలూ.. ఈ వినియోగదారుల సమాచార నివేదికలో అందుబాటులో ఉంటాయి. ఇవన్నీ సులభమైన భాషలో, అందరికీ అర్థమయ్యేలా ఉండాలని నియంత్రణ సంస్థ సూచించింది. కొత్త పాలసీ తీసుకునేవారితో పాటు, పాలసీని పునరుద్ధరించుకున్న సందర్భంలో ఈ సీఐఎస్‌ను బీమా సంస్థ పాలసీదారులకు అందించాల్సి ఉంటుంది.




### ఇందులో ప్రధానంగా ఏముంటాయంటే...

నియంత్రణ సంస్థ సూచించిన ప్రకారం.. ఈ సీఐఎస్‌లో ఏముంటాయంటే..

- బీమా సంస్థ అందిస్తున్న పాలసీ పేరు
- పాలసీ సంఖ్య
- బీమా పాలసీ రకం
- బీమా పాలసీ మొత్తం విలువ
- మినహాయింపులు
- వేచి ఉండే సమయం
- ఉప పరిమితులు, సహ చెల్లింపులు, తప్పనిసరి తగ్గింపులు, ఇతర మినహాయింపులు
- క్లెయిం ఎలా చేసుకోవాలి అనే వివరాలు స్పష్టంగా ఉంటాయి.

వీటితోపాటు..

నెట్‌వర్క్ ఆసుపత్రుల వివరాలు, బీమా సంస్థ సహాయ కేంద్రం నంబరు, బ్లాక్‌లిస్టులో ఉన్న ఆసుపత్రులు, ఫిర్యాదు చేసేందుకు ఎవరిని సంప్రదించాలి అనే అంశాలు ఉంటాయి. పాలసీని తీసుకున్న వారు ప్రధానంగా గుర్తుంచుకోవాల్సిన అన్ని వివరాలూ ఈ నివేదికలో అందుబాటులో ఉంటాయి.

### అదనంగా..

పాలసీని ఎప్పుడు పునరుద్ధరించుకోవాలి, ప్రీమియం చెల్లింపు తేదీ, పాలసీ విలువలో మార్పు కోసం చేయాల్సిన పనులు ఇలాంటివన్నీ సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. చాలా సందర్భాల్లో ముందస్తు వ్యాధులున్న వారు చికిత్స చేయించుకున్నప్పుడు బీమా కంపెనీలు పరిహారాన్ని నిరాకరిస్తుంటాయి. ఈ నిబంధన గురించి సరిగ్గా అవగాహన లేకపోవడమే ఇందుకు కారణమవుతుంది. ఈ చిక్కులను నివారించేందుకు పాలసీదారులు పేర్కొన్న ముందస్తు వ్యాధుల గురించిన సమాచారమూ, అవి ఎప్పటి నుంచి బీమా పరిధిలోకి వస్తాయనే అంశాలూ ఈ సీఐఎస్‌లో పేర్కొంటారు. దీంతోపాటు పాలసీని పూర్తి పారదర్శకంగా అందించేందుకు అవసరమైన ఇతర వివరాలనూ బీమా సంస్థ పొందుపర్చవచ్చు.

### ప్రయోజనం ఉంటుందా?

సాధారణంగా ఆరోగ్య బీమా పాలసీ పత్రం చాలా విపులంగానే ఉంటుంది. కానీ, నిబంధనలు, షరతులు, ఇతర వివరాలు సులభంగా అర్థం చేసుకునేలా ఉండవు. బీమా సంస్థలు సరళమైన భాషను వాడకుండా, సాంకేతిక పదాలను ఎక్కువగా వినియోగిస్తాయి. పాలసీదారులకు ఇవి ఒక పట్టాన అర్థం కావు. దీనికి భిన్నంగా కొత్తగా తీసుకొచ్చే సీఐఎస్ వల్ల పాలసీదారులు తమ పాలసీని సులువుగా అర్థం చేసుకునేందుకు వీలవుతుంది. కాబట్టి, పాలసీని మరింత అవగాహనతో తీసుకోవచ్చు. ఆసుపత్రిలో చేరినప్పుడూ దేనికి పరిహారం లభిస్తుంది, వేటికి లభించదు, చేతి నుంచి ఎంత ఖర్చయ్యే అవకాశం ఉందిలాంటివి తేలిగ్గా తెలుసుకోవచ్చు. కాబట్టి, కొత్తగా ఆరోగ్య బీమా పాలసీ తీసుకుంటున్నా, పునరుద్ధరణ చేస్తున్నా.. వినియోగదారుల సమాచార నివేదిక (సీఐఎస్)ను అడగడం మర్చిపోకండి.

## రక్షణ.. పెట్టుబడి ఒకే పాలసీలో

బీమా రక్షణ, పెట్టుబడికి అవకాశాన్ని ఒకే పాలసీలో కల్పిస్తూ కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ సరికొత్త పథకాన్ని తీసుకొచ్చింది. టర్మ్, యూనిట్ ఆధారిత బీమా పాలసీ (యులిప్)లను కలిపి టియులిప్‌ను ప్రారంభించింది. వార్షిక ప్రీమియానికి 100 రెట్ల వరకూ బీమా రక్షణ కల్పించడం ఈ పాలసీ ప్రత్యేకత. అదే సమయంలో ఫండ్లలోనూ మదుపు చేస్తుంది. 10, 11, 12, 13 పాలసీ సంవత్సరాల్లో ప్రీమియం కేటాయింపు ఛార్జీలను రెండు రెట్ల వరకూ వెనక్కి తిరిగి ఇస్తుంది. 11 పాలసీ ఏడాది నుంచి బీమా మోర్టాలిటీ రుసుములో 1 నుంచి 3 రెట్ల వరకూ తిరిగి ఇస్తుంది. ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో పాక్షికంగా డబ్బును వెనక్కి తీసుకునే వీలూ ఉంటుంది. పాలసీదారులు యాక్సిడెంటల్ డెత్ బెనిఫిట్, క్రిటికల్ ఇల్‌నెస్ రైడర్లనూ ఎంపిక చేసుకోవచ్చు. మదుపు చేసేందుకు 8 రకాల ఫండ్లు అందుబాటులో ఉన్నాయి. పాలసీదారుల ఇష్టానుసారం వీటిని ఎంచుకునే వీలు కల్పిస్తుంది.

# ఒప్పో నుంచి రెండు కొత్త ఫోన్లు..

### ధర, ఫీచర్లివే..

చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ ఒప్పో రెండు కొత్త స్మార్ట్‌ఫోన్లను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. ఒప్పో రెనో 11, ఒప్పో రెనో 11 ప్రో పేరుతో వీటిని తీసుకొచ్చింది. జనవరి 25 నుంచి అమ్మకాలు ప్రారంభమవుతాయని కంపెనీ తెలిపింది. 32 ఎంపీ సెల్ఫీ కెమెరా, ఆండ్రాయిడ్ 14తో వస్తున్న ఈ రెండు ఫోన్ ధర, ఫీచర్లపై ఓ లుక్కేయండి. ఒప్పో రెనో 11 స్మార్ట్‌ఫోన్ 6.7 అంగుళాల ఫుల్ హెచ్‌డీం అమోలెడ్ డిస్‌ప్లేతో వస్తోంది. 120హెచ్‌జెడ్ స్క్రీన్ రిఫ్రెష్ రేటు కలిగి ఉంటుంది. ఇందులో మీడియాటెక్ డైమెన్సిటీ 7050 ప్రాసెసర్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 14 ఆధారిత కలర్ ఎస్ 14తో పనిచేస్తుంది. 5,000ఎంహెచ్ బ్యాటరీ, 67వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం ఉంది. కెమెరాల విషయానికొస్తే.. ఇందులో 50 ఎంపీ ప్రధాన కెమెరా, 32ఎంపీ టెలీ ఫొటో లెన్స్ ఇచ్చారు. సెల్ఫీ కోసం ముందు భాగంలో 32 ఎంపీ కెమెరా అమర్చారు. ఈ ఫోన్ రెండు వేరియంట్లలో అందుబాటులో రానుంది. 8జీబీం128జీబీ వేరియంట్ ధర



రూ.29,999గా కంపెనీ నిర్ణయించింది. 8జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.31,999గా పేర్కొంది. వేవ్ గ్రీన్, రాక్ గ్రే రంగుల్లో లభిస్తుంది. ఒప్పో రెనో 11 5జీలో ఉన్న డిస్‌ప్లే, కెమెరానే ఒప్పో రెనో 11 ప్రోలోనూ ఉన్నాయి. ఇందులో మీడియాటెక్ డైమెన్సిటీ 8200 ప్రాసెసర్‌ను అమర్చారు. 4,600ఎంహెచ్ బ్యాటరీ, 80వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం ఉంది. కేవలం 10 నిమిషాల్లో 45శాతం ఛార్జి అవుతుందని కంపెనీ తెలిపింది. ఈ ఫోన్ 12జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.39,999గా కంపెనీ నిర్ణయించింది. పెరల్ వైట్, రాక్ గ్రే రంగుల్లో దీన్ని తీసుకొచ్చారు. జనవరి 25 నుంచి ఫ్లిప్‌కార్ట్, ఒప్పో వెబ్‌సైట్లతో పాటు ఇతర రిటైల్ స్టోర్లలో కొనుగోలు చేయొచ్చని పేర్కొంది. ఎస్‌బీఐ, ఐసీఐసీఐ, వన్ కార్డ్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా క్రెడిట్ కార్డు, ఈఎంఐ సదుపాయంతో కొనుగోలు చేసిన వారికి రూ.4,000 డిస్కౌంట్ అందించనుంది. పాత ఫోన్ ఎక్స్‌ఛేంజ్ ద్వారా అదనపు డిస్కౌంట్ పొందొచ్చని పేర్కొంది.

## ఆడిబుల్‌లో 5% ఉద్యోగాల కోత..

### వారంలో అమెజాన్ మూడో విడత తొలగింపులు

**వాషింగ్టన్ జనం సాక్షి:**

అమెజాన్ యాజమాన్యంలోని ఆడియోబుక్, పాడ్‌కాస్ట్ సంస్థ ఆడిబుల్ అయిదు శాతానికి పైగా ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది. దీంతో వారం వ్యవధిలో అమెజాన్ మూడో విడత ఉద్యోగాల కోత ప్రకటించింది. కంపెనీ అనేక సవాళ్లు ఎదుర్కొంటోందని ఆడిబుల్ సీఈఓ బాబ్ కారిగన్ తెలిపారు. భవిష్యత్తులో తమ యూజర్లకు మెరుగైన సేవలు అందించాలంటే.. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పడం లేదన్నారు. సిబ్బందిని తొలగించడం ఇష్టం లేకపోయినప్పటికీ.. కంపెనీ సామర్థ్యాన్ని మెరుగుపర్చడం కోసం తప్పదని ఉద్యోగులకు రాసిన లేఖలో బాబ్ తెలిపారు. అప్పుడే యూజర్లకు నిరంతరాయ సేవలను అందించగలమని చెప్పారు. అయితే, తొలగింపుల సంఖ్యను మాత్రం కంపెనీ కచ్చితంగా వెల్లడించలేదు. ప్రైమ్ వీడియో, ఎంజీఎం స్టూడియో, ట్విచ్‌లోనూ ఈ వారంలోనే అమెజాన్ ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. వ్యయ నియంత్రణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఆడియోబుక్స్, పాడ్‌కాస్ట్‌ల పంపిణీ, ప్రొడక్షన్‌లో అగ్రగామిగా ఉన్న ఆడిబుల్‌ను 2008లో 300 మిలియన్ డాలర్లకు అమెజాన్ కొనుగోలు చేసింది. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ఆయన సతీమణి మిషెల్ ఒబామా కలిసి స్థాపించిన 'హయ్యర్ గ్రౌండ్ ప్రొడక్షన్స్'తో ఈ సంస్థ దీర్ఘకాల ఒప్పందం కుదుర్చుకొంది. వినూత్న కంటెంట్‌ను అందిస్తూ మంచి ఆదరణ పొందింది.

# జాతీయం అంతర్జాతీయం

# యెమెన్‌లో 16 చోట్ల 60 లక్ష్యాలపై గురి

### అమెరికా వాయుసేన ప్రకటన



అమెరికా సంకీర్ణ దళాలు యెమెన్‌లో గురువారం 16 ప్రాంతాల్లో 60 లక్ష్యాలపై దాడులు చేశాయి. వీటిల్లో హౌతీ కమాండ్ సెంటర్లు, ఆయుధ డిపోలు, లాంచింగ్ వాహనాలు, ఉత్పత్తి కేంద్రాలు, ఎయిర్ డిఫెన్స్ రాడార్ వ్యవస్థలు ఉన్నాయని అమెరికా వాయుసేన తెలిపింది. ఈ దాడుల కోసం 100 గైడెడ్ ఆయుధాలు ఉపయోగించారు. 'ఇరాన్ అండతో రెచ్చిపోయే సాయుధ గ్రూపుల నుంచి మధ్యప్రాశ్చ్యంలోని మిత్రులను రక్షించడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రాంతీయ భద్రత, స్థిరత్వానికి హౌతీలు ముప్పుగా మారారు" అని లెఫ్టినెంట్ జనరల్ అలెక్స్ గ్రెంక్విచ్ తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున కూడా యెమెన్‌లో పేలుళ్లు వినిపించినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

### ఇజ్రాయెల్ నౌకలపై దాడులు ఆగవు..

యెమెన్‌పై చేసిన దాడులు మూర?పు చర్యగా అమెరికా, యూకే త్వరలోనే తెలుసుకుంటాయని హౌతీ నాయకుడు మహమ్మద్ అల్-బుఖైతీ పేర్కొన్నారు. "యెమెన్‌పై యుద్ధం మొదలుపెట్టి అమెరికా, బ్రిటన్ పెద్ద తప్పు చేశాయి. గతానుభవాల నుంచి వారు ఎటవంటి పాఠాలు నేర్చుకోలేదు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరి ఎదుట రెండు ఆప్షన్లు ఉన్నాయి. నరమేధం జరిపే వారి పక్షాన నిలొవచ్చు.. లేదా బాధితుల వైపు ఉండొచ్చు" అని 'ఎక్స్ 'లో వెల్లడించారు. మరోవైపు.. హౌతీ మంత్రి హుస్సేన్ అల్ ఎజ్జి మాట్లాడుతూ ఇజ్రాయెల్‌కు సంబంధించిన నౌకలపై దాడులు ఏమాత్రం ఆగవని ప్రకటించారు. అమెరికా, బ్రిటన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

### హౌతీలపై అమెరికా తొలి ప్రతీకార దాడి

సంకీర్ణ కూటమి కూడా ఈ దాడులపై స్పందించింది. ఆస్ట్రేలియా, బహ్రెయిన్, కెనడా, డెన్మార్క్, జర్మనీ, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, యూకే, అమెరికా దేశాలు సంయుక్త ప్రకటన జారీ చేశాయి. అంతర్జాతీయ నౌకా మార్గంపై దాడులు చేసే సామర్థ్యాన్ని అంతం చేయాలనే ఉద్దేశంతోనే నిర్ణీత లక్ష్యాలను పేల్చేశామని పేర్కొన్నాయి. ఎర్ర సముద్రంలో శాంతి నెలకొల్పడమే తమ ఉద్దేశమని వెల్లడించాయి. తాజా పరిణామాలపై సౌదీ అరేబియా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా, యూకే దాడులపై ఐరాస భద్రతా మండలిలో చర్చించాలని రష్యా అభిప్రాయపడింది. ఈ మేరకు అత్యవసర మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరింది. ఈ విషయాన్ని టాస్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. యెమెన్‌పై దాడిని నిరసిస్తూ అమెరికా అధ్యక్ష భవనం ఎదుట ఆందోళనలు మొదలయ్యాయి. వీటిని కోడ్‌పింగ్, ది ఆన్సర్ సంస్థలు చేపట్టాయి. 'యెమన్‌ను వదిలేయండి' అంటూ ఆందోళనకారులు నినాదాలు చేశారు.

### అంతర్జాతీయ వాణిజ్యంపై పెనుప్రభావం..

ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరడంతో అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఇప్పటి వరకు 27 నౌకలపై హౌతీలు దాడులు చేశారు. ఫలితంగా ప్రపంచంలోని అతిపెద్ద షిప్పింగ్ కంపెనీలు ఈ మార్గాన్ని వీడుతున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా తన బెర్లిన్ ప్లాంట్‌లో ఉత్పత్తిని నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. దాడుల కారణంగా పంపిణీ వ్యవస్థలో తలెత్తిన ఇబ్బందులతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొంది. జనవరి 29 నుంచి ఫిబ్రవరి 11 వరకు ఉత్పత్తిని నిలిపివేస్తామని చెప్పింది. ఈ ఫ్యాక్టరీలో ఏటా 2.5 లక్షల వాహనాలను తయారు చేస్తారు.




## సీఈసీ, ఈసీ నియామకాల చట్టంపై కేంద్రానికి సుప్రీం నోటీసులు

**ఢిల్లీ జనం సాక్షి:**

ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకం, వారి సర్వీసు నిబంధనలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ చట్టాన్ని కొట్టేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను విచారించేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం అంగీకరించింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్‌లోగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. పాత చట్టం ప్రకారం సీఈసీ, ఈసీలను ప్రభుత్వ సిఫారసుల మేరకు రాష్ట్రపతి నియమించే వారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన చట్టం ప్రకారం ఇక నుంచి ఈ బాధ్యతలను సెర్చ్, ఎంపిక కమిటీలు నిర్వహించనున్నాయి. అయితే, కొత్త చట్టం ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నియంత్రించేలా ఉందనే విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై స్టే విధించాలని కాంగ్రెస్ నేత జయ ఠాకూర్, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాది గోపాల్ సింగ్ సహా పలువురు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. శుక్రవారం వీటిపై విచారణ జరిపిన న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వం వాదనలు వినకుండా స్టే విధించలేమని పిటిషనర్లకు స్పష్టం చేసింది.

## సీతారాముల వేషధారణలో ఇండిగో సిబ్బంది



అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జనవరి 22న జరిగే కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి ప్రముఖులు హాజరుకానున్నారు. ఇందులో భాగంగా అయోధ్యలోని మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయానికి అహ్మదాబాద్ నుంచి ఇండిగో సంస్థ తన తొలి విమానాన్ని గురువారం ప్రారంభించింది. ఈ కార్యక్రమం సందర్భంగా ఇండిగో సిబ్బంది సీతారామ లక్ష్మణ వేషధారణలో విచ్చేసిన వీడియో ఒకటి వైరల్‌గా మారింది. అహ్మదాబాద్- అయోధ్యల మధ్య వారానికి మూడు రోజుల చొప్పున ఇండిగో విమానం నడపనుంది. గురువారం ఈ విమానాన్ని లఖ్‌నవూ నుంచి వర్చువల్‌గా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రారంభించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ క్రమంలో ఇండిగో సిబ్బంది శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడి వేషధారణలో దర్శనమిచ్చారు. బోర్డింగ్ అనౌన్స్‌మెంట్ చేయడంతో పాటు విమానం ఎక్కేందుకు వచ్చిన ప్రయాణికులను ఆహ్వానించారు. పక్కన హనుమంతుడి వేషధారణలో మరో ఉద్యోగి మోకాలిపై నిల్చొని కనిపించారు. ఇండిగో సిబ్బంది చేపట్టిన ఈ చర్యను అక్కడున్న ప్రయాణికులు కొనియాడారు.

## అమెజాన్ అడవుల్లో అతి పురాతన నగరం వెలుగులోకి..!

2000 సంవత్సరాల క్రితం అత్యంత రద్దీ ప్రాంతంగా ఉండి.. ఆ తర్వాత మరుగునపడిన ఓ పురాతన నగరాన్ని శాస్త్రవేత్తలు అమెజాన్ అడవుల్లో ఇటీవల కనిపెట్టారు. పురాతత్వ శాస్త్రవేత్తలు ఈక్వెడార్‌లో దీనిని గుర్తించినట్లు ది జర్నల్ సైన్స్ పత్రిక పేర్కొంది. ఇరవైఏళ్ల క్రితం ఇక్కడ మట్టిదిబ్బలు, పూడుకుపోయిన రోడ్లను స్టీఫెన్ రోస్టెన్ అనే శాస్త్రవేత్త గుర్తించారు. కాకపోతే అక్కడ నగరం ఉంటుందని ఊహించలేదు. 2015లో లేజర్ సాంకేతికతతో ఈ ప్రాంతాన్ని విశ్లేషించారు. ఆ ఫలితాలను తాజాగా ప్రచురించారు. ఒకప్పుడు ఇక్కడ రోడ్లను కలుపుతూ జనావాసాల నెట్‌వర్క్ ఉన్నట్లు గుర్తించారు. 500 బీసీ నుంచి 300-600 ఏడీ వరకు ఉపానో ప్రజలు ఇక్కడ జీవించినట్లు భావిస్తున్నారు. స్థానిక మట్టి దిబ్బలపై 6,000 ఇళ్లు, భవనాలు నిర్మించగా.. చుట్టూ వ్యవసాయ క్షేత్రాలుండేవని చెబుతున్నారు. ఈ ప్రాంతంలో రోడ్లు 33 అడుగుల వెడల్పుతో.. దాదాపు 20 కిలోమీటర్ల పొడవు ఉన్నట్లు ఆధారాలున్నాయి. కనీసం 10,000 నుంచి 30,000 మంది ఇక్కడ నివసించేవారని ఆంటోనే డోరిసన్ అనే శాస్త్రవేత్త అంచనా వేశారు. ఇక్కడ మొత్తం ఐదు సెటిల్మెంట్లు ఉండవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇళ్లను చెక్కతో నిర్మించారని పేర్కొన్నారు. వీటిలో నిప్పు ఉంచడానికి ప్రత్యేక ప్రదేశాలు, రంధ్రాలను



గుర్తించారు. దాదాపు 1,000 ఏళ్ల క్రితం ఈ నగరం అదృశ్యమైనట్లు భావిస్తున్నారు.

# నైపుణ్యమే ఉపాధికి ఊతం

**రూ.20 కోట్లతో నిర్మించిన సీఐటీడీ విస్తరణ కేంద్రం అతి త్వరలో ప్రారంభం**

**సీఐటీడీ విస్తరణ కేంద్రాన్ని సందర్శించిన బండి సంజయ్**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి)** :కరీంనగర్ లో సీఐటీడీ (సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్) విస్తరణ భవన నిర్మాణం పూర్తయ్యింది. కేంద్ర ప్రభుత్వం ఈ భవన నిర్మాణం కోసం రూ.20 కోట్ల 40 లక్షలను విడుదల చేసింది. ఆయా నిధులతో భవన నిర్మాణంతోపాటు తరగతి గదులకు అవసరమైన కంప్యూటర్లు, ఫర్నీచర్ తోపాటు వర్క్ షాపుకు అవసరమైన యంత్రాలను సమకూర్చారు. కరీంనగర్ లోని ఉజ్వల పార్క్ సమీపంలోని పాత శాతవాహన యూనివర్శిటీ క్యాంపస్ స్థలంలో ఏర్పాటు చేసిన సీఐటీడీ విస్తరణ కేంద్రాన్ని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ శుక్రవారం రోజు మధ్యాహ్నం సందర్శించారు. కేంద్రం నిర్వాహకులతో కలిసి భవన నిర్మాణాన్ని తరగతి గదులను, కొత్తగా సమకూర్చిన కంప్యూటర్లు, ఫర్నీచర్ ను పరిశీలించారు. వర్క్ షాప్ గదులను సందర్శించారు. అధికారులతో సమావేశమై ఎప్పుడు అడ్మిషన్లు ఎప్పటి నుండి స్టార్ట్ చేస్తున్నారని ఏయే కోర్సులను ప్రవేశపెడుతున్నారనే అంశంపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కరీంనగర్ లో సీఐటీడీ విస్తరణ కేంద్ర ఏర్పాటు కోసం రూ.20 కోట్ల 40 లక్షలను వెచ్చించిందని తెలిపారు. భవన నిర్మాణం పూర్తి కావడంతోపాటు అన్ని సదుపాయాలను సమకూర్చిందన్నారు. అతి త్వరలోనే తరగతులు ప్రారంభం కానున్నాయన్నారు. డిగ్రీ, ఇంజనీర్, డిప్లొమా, ఐటీఐ విద్యార్థులు ఉపాధి, ఉద్యోగాలకు అవసరమైన కోర్సులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయా కోర్సుల ద్వారా నైపుణ్యత సాధించి ఉద్యోగాల్లో చేరవచ్చన్నారు. ఆయా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు అనేక సంస్థలు ప్లేస్ మెంట్ కల్పించే అవకాశాలున్నాయన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్



**లింగంపేట్(జనంసాక్షి):**ఎన్నికల ముందు నియోజక వర్గ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ మాట నిలబెట్టు కుంటున్నారని శుక్రవారం లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మహమ్మద్ సాజీత్ ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ ఎమ్మెల్యేగా అయి నెలరోజులు గడవక ముందే నియోజకవర్గ అబివృద్ధికి 10 కోట్ల నిధులు మంజూరు చేయించడం చాల గొప్ప విషయమన్నారు. గత పాలకుల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధిలో వెనక బడిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిసహకారంతో ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు 10 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు కొరకు కృషి చేసిన దమ్మున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ అని కొని యడారు. నిధులు మంజురికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ కు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



**ఎడపల్లి(జనంసాక్షి) :** మండలంలోని ఎడపల్లి జాన్కంపేట్ గ్రామాలలో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ఆయేషా వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఆయేషా ఫాతిమా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొనేందుకు మహిళలు అధిక సంఖ్యలో వచ్చారు. ముగ్గుల పోటీలు అనంతరం విజేతలకు అయేషా ఫాతిమా చేతుల మీదుగా బహుమతులను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు ప్రతీ సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు. అయేషా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నానని భవిష్యత్తులో కూడా బోధన్ నియోజకవర్గ ప్రజలకు చేరువలో ఉంటూ వారి అభివృద్ధి కోసం వెన్నంటే ఉంటానని అయేషా ఫాతిమా స్పష్టం చేశారు. సర్పంచ్ ఆకుల మాధవి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్, ఎంపీటీసీలు బద్దోల్ల పద్మ, వనజ నాగరాజు, గుంజరి మనిషా రెడ్డి, మంద సంజీవ్, కోడెల లక్ష్మి,చిట్టి, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు నారాయణ విద్యార్థులు

**జనంసాక్షి (ఆర్మూర్):**
నారాయణ పాఠశాలలో ఎనిమిదో తరగతికి చెందిన శ్రీశ్రుత, శృతికా అనే ఇద్దరు విద్యార్థి నులు రాష్ట్రస్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎంపికయ్యారని పీఈటీ రజిత, మోహన్ లు తెలిపారు. ఈనెల 15 నుంచి ఆసిఫాబాద్ లో జరిగే హ్యాండ్బాల్ పోటీల్లో పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. వీరిని జి.ఎం.గోపాల్ రెడ్డి , ఏ.జి.ఎం.శివాజీ, ప్రధానోపాధ్యాయులు రజని కుమారి, మరియు ఉపాధ్యాయులు అభినందించారు. దీనికి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## నకిలీ గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలతో మోసం చేసిన మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి



**భీంగల్ ప్రతినిధి(జనంసాక్షి):**బిఆరెస్ మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గృహనిర్మాణ శాఖ మంత్రిగా ఉండి బాల్కొండ నియోజకవర్గంలో ఒక్కరికి కూడా ఇండ్లు నిర్మించి ఇవ్వలేదని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులు గడవక ముందే బిఆరెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరే స్వామి, భీంగల్ పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య అన్నారు. గురువారం భీంగల్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోదిరే స్వామి, జేజే నర్సయ్య మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలో గృహలక్ష్మి పేరుతో నకిలీ ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చి మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ఓట్లు దండుకున్నడని,పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క అభివృద్ధి పనులు చేయకుండా,ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గెలిచి నెల రోజులు గడవక ముందే ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి రోడ్లపై తీసుకొచ్చి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తే సహించేది లేదని అన్నారు.రాబోయే రోజుల్లో తప్పకుండా ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఐదు లక్షలు మంజూరు ఇస్తామని అన్నారు.గత పది సంవత్సరాల నుండి బిఆరెస్ నాయకులు ఎవరైతే ఊర్లలో అక్రమంగా ప్రజాధనాన్ని దోచుకు తిన్నారో, పేద ప్రజలకు అందవలసిన ప్రభుత్వ పథకాలను, తమ ఇష్టారాజ్యంగా తమ సొంతవారికి ఇప్పించుకున్నారో అలాంటి వారి లెక్కలన్నీ బయటకు తీసి, తిన్న సొమ్ములన్నీ కక్కించి వారికి తగిన శిక్ష పడేలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్,అనంత్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న,సన్నకారు రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రుణాలు

**మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని, (జనంసాక్షి) :** సన్న, చిన్నకారు రైతులకు సహకార సంఘం ద్వారా రుణాలు అందజేస్తూ ఆర్థికంగా అండగా ఉంటున్నామని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పలువురు రైతులకు రూ.12 లక్షలు దీర్ఘకాలిక రుణాల కింద మంజూరు కాగా, ఇట్టి చెక్కులను సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార సంఘం యందు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన రైతులందరికి రుణాలు మంజూరు చేస్తూ ఆర్థికంగా ఆసరా కల్పిస్తున్నామని తెలిపారు. దీర్ఘకాలిక రుణం కింద గుంజపడుగు గ్రామానికి చెందిన ఊదరి లక్ష్మికి రూ.4లక్షలు, దుబ్బపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి అంజయ్యకు రూ.4లక్షలు, గుమ్మడి సురేందర్ కు రూ.4లక్షలు మంజూరు కాగా, చెక్కులను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పెద్దిరాజు ప్రభాకర్, దేవళ్ల విజయ్ కుమార్, ఎంపీటీసీ గుమ్మడి సత్యవతి-రాజయ్య, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మహమ్మద్ షానవాజ్ నియామకం

**నియామక పత్రాన్ని అందజేసిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్.**

**నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్**



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** కరీంనగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బొమ్మకల్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ షానవాజ్ ను నియమి స్తూ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడాల రాహుల్ జారీ చేసిన నియామక పత్రాన్ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ షాన వాజ్ కి అందజేయడం జరిగింది. తనకు కరీంనగర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పదవి ఇవ్వడం పట్ల మహమ్మద్ షాన్వాజ్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ కి, పీసీసీ అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు కి, అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ కి ఇతర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా యూత్ కాంగ్రెస్ పక్షాన ప్రజలతో మమేకమై యువత సమస్యలను పరిష్కరించడం పట్ల నా బాధ్యతను నిర్వర్తిస్తానని షానవాజ్ తెలియజేసినారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):**కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసిన అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... పలు రాష్ట్రాలకు ఇంఛార్జిగా, ఇందిరమ్మ వారసురాలిగా ఈ దేశ ప్రజల మన్ననలు చూరగొన్న ప్రియాంక గాంధీ రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి పదవిలో కూర్చోబెడుతారని వారికి ఆభగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్రొద్దిన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జీడి రమేష్, తమ్మడి ఎజ్రా, మ్యాకల నర్సయ్య, పెద్దిగారి తిరుపతి, జ్యోతిరెడ్డి, మహమ్మద్ భారీ, బషీర్, మంది మహేష్, సలిమొద్దిన్, మాసుం భాయ్, వంగల విద్యా సాగర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, షానవాజ్, నదీమ్, ముదిగొండ మనోహర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించిన సెస్ డైరెక్టర్



**ముస్తాబాద్ జనవరి 12 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ఆధ్వర్యంలో రెండు నూతన ట్రాన్స్ఫర్ ను ప్రారంభించిన జడ్పిటిసి గుండం నరసయ్య తో కలిసి రెండు నూతన ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించారు. అంజిరెడ్డి మాట్లాడుతూ రైతులకు కరెంటు సమస్య రాకుండా చూస్తానన్నారు. గ్రామాలలో రైతులకు కరెంటు సమస్యలు ఉంటే నేరుగా సెస్ కార్యాలయంలో తెలుపాలని అన్నారు. వెంటనే సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్,కొత్తపల్లి నారాయణ, వకీలుద్దీన్, తాడేపు సురేష్, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఈసీ, ఈసీ నియామకాల చట్టంపై కేంద్రానికి సుప్రీం నోటీసులు

ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్లోగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. పాత చట్టం ప్రకారం సీఈసీ, ఈసీలను ప్రభుత్వ సిఫారసుల మేరకు రాష్ట్రపతి నియమించే వారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన చట్టం ప్రకారం ఇక నుంచి ఈ బాధ్యతలను సెర్చ్, ఎంపిక కమిటీలు నిర్వహించనున్నాయి. అయితే, కొత్త చట్టం ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నియంత్రించేలా ఉందనే విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై స్టే విధించాలని కాంగ్రెస్ నేత జయ ఠాకూర్, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాది గోపాల్ సింగ్ సహా పలువురు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. శుక్రవారం వీటిపై విచారణ జరిపిన న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వం వాదనలు వినకుండా స్టే విధించలేమని పిటిషనర్లకు స్పష్టం చేసింది.

## 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ప్రారంభ వేదిక మార్పు

ప్రైవేటు గ్రౌండ్ నుంచి యాత్ర ప్రారంభం కానుంది. వేదిక మార్పుపై పీసీసీ అధ్యక్షుడు కె.మేఘచంద్ర స్పందించారు. ఇంఫాల్లోని హప్టా కాంగ్జెబుంగ్ నుంచి యాత్ర చేసేందుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాహుల్ యాత్రకు అనుమతి కోరుతూ రెండు రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులు సీఎం బీరేన్సింగ్ను కలిశారు. రాష్ట్రంలో శాంతి భద్రతల దృష్ట్యా అనుమతి ఇవ్వలేమని ఆయన వారికి స్పష్టం చేశారు. అనూహ్యంగా అదే రోజు రాత్రి అనుమతులిస్తూ.. ఇంఫాల్ జిల్లా మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, ఈ కార్యక్రమంలో పాల్గొనే వారి సంఖ్యపైనా పరిమితులు విధించడంతో పార్టీ వర్గాలు మరోసారి సీఎస్, డీజీపీని కలిశాయి. అనంతరం వెయ్యి మంది పాల్గొనేందుకు అనుమతిస్తూ వేదికను మార్చుకోవాలని గురువారం రాత్రి సూచించారు. దీంతో తౌబాల్ నుంచి యాత్రను ప్రారంభించాలని పార్టీ వర్గాలు నిర్ణయించాయి. భారత్ జోడో న్యాయ్ యాత్ర.. ఈ నెల 14న మణిపుర్లో మొదలై మార్చి 30న ముంబయిలో ముగుస్తుంది. 66 రోజుల పాటు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల మీదుగా దాదాపు 6,713 కిలోమీటర్ల మేర కొనసాగనుంది.

# క్రీడాలతో విద్యార్థులకు మానసికోల్లాసం



**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ జనవరి 12 (జనంసాక్షి)** చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు కూడా ఉండాలనిక్రీడాలతో విద్యార్థులకు మానసికోల్లాసం కలుగుతుందని ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రజ్ పల్లి లో రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ పోటీలను ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సంఘ స్వామి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అలిశెట్టి ప్రభాకర్, స్వామి వివేకానంద చిత్రాపాటలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలిశెట్టి ప్రభాకర్ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు.. క్రీడల వల్ల మానసిక ఉల్లాషంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు. చదువుతో పాటు క్రీడలూ విద్యార్థులకు అవసరమని అన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదువులకే పరిమితం చేయకుండా క్రీడల్లోనూ ప్రోత్సహించాలన్నారు.. అందరి సహకారంతో రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి లో వాలీబాల్,క్రికెట్,కబడ్డీ,ఖోఖో,పోటీలను నిర్వహించు కుందాం అన్నారు. .చదువుతోపాటు క్రీడల్లో రాణించే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల్లో రాణించి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు.

### దేశానికి గ్రామాలే పట్టు కొమ్మలు

**వేములవాడ/వేములవాడ రూరల్ (జనంసాక్షి):**దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రూరల్ మండలంలోని వెంకటంపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ తో పాటు , అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు,దేశాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయలు సంక్షేమ పథకాలు అమలుకు, ప్రభుత్వానికి ప్రజలు మధ్యలో వారిదిగా ఉంటాయి అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజానీకానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో చెప్పినట్టుగానే ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని గుర్తు చేశారు.. మిగతా గ్యారంటీలను వంద రోజుల్లో తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు..



## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**ఎల్లారెడ్డి(జనంసాక్షి):**ఎల్లారెడ్డి మండలంలోని వేలుట్ల పేట గ్రామంలోకి అటవీ ప్రాంతంలో వెలసిన రాజరాజేశ్వరా స్వామి ఆలయ నిర్మాణానికి వెళ్లుట్ల పేట గ్రామానికి చెందిన అమెరికాలో ఉంటున్న (యన్ ఆర్ ఐ )సాఫ్ట్వేర్ ఉద్యోగి వరాల శ్రావణ్ కుమార్. శుక్ర వారం రోజు గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా మూడు లక్షలు విరాళం ఆలయ కమిటీకి అందజేశారు అలాగే వరాల నరేందర్ 3 లక్షల రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మల్లికార్జున స్వామి గౌరి శెట్టి కిషన్ సెట్ బంధం భూమయ్య సెట్ గంట సాయిలు గోష్కె గణపతి కొర్వి ఏలప్ప కొయ్యల రజాగౌడ్ ఓట్ల భాస్కర్ కరి చెవుల రాజు పెంట అంజయ్య గాండ్ల నారాయణ కారెల్ వెంకబోయి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హిమాలయాలను అధిరోహించిన ఎల్లారెడ్డి వాసి సమీర్

ఎల్లారెడ్డి (జనంసాక్షి):హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాలలో జనవరి 2, నుండి 12వరకు జరిగిన జాతీయ యన్ యస్ యస్ శిబిరానికి కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి సమీర్ ఎంపిక అయ్యారు. తెలంగాణ యూనివర్సిటీ లో భాగంగా చదువుతున్న సమీర్ యన్ ఎస్ ఎస్ లోని శిబిరంలో భాగంగా ట్రైనర్ సోనమ్ సహాయంతో సముద్ర మట్టానికి 2875 మీ. ల ఎత్తులో ఉన్న హిమాలయాలను అధిరోహించినట్టు శిబిర నిర్వాహకులు తెలిపారు. ఈ ఘనత సాధించిన సమీర్ ను తెలంగాణ యూనివర్సిటీ సిబ్బంది అభినందించారు.

## నేడు మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



మంథని(జనంసాక్షి): మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శనివారం తన సొంత నియోజకవర్గమైన మంథని నియోజకవర్గంలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 8 గంటలకు రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారు. మంథని టౌన్ లో గంగాపురి వద్ద నూతనంగా నిర్మించిన ఎస్ ఆర్ సినిమా థియేటర్ ను ప్రారంభిస్తారు. క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నారు. అధికారులతో నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేకంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మంథని మండలం నాగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ, కమ్యూనిటీ హాల్, సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1గంటకు కొయ్యూరు నుండి కాటారం, మహాదేవపూర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయోత్సవ ర్యాలీలలో పాల్గొననున్నారు.

## డిఈవో పై కథనాలు రావడం బాధాకరం

**కరీంనగర్ జిల్లా టిపిటిఎఫ్ అధ్యక్షులు పోరెడ్డి దామోదర్ రెడ్డి ఆవేదన.**



**కరీంనగర్ బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి) :** విద్యా శాఖను గాడిలో పెట్టే ప్రయత్నం చేసే విధానంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయులకు పలు అంశాలపై అవగాహన కోసం మాత్రమే సూచనలు చెప్పితే కొందరు పని కట్టు కొని డిఈవో పై కథనాలు రావడం బాధాకరం అని విద్యా శాఖలో ఉన్న ఉపాధ్యాయ వర్గం ఇది మనదే, దీన్ని నడిపే వారు డిఈవో అయిన మరొక అధికారి అయిన మన వ్యవస్థ బాగు కోసం అనే కోణంలో ఆలోచించి అడుగేస్తే అందరికీ మంచిదని వారు తెలిపారు. డిఈవో వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి పొరపాటు లేకుండా విద్యా శాఖను గాడిన పెడుతూ తాను అందరికీ ఆదర్శంగా నిలుస్తూ మంచి అధికారిగా పేరు తెచ్చుకున్న వారిని ఈ విందంగా నింద ఆరోపణలు చేయడం బాధాకరమని వారు అభిప్రాయ పడ్డారు. ఇకనైనా మన అధికారులను పని చేసే వింధంగా ముందుకు నడిపిస్తూ మన వ్యవస్థను మనం కాపాడుకోవడం మన బాధ్యత అని పోరెడ్డి దామోదర్ రెడ్డి తెలిపారు.

## పారమితలో విజ్కిడ్ టాలెంట్ టెస్ట్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 12 (జనంసాక్షి)** స్థానిక పద్మ నగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో 5వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 21 ఆదివారం ఉదయం 10:00 నుండి 11:30 గంటల వరకు విజ్ కిడ్ టాలెంట్ రివార్డు టెస్ట్ నిర్వహిస్తున్నట్లు పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. ఇ. ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ఇద్దరు విద్యార్థుల చొప్పున, 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల విద్యార్థులకు 2 లక్షల 40వేల రూపాయల పారితోషికం ఇవ్వబడుతుందని తెలిపారు. మరింత సమాచారం కోసం 81062 92424 నెంబర్ కు కాల్ చేసి సంప్రదిం చవచ్చని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ పరీక్షలో రాష్ట్రంలోని అన్నీ పాఠ శాలల విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా పూర్తి ఉచితంగా పాల్గొనవచ్చని తెలిపా రు. మరిన్ని వివరాల కోసం, ఇవ్వబడిన క్యూఆర్ కోడ్ని స్కాన్ చేయగలరని తెలిపారు.

## అసభ్యకరమైన వీడియోలు అప్లోడ్ చేసిన వ్యక్తి అరెస్టు




**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండంలోని రామన్నపేట వీపీవోగా చేస్తున్న మహమ్మద్ రజాక్ అనే వ్యక్తి గ్రామంలో పనిచేస్తూ ఆన్లైన్లో చిన్నపిల్లల అసభ్యకర వీడియోలను డౌన్లోడ్ చేసుకుని, ఆ వీడియోలను ఫేక్ అకౌంట్ ద్వారా అప్లోడ్ చేస్తుండంగా పోలీసులు పట్టుకుని ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసిన రిమాండ్కు తరలించామని చందుర్తి సీఐ కిరణ్ కుమార్ తెలిపారు.

ఆట

# ఐపీఎల్ ప్రదర్శనకు ప్రాతిపదిక కాదు

## ఇప్పటికే 95 శాతం జట్టు ఖరారు

టీమ్ఇండియాలో అత్యంత క్రేజ్ కలిగిన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి. వీరిని వచ్చే టీ20 ప్రపంచ కప్‌లో ఆడించాలని అభిమానులు డిమాండ్ చేస్తున్నారు.బీసీసీఐ కూడా అందుకు తగ్గట్టుగానే అఫ్గాన్‌తో టీ20 సిరీస్‌కు ఎంపిక చేసింది. తొలి మ్యాచ్‌లో రోహిత్‌కు పెద్దగా బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. విరాట్ ఈ మ్యాచ్‌కే దూరమైన సంగతి తెలిసిందే. ఈ సిరీస్ తర్వాత ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్, ఐపీఎల్‌లో భారత ఆటగాళ్లు ఆడతారు. మెగా టోర్నీలో పెద్దగా రాణించకపోయినా సీనియర్లను పక్కన పెట్టాల్సిన అవసరం లేదని భారత మాజీ ఆటగాడు, మాజీ సెలక్టర్ దీప్ దాస్‌గుప్తా వ్యాఖ్యానించాడు."విరాట్, రోహిత్ భవిష్యత్తుకు ఐపీఎల్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకోనక్కర్లేదు. ఆ టోర్నీలో కోహ్లి 500 లేదా 600 పరుగులు చేయొచ్చు. లేదా మెరుగ్గా రాణించలేకపోవచ్చు. మరో ఆసక్తికరమైన ఆటగాడు రోహిత్ శర్మ ఈసారి ముంబయి జట్టును నడిపిస్తాడో లేదో తెలియదు. పొట్టి కప్ ముందు ఇదే చివరి భారీ లీగ్. ఇప్పటికే ప్రపంచకప్ జట్టు ఎంపిక ప్రక్రియ 95 శాతం తుది దశకు వచ్చి ఉంటుందని భావిస్తున్నా. అలాగే 'ఫైనల్ టీమ్' ఏంటనేదీ తేలిపోయి ఉంటుంది. కెప్టెన్సీలోనూ రోహిత్‌ను కాదని మరొకరి వైపు చూసే అవకాశాలు తక్కువే. అతడే జట్టును నడిపిస్తాడు.వెస్టిండీస్, అమెరికా పిచ్‌లు బ్యాటింగ్‌కు ఎక్కువగా సహకరించవు. ఒక్కోసారి 160-170 పరుగులు చేయడమే కష్టమవుతుంది. అందుకే, జట్టులో



యువకులతోపాటు అనుభవజ్ఞులు అవసరం. గత వన్డే ప్రపంచ కప్ తర్వాత టీమ్ఇండియా తన పంథాను మార్చుకుంది. ఓ వైపు యశస్వి, రింకు సింగ్, తిలక్ వర్మ వంటి కుర్రాళ్లకు ఎక్కువగా అవకాశాలు కల్పించింది. ఇప్పుడు విరాట్, రోహిత్‌ను జట్టులోకి తీసుకొంది. విండీస్ పిచ్‌లపై వీరిద్దరూ చాలా మ్యాచ్‌లు ఆడారు. ఆ అనుభవం తప్పకుండా పనికొస్తుంది" అని దీప్‌దాస్ గుప్తా విశ్లేషించాడు.రోహిత్ - విరాట్ కోహ్లిని మళ్లీ టీ20ల్లోకి తీసుకోవడంపై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ స్పందించాడు. "వారిద్దరిని తీసుకోవడం ఆశ్చర్యం కలిగించలేదు. అత్యుత్తమ జట్టుతో వరల్డ్ కప్ బరిలోకి దిగాలి. యువకులను తీసుకోలేదని పలువురు విమర్శలు చేయడాన్ని అర్థం చేసుకుంటా. సీనియర్ల ఎంపిక చాలా మంచి నిర్ణయం. అనుభవంతో జట్టులో వారు సమతూకం తెస్తారు" అని డివిలియర్స్ వ్యాఖ్యానించాడు.

## ఇషాన్ కిషన్.. పరిస్థితేంటి?



దక్షిణాఫ్రికా పర్యటనకు దూరంగా ఉన్న భారత యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అఫ్గాన్‌తో జరగనున్న సిరీస్‌కూ ఎంపిక కాలేదు.టీ20 సిరీస్ ఆడాలని భావించినా.. సెలక్టర్లు మాత్రం అతడిని పక్కన పెట్టారనే వార్తలు వచ్చాయి. క్రమశిక్షణ ఉల్లంఘించినందుకే ఇషాన్‌పై చర్యలు తీసుకున్నారన్న కథనాలను భారత ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ కొట్టిపడేశాడు. దేశవాళీ క్రికెట్ ఆడి రావాలని అతడికి సూచించాడు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు వికెట్ కీపర్‌గా కేఎస్ భరత్ కూడా రేసులో ఉన్నాడు. అయితే, రంజీల్లో ఆడేందుకూ ఇషాన్ ఆసక్తిగా లేనట్లు సమాచారం. అతడి ప్రాతినిధ్యంపై ఝార్ఖండ్ క్రికెట్ సంఘం ఇప్పటి వరకూ ధ్రువీకరించలేదు."ఇషాన్ విషయంలో మాకు స్పష్టత లేదు. అతడు రంజీ ట్రోఫీ కోసం అందుబాటులో ఉంటానని చెప్పలేదు. ఎప్పుడు చెప్పినా సరే నేరుగా తుది జట్టులో ఆడిస్తాం" అని ఆ సంఘం కార్యదర్శి దేబశిశ్ చక్రవర్తి పేర్కొన్నారు. 'మానసిక అలసట' కారణంగా క్రికెట్‌కు దూరంగా ఉన్న ఇషాన్ దుబాయ్ పార్టీలకు వెళ్లడంతోనే బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసిందనే కథనాలు వెలువడ్డాయి. ఇప్పుడు రంజీల్లో ఆడకపోతే ఇంగ్లాండ్‌తో జరగబోయే టెస్టు సిరీస్‌కు అతడిని ఎంపిక చేయడం కష్టమేనని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. శ్రేయస్ అయ్యర్ విషయంలోనూ క్రమశిక్షణా చర్యలే కారణమంటూ వచ్చిన వార్తలను ద్రవిడ్ ఖండించాడు. దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌ను కూడా అయ్యర్ ఆడలేదని గుర్తు చేశాడు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ నేపథ్యంలో తన ఫామ్‌ను అందిపుచ్చుకోవడానికి అతడు రంజీ బరిలోకి దిగాడు. ముంబయి తరఫున ఆంధ్రా జట్టుపై ఆడుతున్నాడు. తొలి మ్యాచ్‌లో ఆడని అంజిక్య రహానె తన సత్తా చాటేందుకు వచ్చాడు. కెప్టెన్‌గా ముంబయి జట్టును నడిపిస్తున్నాడు. సౌరాష్ట్ర తరఫున తొలి మ్యాచ్‌లో ఝార్ఖండ్‌పై డబుల్ సెంచరీ సాధించిన పుజారా.. హరియాణాతోనూ బరిలోకి దిగాడు.

## డారిల్ మిచెల్ విధ్వంసం

### కివీస్ చేతిలో పాక్ చిత్తు! బాబర్ పోరాడినా..



న్యూజిలాండ్ పర్యటనను పాకిస్తాన్ పరాజయంతో ప్రారంభించింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు చేతిలో ఓడిపోయింది. అక్లాండ్ వేదికగా శుక్రవారం నాటి మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది.ఓపెనర్ డెవాన్ కాన్వేను డకౌట్ చేసి శుభారంభం అందుకుంది. అయితే, మరో ఓపెనర్ ఫిన్ అలెన్(35), వన్‌డౌన్ బ్యాటర్, కెప్టెన్ విలియమ్సన్(57) ఆ ఆనందాన్ని ఎక్కువసేపు నిలవనీయలేదు.ఇక నాలుగో నంబర్‌లో బ్యాటింగ్‌కు దిగిన డారిల్ మిచెల్ ఆకాశమే హద్దుగా చెలరేగుతూ పాక్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కొరకరాని కొయ్యలా మారి విధ్వంసకర ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. కేవలం 27 బంతుల్లోనే 61 పరుగులు సాధించాడు. మిగిలిన వాళ్లలో మార్క్ చాప్‌మప్ 26(11 బంతుల్లో) రన్స్‌తో రాణించాడు.బ్యాటర్లంతా రాణించడంతో న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 226 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇక లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్తాన్ ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజం ఒక్క హాఫ్ సెంచరీ మార్కు అందుకున్నాడు. ఈ వన్‌డౌన్ బ్యాటర్ మొత్తంగా 35 బంతులు ఎదుర్కొని 57 పరుగులు సాధించాడు.మిగతా వాళ్లలో ఓపెనర్లు సయీమ్ ఆయుబ్(27), మహ్మద్ రిజ్వాన్(25), ఇఫ్తికర్ అహ్మద్(24) మాత్రమే 20 అంకెల స్కోరు చేశారు. రిజ్వాన్, ఇఫ్తికర్ రూపంలో కీలక వికెట్లు తీసిన టిమ్ సౌతీ.. అబ్బాస్ అఫ్రిది(1), హారిస్ రవూఫ్(0)లను త్వరత్వరగా పెవిలియన్‌కు పంపాడు.మొత్తంగా నాలుగు వికెట్లు ఖాతాలో వేసుకుని పాక్‌ను కోలుకోని దెబ్బకొట్టాడు. మిగతా వాళ్లలో ఆడం మిల్నే రెండు, బెన్ సియర్స్ రెండు, ఇష్ సోధి ఒక వికెట్ దక్కించుకున్నారు. కివీస్ బౌలర్ల విజృంభణతో 18 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌట్ అయిన పాకిస్తాన్ 46 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.ఇక పాకిస్తాన్ కెప్టెన్‌గా ఆ జట్టు ప్రధాన పేసర్ షాహీన్ అఫ్రిది ఇదే తొలి మ్యాచ్. ఈ మ్యాచ్‌లో అతడు బౌలర్‌గా, సారథిగానూ విఫలమయ్యాడు. నాలుగు ఓవర్ల కోటాలో 46 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన అఫ్రిది.. కెప్టెన్‌గా అరంగేట్ర మ్యాచ్‌లో ఓటమిని చవిచూశాడు. మరోవైపు.. కివీస్‌ను గెలిపించిన డారిల్ మిచెల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది' మ్యాచ్ అవార్డు దక్కింది.

## కోహ్లి రీఎంట్రీ..

### అతడిపై వేటు! సంజూకు మొండిచేయే..

అఫ్గనిస్తాన్‌తో సిరీస్ ద్వారా అంతర్జాతీయ టీ20 ఫార్మాట్లో టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి పునరాగమనం చేయనున్నాడు.వ్యక్తిగత కారణాల దృష్ట్యా తొలి మ్యాచ్‌కు దూరమైన ఈ రన్‌మెషీన్.. ఇండోర్‌లో రెండో టీ20కి అందుబాటులోకి రానున్నాడు. ఈ విషయాన్ని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్ స్వయంగా ప్రకటించాడు. మరి.. సీనియర్ ప్లేయర్, స్టార్ బ్యాటర్ కోహ్లి తిరిగి టీ20 జట్టుతో చేరితే ఎవరిపై వేటు పడనుంది?! మొహాలీ వేదికగా అఫ్గన్‌తో జరిగిన తొలి టీ20లో రోహిత్ శర్మతో పాటు శుబ్‌మన్ గిల్ ఓపెనింగ్ చేసిన విషయం తెలిసిందే.లెఫ్ట్- రైట్ కాంబినేషన్ కోసం రోహిత్‌కు జోడీగా యశస్వి జైస్వాల్‌ను ఆడిస్తామని ద్రవిడ్ ముందే చెప్పినప్పటికీ.. గజ్జల్లో గాయం కారణంగా జైస్వాల్ సెలక్షన్‌కు అందుబాటులో లేకుండా పోయాడు. దీంతో గిల్‌ను అదృష్టం వరించింది.మరోవైపు.. కోహ్లి గైర్హాజరీలో హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మకు వన్‌డౌన్‌లో ఆడే అవకాశం దక్కింది. సాధారణంగా తిలక్ బ్యాటింగ్ ఆర్డర్‌లో నాలుగో స్థానంలో వస్తాడు. అయితే, తొలి టీ20లో మాత్రం అతడు టాపార్డర్‌కు ప్రమోట్ అయ్యాడు.ఇక ఈ మ్యాచ్‌లో గిల్‌తో సమన్వయలోపంతో రోహిత్ శర్మ రనౌట్(డక్) కాగా.. గిల్ 12 బంతుల్లోనే 23 పరుగులతో రాణించాడు. తిలక్ వర్మ సైతం 22 బంతుల్లో 26 రన్స్ సాధించాడు. ఇలా వీరిద్దరు తమ వంతు బాధ్యతను చక్కగానే పూర్తి చేశారు.అయితే.. అఫ్గనిస్తాన్‌తో రెండో టీ20కి కోహ్లితో పాటు.. ఒకవేళ యశస్వి జైస్వాల్ కూడా అందుబాటులోకి వస్తే వీళ్లిద్దరిలో ఒకరిపై వేటు పడటం ఖాయం. ముఖ్యంగా వీరిద్దరి రాకతో గిల్‌కే ఎక్కువ ప్రమాదం పొంచి ఉంది. ఎందుకంటే.. ఓపెనర్‌గా యశస్వి, వన్‌డౌన్‌లో కోహ్లి ఆడితే.. బ్యాటింగ్ ఆర్డర్‌లో మిగిలిన ఏ స్థానంలో గిల్ బ్యాటింగ్ చేసే అవకాశం లేదు. అలా కాకుండా.. గిల్ అదృష్టం బాగుండి యశస్వికి విశ్రాంతిని పొడిగిస్తే మాత్రం అతడికి లైన్ క్లియర్ అవుతుంది. అప్పుడు తిలక్ వర్మ ప్లేస్ గల్లంతవుతుంది. కోహ్లి కోసం తిలక్ తప్పుకోవాల్సి ఉంటుంది. కాగా అఫ్గనిస్తాన్‌తో తొలి టీ20లో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే.ఒకవేళ.. షార్ట్ బౌండరీలకు ప్రసిద్ధి పొందిన ఇండోర్ పిచ్‌పై బ్యాటింగ్ డెప్త్ కోసం ఐదుగురు బౌలర్లతోనే బరిలోకి దిగాలనుకుంటే అప్పుడు వాషింగ్టన్ సుందర్‌పై వేటు పడే అవకాశం ఉంటుంది. తొలి టీ20 హీరో శివం దూబే(పేస్ ఆల్‌రౌండర్), అక్షర్ పటేల్(స్పిన్ ఆల్‌రౌండర్), రవి బిష్ణోయి (స్పిన్నర్), పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, ముకేశ్ కుమార్‌లను ఆడించి .. వాషీని పక్కనపెడితే అప్పుడు తిలక్ కూడా సేఫ్‌గానే ఉంటాడు.ఇదిలా ఉంటే.. వికెట్ కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మ తనకు వచ్చిన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం

## అభిమానులతో గుంటూరుకారం రుచి

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ మూవీ గుంటూరు కారం. శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్స్ గా నటించిన ఈ సినిమా జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాలు మధ్య వచ్చిన ఈ సినిమాకు ఆడియన్స్ నుండి మిక్సుడ్ టాక్ వచ్చింది. సినిమాలో మహేష్ ఇప్పటివరకు కనిపించినంత మాస్ రోల్ లో కనిపించి ఆడియన్స్ కు ట్రీట్ ఇచ్చాడు. దాంతో.. థియేటర్స్ వద్ద రచ్చ చేస్తున్నారు మహేష్ బాబు ఫ్యాన్స్. ముఖ్యంగా మహేష్ బాబు ఫేవరెట్ థియేటర్ సుదర్శన్ లో ఆ సెలబ్రేషన్స్ నెక్స్ట్ లెవల్లో ఉంటాయి. ఆ హంగామాను చూడడానికి మహేష్ బాబు ఫ్యామిలీ పలుమార్లు అక్కడికి వచ్చి అభిమానులతో సినిమా చూసి ఎంజాయ్ చేస్తుంటారు. ఇందులో భాగంగానే.. శుక్రవారంరిలీజైన గుంటూరు కారం సినిమా చూసేందుకు మహేష్, నమ్రత, ఫ్యామిలీతో కలిసి సుదర్శన్ థియేటర్ కి వచ్చారు.




## సూపర్‌మేన్‌ను తలపించేలా.. హను-మాన్!

అంజనాద్రి అనే వూరిలో హనుమంతు (తేజ సజ్జ) అతని అక్క అంజమ్మ (వరలక్ష్మి శరత్ కుమార్) వుంటారు. హనుమంతు ఆ వూర్లో అల్లరి చిల్లరిగా తిరుగుతూ చిన్నచిన్న దొంగతనాలు కూడా చేస్తూ ఉంటాడు. ఆ వూరికి హనుమంతు చిన్నప్పటి స్నేహితురాలు మీనాక్షి (అమృత అయ్యర్) డాక్టర్ గా చదువు పూర్తి చేసుకొని వస్తుంది. అదే వూరిలో వున్న ఒక బలమైన వస్తాదు ఆ వూరిలో దోపిడీ దొంగతనాలు చేయించి ప్రజలను భయభ్రాంతులను చేస్తూ ఉంటాడు. ఒకసారి మీనాక్షి వెళుతున్న బస్సు మీదకి దోపిడీ దొంగలు వస్తే, అందరూ బస్సు దిగి ప్రాణాలు కాపాడుకోవటానికి అడివిలోకి పారిపోతారు. ఆ సమయంలో హనుమంతు వచ్చి మీనాక్షిని కాపాడతాడు, అదే సమయంలో దొంగలు హనుమంతుని పొడిచి అక్కడ నదిలో పడేస్తారు. హనుమంతు నీటి అడుగుకి కొట్టుకుపోతున్నప్పుడు అతనికి ఒక మణి దొరుకుతుంది, తరువాత దెబ్బలతో నది ఒడ్డుకు కొట్టుకొచ్చిన అతన్ని ఆ ఊరి ప్రజలు ఇంటికి చేరుస్తారు, కట్లు కడతారు, కానీ అతను కోలుకోవటం కష్టం అంటారు. మణి ప్రభావంతో హనుమంతుకి దెబ్బలు మాయం అయిపోతాయి, ఒక్కసారిగా సూపర్ మాన్ లా తయారవుతాడు. అదే సమయంలో మైకేల్ (వినయ్ రాయ్) అనే అతను అతని అసిస్టెంట్ (వెన్నెల కిషోర్) తో ఆ మణి గురించి తెలిసి అది కాజేయాలని, ఆ వూరికి వస్తారు. ఇంతకీ మైకేల్ ఎవరు? అతను ఎందుకు ఈ మణిని చేజిక్కుంచుకోవాలని అనుకున్నాడు? ఆ మణి నేపథ్యం ఏంటి? సూపర్ మేన్ గా మారిన హనుమంతు ఆ వూరికి ఏమి చేసాడు? అంజమ్మ పాత్ర ఏంటి? ఇవన్నీ 'హనుమాన్' సినిమాలో రంగరించారు. హాలీవుడ్ లో 'సూపర్ మేన్', 'స్పైడర్ మేన్', 'బాట్ మేన్' ఇంకా చాలా సూపర్ మాన్ కథలతో సినిమాలు వచ్చాయి. ప్రశాంత్ వర్మ భారతీయ పురాణం అయిన రామాయణంలోని హనుమాన్ పాత్రని తీసుకొని ఒక కథను తయారు చేసి ఈ 'హనుమాన్' సినిమా నిర్మించాడు. ఈ సినిమా మొదలవడం కూడా హనుమంతుడు పుట్టడం, సూర్యుడుని పండు అనుకొని తినటానికి వెళ్లడం, ఇంద్రుడు వజ్రాయుధం పెట్టి కొట్టడం అది హనుమంతునికి తగలడం వరకు బాగానే వుంది. ఇక్కడే ప్రశాంత్ వర్మ ఒక చిన్న కథని పెట్టాడు. వజ్రాయుధం హనుమంతునికి తగిలినప్పుడు అతని రక్తపు బిందువు ఒకటి అంజనాద్రి ఊరి దగ్గరలో వున్న నదిలో పడిపోయి నిక్షిప్తం అవుతుంది. ఇదంతా ఆసక్తికరంగా గ్రాఫిక్స్ ద్వారానే చెప్పేసాడు ప్రశాంత్ వర్మ. అంజనాద్రి అనే వూరిలో వుండే పరిస్థితులు, హనుమంతు, అతని అక్క, ఆ ఊరి ప్రజలు ఇలా ఆ ఊరి గురించి కొంచెంసేపు సాగదీసినట్టుగానే చెప్పినా ప్రశాంత్ వర్మ వెంటనే కథలోకి వచ్చేస్తాడు. ఆ ఊర్లో వుండే దోపిడీ దొంగలను అడ్డుకోవటానికి హనుమంతు ఎటువంటి బలం లేకపోయినా ధైర్యంగా ముందుకు రావటం, తరువాత అతనికి సూపర్ పవర్స్ రావటం ఇవన్నీ చాలా ఆసక్తికరంగా చూపించాడు. మొదటి సగం అంతా కూడా చాలా బాగుంటుంది. అయితే రెండో సగం వచ్చేసరికి కొంత సాగదీత సన్నివేశాలు ఉంటాయి. విలన్ అయిన మైకేల్ అంజనాద్రి వూరికి వస్తాడు, హనుమంతు ఎలా సూపర్ మేన్ అయ్యాడు అన్న రహస్యం తెలుసుకొని, దాన్ని ఎలా చేజిక్కుంచుకోవాలనే విషయాలు సరిగ్గా చూపించలేకపోయారు. సంగీత నేపథ్యంతో మొదటసారి పర్వతంలా వున్న హనుమంతుని చూపించినప్పుడు ఆ సన్నివేశం హైలైట్ అనే చెప్పాలి. అలాగే పోరాట సన్నివేశాలు బాగా కోరియోగ్రఫీ చేసి ఆసక్తికరంగా తీశారు. ఈ సినిమాకి నేపథ్య సంగీతం ఒక ప్రముఖ పాత్ర పోషించిందని చెప్పాలి. ఎందుకంటే కొన్ని సన్నివేశాలు నేపథ్య సంగీతంతో చాలా ఎలివేట్ చేసి చూపించాడు




## మే 9న కల్కి


### విడుదల తేదీ ఖరారు

ప్రభాస్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ వచ్చేసింది. చాలా కాలంగా వాళ్లు ఎదురుచూస్తున్న కల్కి 2898 సినిమా విడుదలపై స్పష్టత వచ్చేసింది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. గత వారం రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నట్టుగానే.. కల్కి సినిమా రిలీజ్ విషయంలో మెగాస్టార్ సెంటిమెంట్ ను వాడేశారు. వైజయంతి మూవీస్ బ్యానర్ పై వచ్చి సూపర్ హిట్ అయినా జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమా రిలీజైన మే 9న కల్కి ని కూడా రిలీజ్ చేయనున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో ప్రభాస్ లుక్ నెక్స్ట్ లెవల్లో ఉంది. ఆ లుక్ కల్కి సినిమాపై అంచనాలు పెంచుతోంది. ఈ రిలీజ్ డేట్ ప్రమోషన్స్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిం చింది చిత్ర యూనిట్. ఇక సంక్రాంతి పండుగా సందర్భంగా కల్కి టీజర్‌ను కూడా విడుదల చేసి ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. త్వరలోనే ఈ విషయంపై కూడా అధికారిక ప్రకటన రానుంది. ఇక కల్కి 2898 సినిమా విషయనికి వస్తే.. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతి బ్యానర్‌లో భారీ బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొనె, దిశా పటాని నటిస్తుండగా.. లోకనాయకుడు కమల్ హాసన్ విలన్ రోల్ లో కనిపించనున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. హాలీవుడ్ రేంజ్ లోల్ తెరకెక్కుతున్న ఈ సినిమా... ఎన్ని రికార్డ్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

జనంసాక్షి సినిమా

## గుంటూరు కారంలో ఇరగదీసిన మహేశ్ బాబు

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ కోసం ఎదురు చూస్తున్న మహేష్ అభిమానులకు 14 ఏళ్ల తరువాత 'గుంటూరు కారం' సినిమా రూపంలో అవకాశం వచ్చింది. వాళ్ళిద్దరి కలయికలో వచ్చిన మూడో సినిమా ఇది, ఇందులో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు. ప్రకాష్ రాజ్, మురళి శర్మ, రావు రమేష్, రాహుల్ రవీంద్రన్ ఇతర తారాగణం. సంక్రాంతి పండగ సందర్భంగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ పండగకి విడుదలైన చిత్రాల్లో అత్యధిక బడ్జెట్ పెట్టిన సినిమా ఇదే. సినిమాపై ముందునుంచే భారీ అంచనాలు ఉండడంతో థియేటర్ల వద్ద అభిమానుల సందడి కనిపించింది.వెంకటస్వామి (ప్రకాష్ రాజ్) ఒక రాజకీయనాకుడు, అతని కుమార్తె వసుంధర (రమ్యకృష్ణ) కూడా రాజకీయాల్లోకి వచ్చి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తుంది. వసుంధరకి మొదట సత్యం (జయరాం) తో వివాహం అవుతుంది వాళ్ళకి పుట్టిన కుమారుడు రమణ (మహేష్ బాబు). కానీ వూర్లో గొడవలు రావటం అందులో ఆమె భర్త ఉండటంతో, భర్తని, కొడుకుని గుంటూరులో వదిలేసి హైదరాబాదులో వున్న తన తండ్రి దగ్గరికి వచ్చేస్తుంది వసుంధర. అక్కడే రెండో సారి నారాయణని (రావు రమేష్) పెళ్లిచేసుకుంటుంది. వాళ్ళకి రాజగోపాల్ (రాహుల్ రవీంద్రన్) అని కుమారుడు ఉంటాడు. వెంకటస్వామి తన నిజమైన వారసుడు రాజగోపాల్ అని చెప్పుకుంటూ అతన్ని కూడా ఎన్నికల్లో పోటీ చేయించడానికి సమాయత్తం అవుతూ ఉంటాడు.



# నల్లగొండ సాగునీటి ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేయాలి

**ఇరిగేషన్ సమీక్షలో అధికారులను ఆదేశించిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** నల్గొండ జిల్లా రైతాంగానికి సాగునీళ్లు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సాగునీటిపారుదల శాఖామాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన సమీక్షలో జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను త్వరతగతిన పూర్తిచేసేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి ఇద్దరు మంత్రులు అధికారులకు దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వంలో నల్గొండ సాగునీటి ప్రాజెక్టులకు తీరని అన్యాయం జరిగిందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. మెజారిటీ పనులు పూర్తయిన %బూాదీజ% ప్రాజెక్టును కూడా నిర్లక్ష్యం చేసి వదిలేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను స్వయంగా ఎన్నోసార్లు ఈ ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో మాట్లాడినా ఆనాటి ముఖ్యమంత్రి కనీసం స్పందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నల్గొండ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో ఉంది. జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు సాగునీటిపారుదల శాఖ మంత్రిగా ఉండటం జిల్లా ప్రజల అదృష్టమని ఆయన అన్నారు. సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఉదయసముద్రం బ్రహ్మణవెల్లముల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కెనాల్స్ తో పాటు, పెండింగ్ లో ఉన్న ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టి పూర్తి చేయాలి. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎస్ఎల్బీసీ కాలువలను పూర్తిచేసినప్పటికి బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం మెయింటెనెన్స్ కూడా చేయలేదు. ఎస్ఎల్బీసీ కాలువలకు,



వరద కాలువకు గత 10 సంవత్సరాల నుంచి మెయింటెనెన్స్ లేకపోవడంతో చెట్లు, పూడిక పెరిగింది.. వీటికి మరమ్మత్తులు చేపట్టాలి, బెడ్ మరియు సైడ్స్ లైనింగ్ పనులను ఈ సంవత్సరంలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఉదయ సముద్రం ప్రాజెక్టు క్రింద మొదటిదశలో 50 వేల ఎకరాలకు, రెండవ దశలో మరో 50 వేల ఎకరాలకు భూసేకరణ చేపట్టడం, కాలువలను తవ్వే పనులను పూర్తి చేసి లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీళ్లు అందించేలా ప్రణాళికలు రూపొందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా ప్రాజెక్టుల పట్ల సానుకూలంగా ఉన్నారు. ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు కావల్సిన సహకారం అందిస్తామని వారు చెప్పారు. ఉదయ సముద్రం మొదటి దశ భూసేకరణకు సుమారు 100 కోట్లు మరియు పనులకు గాను మరో 100 కోట్లను త్వరితగతిన విడుదల చేస్తామని, అధికారులు అవిశ్రాంతంగా శ్రమించి యేడాదిలో మొదటి దశను పూర్తి చేసి 50 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని మంత్రిలిద్దరు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ సెక్రెటరీ రాహుల్ బొజ్జ, ఈఎన్ సీ మురళీధర్ రావు, ఛీఫ్ ఇంజనీరు అజయ్ కుమార్, డిప్యూటీ ఈఎన్ సీ జనరల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్లోబల్ రెయిన్‌బో పాఠశాల విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర

**కూసుమంచి, డిసెంబర్ 12 (జనంసాక్షి):** మండల కేంద్రంలో గల గ్లోబల్ రెయిన్‌బో పాఠశాలలోని విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా నేలకొండపల్లి మండలంలోని బౌద్ధ స్తూపాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఏర్షద్ అహ్మద్ మాట్లాడుతూ విజ్ఞాన విహార యాత్ర వలన ఆనందమే కాకుండా విజ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవాలని అన్నారు. బౌద్ధ స్తూపం గురించి వివరిస్తూ ఇది దక్షిణ భారతదేశంలోని పెద్దదని దీనిని రెండో శతాబ్దంలో తూర్పు చాళుక్యులు పశ్చిమ చాళుక్యుల కాలంలో బౌద్ధ మతానికి చెందినవారు ఇక్కడ ధ్యానం చేసుకునేందుకు వీలుగా స్థూపాన్ని నిర్మించినట్లు ఆనవాళ్లు ఉన్నాయని బౌద్ధ స్తూపం యొక్క విశేషాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ బౌద్ధ స్తూపం విశేషాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని మిగతా మీ మిత్రులందరికీ తెలియచేయాలని సూచించారు. ఈ విహారయాత్రలో భాగంగా విద్యార్థులు ఆటపాటలతో ఆనంద డోలికలలో తేలి ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ గారు, పాఠశాల ఇంచార్జ్ పాపారావు, ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో వెలిసిన నిర్మాణం కూల్చివేత

- 'జనంసాక్షి' కథనానికి స్పందన



**ఖైరతాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** ఈనెల 3న బంజారాహిల్స్ రోడ్ నెం.3లో 7 కోట్ల విలువచేసే స్థలం కబ్జా విషయాన్ని జనం సాక్షి పత్రికలో ప్రచురించిన విషయం తెలిసిందే. దీనికి స్పందించిన రెవెన్యూ అధికారులు శుక్రవారం ఏడు కోట్ల రూపాయల విలువ చేసే స్థలంలో వెలిసిన అక్రమ నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. పోలీసుల బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారులు, జిహెచ్ఎంసి అధికారుల సహకారంతో నేలమట్టం చేశారు. అక్రమంగా వెలిసిన వైన్ షాపుని తొలగించారు. షేక్‌పేట్ తాసిల్దార్ అనిత రెడ్డి ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా ఆక్రమించారని చూస్తే సహించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రభుత్వ స్థల కబ్జాలపై మీడియా చేస్తున్న కృషిని అభినందించారు.


జనంసాక్షి
రూ7కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలం కబ్జా



### కార్మికుల కృషి, ప్రజల సహకారంతో
## జీహెచ్ఎంసికి 5 అవార్డులు

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** అధికారులు, కార్మికుల కృషి, ప్రజల సహకారంతో జిహెచ్ఎంసీకి అవార్డులు వచ్చాయని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2023 కింద హైదరాబాద్ నగరానికి 5 అవార్డులు సాధించిన నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన న్యూ ఢిల్లీ లో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కేంద్ర మున్సిపల్ పట్టణ అభివృద్ధి మంత్రివర్యులు హర్ దీప్ సింగ్ పూరీ చేతుల మీదుగా అవార్డు ను అందుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం అవార్డు లను శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి ప్రధాన కార్యాలయంలో అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి లో సిబ్బంది, అధికారులు, కార్మికుల కృషి, ప్రజల సహకారంతో అవార్డులు సాధించుకున్నామని, రానున్న సంవత్సరం లో జిహెచ్ఎంసి కి దేశంలో అవార్డు లు రావాలని, అందుకు అధికారులు, సిబ్బంది, కార్మికులు విశేష కృషి , ప్రజల సహకారం ఎంతో అవసరమని మేయర్ అన్నారు.

## వచ్చే వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలి
- ఈ సంక్రాంతి రైతులకు అనుకూలంగా లేదు
- వచ్చే లోక్ సభ ఎన్నికల్లో నా తనయుడు అమిత్ రెడ్డి పోటీలో ఉంటాడు
- నల్గొండ లేదా భువనగిరి నుంచి పోటీ చేస్తాడు
- చిట్‌చాట్‌లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ, జనవరి 12 (జనంసాక్షి) :** వచ్చే వేసవిలో మంచినీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆ విషయంలో చొరవ చూపాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయం కార్యాలయంలో నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ కు సంబంధించిన విషయంలో ప్రభుత్వం చొర తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ లో కాంట్రాక్టర్లు చేసిన పనులకు పేమెంట్లు కూడా త్వరగా చెల్లించాలన్నారు. ఈ సంక్రాంతి రైతులకు అనుకూలంగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు లేదని ఏఎంఆర్పి కి నీరు రావడంలేదని అన్నారు . ఈ సంవత్సరం ప్రతి పంట కూడా బాగా దెబ్బతిన్నదని అన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో తన కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి నల్గొండ లేక భువనగిరి ఏదో ఒక నియోజకవర్గ నుండి ఎంపీగా పోటీ చేస్తారని అన్నారు. తాను ఎంపీగా పనిచేసినప్పుడు ఉమ్మడి జిల్లాలోని దాదాపుగా అన్ని అసెంబ్లీ తమ పరిధిలోకి వచ్చాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో 14 లోక్ సభ స్థానాలు గెలుస్తామని అనడం సహజము అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థను అయినా చులకనగా చూడరాదని, సీఎం రేవంత్ రెడ్డి శాసనమండలి పై చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి అన్నారు. ఆంధ్రప్రదేశ్ తమిళనాడు లాంటి రాజకీయాలు తెలంగాణలోకి రావద్దని తాను కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు చర్యలు సరికావన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక నెల పరిపాలనపై ఇప్పుడే ఏం మాట్లాడలేమని అన్నారు. ఏ ప్రభుత్వమైనా మంచి చేస్తే స్వాగతిస్తామని ఆయన అన్నారు.

# స్వామి వివేకానందుడు గొప్ప తాత్వికుడు

- అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** స్వామి వివేకానందుడు గొప్ప తాత్వికుడని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా చిక్కడపల్లి గ్రామ సభలో శుక్రవారం స్వామి వివేకానందుని జీవిత చరిత్రపై కవి సమ్మేళనం వేదహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆచార్య డాక్టర్ పద్మశ్రీ కొలకలూరి ఇనాక్‌తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కవి సమ్మేళనంలో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ నుండి దాదాపు 25 మంది కవులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ అద్వైత వేదాంతం తత్వశాస్త్రంలోనే కాకుండా సామాజికంగా రాజకీయంగా కూడా ఉపయోగపడుతుందని, వివేకానందుడు నేర్పిన ముఖ్యమైన పాఠాలలో జీవుడే దేవుడు అనేది అతని మంత్రంగా మారింది, స్వామి వివేకానంద ఎన్నో దివ్య ప్రబోధాలను అందించారు దాంట్లో ముఖ్యమైనది మందలో ఉండకు వందలో ఉండడానికి ప్రయత్నించు ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకని వివేకానంద ఎంతోమంది యువకులకు ఆదర్శప్రాయంగా నిలిచారు నేటి యువత వివేకానందుని ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సేవ చేయడానికి ముందుండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మురళీ మనోహర్ రాజు రామచంద్ర రావు, మౌనిక సుంకర అడ్వకేట్, శర్మ పాల్గొన్నారు.

### ప్రతి పౌరుడి అభ్యున్నతి కోసమే
# వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



**హైదరాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూపకల్పన చేసిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రతి పౌరుడు అభ్యున్నతే లక్ష్యంగా సాగుతుందని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. హర్యానాలో జరుగుతున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ను పరిశీలించానికి వచ్చిన తెలంగాణ జర్నలిస్ట్ లు బృందంతో ఆయన కాసేపు మాట్లాడారు. గురుగ్రామ్ లోని పిడబ్ల్యుడి గెస్ట్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో గవర్నర్ తెలంగాణ జర్నలిస్ట్ లు యశోద, కవిత, రవి, బాలరాజ్, నవీందర్‌లను అభినందించారు. నాలుగు రోజులపాటు హర్యానాలో పర్యటించి తాము గమనించిన విషయాలను ఈ సందర్భంగా గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రతి పౌరుడి అభ్యున్నతి కోసం పాటుపడుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కల సాకారం చేయడంలో విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర ఒక కీలకమైన చొరవ అని గవర్నర్ ప్రశంసించారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో అమలు చేసిన అనేక పథకాలు ఈ యాత్ర ద్వారా తెలియజేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని ఆయన అన్నారు. బలహీన వర్గాల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని, నిబద్ధతతో పనిచేస్తుందని గవర్నర్ పునరుద్ఘాటించారు. దేశవ్యాప్తంగా విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర ను గత ఏడాది నవంబర్ 15న ప్రధానమంత్రి ప్రారంభించారని అట్టడుగు స్థాయి వారికి సైతం ప్రభుత్వ పథకాలు తెలియచేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం ఈ యాత్ర ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వ చురుకైన విధానాన్ని గవర్నర్ ప్రశంసించారు. ఈ యత్రలో ఇప్పటి వరకు 40 లక్షల మంది ప్రజలు చేరారని హర్యానా అడిషినల్ డిజి రాజేందర్ చౌదరి చెప్పారు. ఈ యాత్రలో భాగంగా నిర్వహించిన ఆరోగ్య శిబిరాల్లో దాదాపు 8 లక్షల మంది స్క్రీనింగ్ పరీక్షలకు హాజరయ్యారని అన్నారు. ఈ సమావేశంలో హర్యానా ఉన్నతాధికారు, పిఐబి అధికారులు పాల్గొన్నారు.

# కమీషన్లు తీసుకున్నోళ్లే మీ దృష్టిలో మంచోళ్లా?

- పైసా తీసుకోకుండా ప్రజల కోసం నిధులు తీసుకొస్తే పట్టించుకోరా?
- బీఆర్ఎసోళ్లు బెదిరిస్తే బిల్లులు ఇవ్వకపోయినా పనులు చేస్తారా?
- సకాలంలో కేంద్రం నిధులిస్తున్నా పనుల్లో జాప్యం చేస్తారా?
- ఎన్ హెచ్ అధికారులు, కాంట్రాక్టర్లపై బండి సంజయ్ ఫైర్
- ఇందుర్తి -సుందరగిరి, ఇందుర్తి-హుస్నాబాద్ రోడ్డు విస్తరణ పనులను సందర్శించిన బండి
- మార్చిలోపు విస్తరణ పనులను పూర్తి చేయాల్సిందేని అధికారులకు ఆదేశం



**హుస్నాబాద్, జనవరి 12 (జనంసాక్షి) :** కమీషన్లు తీసుకున్నోళ్లే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో మంచోళ్లా అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఇందుర్తికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ ఇందుర్తి-సుందరగిరి, ఇందుర్తి-హుస్నాబాద్ పరిధిలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టిన ఇందుర్తి-సుందరగిరి పనుల్లో జరుగుతున్న జాప్యం ఆరా తీశారు. ఈ సందర్భంగా స్థానికులు పనుల తీరులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపించడంతో వెంటనే సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను పిలిచి పైవిధంగా స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర రహదారుల మౌలిక సదుపాయల నిధుల కింద (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) తెలంగాణకు రూ.600 కోట్లు మంజూరు చేయిస్తే కేంద్రాన్ని ఒప్పించి మెప్పించి ఒక్క కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికే రూ.219 కోట్లు తీసుకొచ్చి రహదారుల విస్తరణ పనులు చేయిస్తున్నానని, ఏనాడూ మీరు కనీసం థ్యాంక్స్ చెప్పలేదని, ఒక్క బోకే కూడా ఇవ్వలేదని ఆగ్రహించారు.అధికారుల దృష్టిలో కమీషన్లు తీసుకునేటోళ్లే మంచోళ్లా అని ప్రశ్నించారు. పైసా తీసుకోకుండా జనం కోసం కష్టపడే తనలాంటి వాళ్లకు అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోయినా పనులు చేస్తారని, కేంద్రం సకాలంలో బిల్లులు చెల్లిస్తున్నా పనులు చేయరని దుయ్యబట్టారు. పనులు పూర్తయితే కేంద్రానికి పేరొస్తుందనే అక్కసుతో బీఆర్ఎస్ నేతలు బెదిరిస్తే భయపడి పనులు చేయరని, ఇదేనా పద్ధతని ప్రశ్నించారు. ఇకపై పనుల్లో జాప్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. వచ్చే మార్చి నెలాఖరులోగా రహదారి విస్తరణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం రూ.24 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇందుర్తి-హుస్నాబాద్ విస్తరణ పనులను పరిశీలించిన బండి సంజయ్ ఆయా పనులను సైతం నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాల్సిందేనని, జాప్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105